RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి





ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :117 మంగళవారం , ఆగష్టు 12, 2025, పేజీలు -20 వెల :5/-

## కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

-మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు
-స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం
-మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

2లో



## ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

-కాళేశ్వరం నివేదిక తదితర అంశాలపై చర్చ
-బిజెపిలో విలీనం అంటూ వస్తున్న వార్తలపైనా ఆరా

2లో




## 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

-ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ




-ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు 2లో

## పాక్ ఆర్మీచీఫ్ అణు ప్రేలాపనలు తిప్పి కొట్టిన భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,ఆగస్టు11: అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్.. అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడి క్రమంలో ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి.

- మిగతా 2లో



## పార్లమెంట్‌లో అదే రభస

-బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు
-ఉభయ సభలు వాయిదా
-అనుమానాల నివృత్తిపై భేటీకి ఇసి సమ్మతి

2లో

## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

-రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'-

రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం
మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

2లో



## తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

-రాహుల్‌కు కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్11:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై మరోసారి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైరయ్యారు. తెలంగాణలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఓటు– చోరీ చేశారన్నారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓటర్ చోరీ' జరిగిందంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఇండియా బ్లాక్

- మిగతా 2లో

## ఈసీని రిగ్గింగ్ యంత్రాంగంగా మార్చారు

### సీఎం ఎం.కె స్టాలిన్



హైదరాబాద్: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ సోమవారం బీజేపీపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. బీజేపీ ఈసీ (ఎన్నికల సంఘం)ని ఎన్నికల రిగ్గింగ్ యంత్రాంగంగా మార్చిందని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అయినాసరే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలకు పాల్పడినా.. డిఎంకె మాత్రం అందరినీ కలుపుకుంటూ భుజం భుజం కలిపి పోరాటం చేసేందుకు నిలబడుతుందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో 'బిజెపి ఎన్నికల సంఘాన్ని తన ఎన్నికల రిగ్గింగ్ యంత్రాంగంగా మార్చుకుంది.

## విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు

## మంత్రి వెంకట్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్




హైదరాబాద్: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గురువును మించిన శిష్యుడని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జగదీష్ రెడ్డి ఇంటర్నేషనల్ లీడర్ అని ఎద్దేవా చేశారు. ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కమిషన్లు ఎవరు ఇస్తే వాళ్ళ వెంట తిరిగేవారని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌల్‌లో ఎకరం రూ.50 లక్షలు ఉంటే.. జగదీష్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో ఎకరం రూ.40 కోట్లు ఉంటుందని చెప్పుకొచ్చారు.

**జగదీష్ రెడ్డి గురువును మించిన శిష్యుడు..**

జగదీష్ రెడ్డి ఫామ్‌హౌస్ 80 ఎకరాలతో కేసీఆర్ జేజమ్మ లెక్క ఉటుందని మంత్రి వెంకట్ రెడ్డి ఆరోపించారు. జగదీష్ రెడ్డి చేసిన అవనీతిపై విచారణ చేపిస్తున్నామని బాంబు పేల్చారు. కేసీఆర్ కంటే ఎక్కువ జగదీష్ రెడ్డి సంపాదించారని దుయ్యబట్టారు. త్వరలో అవినీతికి పాల్పడిన నాయకులు చిట్టా బయటకు తీస్తామని స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడిన నాయకులు తప్పకుండా.. రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**కేసీఆర్ అరెస్ట్ ఖాయం..**

అనంతరం కేసీఆర్ అరెస్ట్‌పై వెంకట్ రెడ్డి సెటైరికల్‌గా స్పందించారు. సినిమాల్లో విలన్ల అరెస్టు క్లైమాక్స్ వరకు జరగదని తెలిపారు. విలన్లు ఫైనల్లోనే.. అరెస్ట్ అవుతారని గుర్తుచేశారు. అరెస్ట్ అనేది తమ పనికాదని.. పోలీసులు చూసుకుంటారని పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన అవినీతి తెలిస్తే గుండె పలిగి చనిపోతారని విమర్శించారు. కాళేశ్వరం నివేదికతో కేసీఆర్ అస్సలు రంగు బయటపడిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఎప్పుడు అరెస్ట్ అవుతారో చెప్పలేమని కానీ అరెస్ట్ మాత్రం ఖాయమని మంత్రి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

అప్రమత్తం అయిన సహాయక బృందాలు
అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

2లో



## మరోసారి సీఎం రేవంత్‌ను టార్గెట్ చేసిన.

### -ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి-




హైదరాబాద్: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా.. రేవంత్ రెడ్డిపై విరుచకపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు. తనకు మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవిపై హైకమాండ్ మాట ఇచ్చిన విషయం సహా.. కొందరు అడ్డుకుంటున్నారనే వాస్తవాలను భట్టి బయటపెట్టారని చెప్పారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదన్నారు. ప్రజలుకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానట్లు స్పష్టం చేశారు.

## సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

-ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు

వివరాలు2లో

## తనకు మందత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు: ఎమ్మెల్యే

2లో

## పెద్ద నిర్మాతలతో పోలిస్తే మాకు కష్టాలు ఎక్కువే

మీడియా సమావేశంలో చిన్న నిర్మాత ఆవేదన

2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# పార్లమెంట్‌లో అదే రభస

**న్యూఢిల్లీ,ఆగస్టు11:**

ప్రతిపక్షాల ఆందోళనలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ వివరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు. అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వాహకులు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరుగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.

## తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలు పార్లమెంట్ నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ మార్చ్‌లో 25 ప్రతిపక్ష పార్టీల నుండి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొన్నారు.ఈ ర్యాలీపై కెటిఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలపై రాహుల్ గాంధీని కెటిఆర్ నిలదీశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ చేసింది కూడా ఓటు- చోరీ కాదా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 420 హామీలు 100 రోజుల్లోపు అమలు చేస్తామని చెప్పి గెలిచి.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ఉండటం ఓటు- చోరీ కిందకి రాదా అని మండిపడ్డారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు- చోరీపై పోరాడుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో మీరు చేసేది ఎంటి అని నిలదీశారు.

# సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

**హైదరాబాద్,ఆగస్టు11:**

సిఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## తనకు మందత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు: ఎమ్మెల్యే

**హైదరాబాద్,ఆగస్టు11:**

తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలు చేయలేదని వాపోయారు. ఈ విషయంలో తనను రాష్ట్రంలోని ముఖ్య నేతలే అడ్డుకుంటూ అవమానిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇందులో వాస్తవాన్ని ప్రజలకు వివరించిన భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు. తెలంగాణ సమాజం ఆకాంక్షలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆకాంక్షించారు.

## పెద్ద నిర్మాతలతో పోలిస్తే మాకు కష్టాలు ఎక్కువే

**హైదరాబాద్,ఆగస్టు11:**

పెద్ద నిర్మాతలతో పోలిస్తే చిన్న నిర్మాతల కష్టాలు వేరని ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ పేర్కొన్నారు. ఓ ప్రాతిపదికన కాకుండా అందరికీ వేతనం పెంచడంపై అభిప్రాయం వ్యక్తం చేశారు. సినీ కార్మికులకు 30 శాతం వేతనం పెంపు డిమాండ్‌పై టాలీవుడ్‌లో కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలువురు చిన్న నిర్మాతలు మీడియా సమావేశంలో పాల్గొని, తమ కష్టాలు వివరించారు. వంశీ నందిపాటి, బెన్నీ, అనురాగ్, చైతన్య, రాజేశ్ దండా, మధుర శ్రీధర్, శరత్ చంద్ర, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు ఎస్కేఎన్ మాట్లాడుతూ.. సినీ కార్మికులు 30 శాతం వేతనం పెంపు కోరుతున్నారు. మరి, థియేటర్లకు ప్రేక్షకులను ఎవరు రప్పిస్తారు? మా సినిమా బడ్జెట్లకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? అలా చేస్తే 30 శాతం, 40 శాతం కాదు 50 శాతం పెంచుతాం. ఆర్థికంగా నిర్మాతలకు చాలా సమస్యలుంటాయి. 2022లో.. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఒప్పందం మేరకు.. 25 శాతం తగ్గించి ఇవ్వమని చిన్న నిర్మాతలకు ఫెడరేషన్ చెప్పింది. కానీ, ఆ రూల్‌ను యూనియన్లు పాటించట్లేదు. ప్రస్తుతం సినీ వ్యాపారం బాగోలేదు. ఓ ప్రాతిపదికన కాకుండా అందరికీ వేతనం పెంచి ఇవ్వాలంటే కష్టం. మేం పాన్ ఇండియా స్థాయి సినిమాలు నిర్మించడం లేదు. టికెట్ ధరల పెంపులాంటివి చిన్న నిర్మాతలకు వర్తించవు. మా కష్టాలు వేరని ఆవేదన వ్యక్తం చేశారు.

# పాక్ ఆర్మీచీఫ్ అణు ప్రేలాపనలు తిప్పి కొట్టిన భారత విదేశాంగ శాఖ

-మొదటిపేజీ తరువాయి

అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది. అక్కడ సైన్యం, ఉగ్ర ముఠాలతో చేతులు కలిపింది. అమెరికా గడ్డపై మునీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరం. అయితే, ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం అని విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వర్గాలు కూడా దీనిపై స్పందించాయి. పాక్ మిలిటరీకి అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా.. వారు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతూనే ఉంటారు. పాక్‌లోప్రజాస్వామ్యం లేదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆ దేశాన్ని సైన్యమే నియంత్రిస్తోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అదే జరిగితే ఈ ప్రాంతంతో పాటు- ప్రపంచం మొత్తానికి ముప్పు ఎదురైనట్లే అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఎలోరిడాలో ఓ కార్యక్రమంలో మాట్లాడిన మునీర్.. భారత్‌పై మరోసారి నోరుపారేసు కున్నారు. తమది అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమని, ఒకవేళ భవిష్యత్తులో న్యూదిల్లీ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే.. తమతో పాటు- సగం ప్రపంచాన్ని నాశనం



చేస్తామంటూ ప్రేలాపనలు చేశారు. కాగా.. మునీర్ అమెరికా పర్యటనకు వెళ్లడం గత రెండు నెలల్లో ఇది రెండోసారి. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ మునీర్ అగ్రరాజ్యంలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే తమతో పాటు సగం ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తామంటూ తన అధికారిక పర్యటనలో ప్రకటించటం ప్రకంపనలు సృష్టిస్తోంది. విచక్షణ లేకుండా నోటికి వచ్చినట్లు- వ్యాఖ్యలు చేయటం ప్రపంచ భద్రతకు ముప్పని మునీర్ వ్యాఖ్యలను మాజీ భారత ఆర్మీ మేజర్ జనరల్ జిడి బక్షి ఖండించారు . పిచ్చెక్కిన మునీర్ అణుదాడి చేస్తామంటూ బెదిరించటాన్ని బక్షి కొట్టిపడేశారు. అలాగే సింధు నదిపై నిర్మించే డ్యామ్ మిసైళ్లతో కూల్చేస్తామంటూ డప్పాలు బాదటం ఆయనను మరోసారి నవ్వులపాలు చేస్తోంది. ఇటీవల మే నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ మిస్సైళ్లను భారత భద్రతా వ్యవస్థలు కూల్చేసిన విషయాన్ని మునీర్ మర్చిపోయారని అన్నారు బక్షి. సిందూర్ సమయంలో పాక్ మూడు బ్యాలెస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించగా 100 శాతం వాటిని భారత్ అడ్డుకుందని అన్నారు. అలాగే పాక్ పంపిన వెయ్యి డ్రోన్లలో 90 శాతం నిరోధించబడ్డాయని బక్షి చెప్పారు. 3వ అణు యుగంలో ఇంటిగ్రే-టె-డ్ ఆఉ వ్యవస్థల పూర్తి సామర్థ్యం పాకిస్తాన్ వంటి చిన్న దేశాలు కలిగి ఉన్న అణ్వాయుధ స్థావరాలను మట్టికరిపిస్తాయని అన్నారు బక్షి. ఈ పిచ్చి ముల్లా సగం ప్రపంచాన్ని తనతో తీసుకెళ్లకుండా అమెరికా నిరోధించాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ జనరల్ బక్షి పిలుపునిచ్చారు. మునీర్ ప్రసంగం కాశ్మీర్ పై పెరుగుతున్న శత్రుత్వానికి అద్దం పడుతోంది. ఇంత నిర్లక్ష్యంగా ఒక దేశ ఆర్మీ చీఫ్ మాట్లాడటాన్ని భారత్ కూడా ఖండిస్తోంది. విదేశాలను బెదిరించటానికి పాక్ ఎప్పుడు పాత న్యూక్లియర్ దాడి పాడటాన్ని ప్రపంచ నేతలు కూడా తప్పుపడుతున్నారు. ఇదంతా చూస్తుంటే మునీర్ అమెరికా పర్యటనను మీడియా కవరేజ్ కోసం కారుకూతలు కూస్తున్నాడా అనే అనుమానాలను కూడా కొందరు సోషల్ మీడియాలో పంచుకుంటు-న్నారు.

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

**న్యూఢిల్లీ,ఆగస్ట్11:**

బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు. పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

## కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

**కరీంనగర్,ఆగస్టు11:**

మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

## ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

**గజ్వేల్,ఆగస్ట్11:**

కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు- సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు- కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు- పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు- ఒక ప్రచారం అయితే ఉదృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

**హైదరాబాద్,ఆగస్ట్11:**

సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ-సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్షయంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్షయాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

## హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

**హైదరాబాద్,ఆగస్ట్11(ఆర్ఎన్ఎ):**

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుసింది. సాయంత్ర నల్లని మేఘావృతం ఆవరించింది నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొటటింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్‌లో భారీ వర్షం పడుతుంది. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్‌లో మోస్తారు వర్షం కురిసినట్లు- సమాచారం. వర్షాలతో ఎక్కడికక్కడ మెట్రో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ప్రజలు బయటకు రావద్దని మరోమారు హెచ్చరికలు చేశారు. వచ్చే నాలుగైదు రోజులు భారీ అతి భారీ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న క్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు హైదరాబాద్ అధికారులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ.అక్కడక్కడ భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళద్దని సూచించింది.ఇప్పటికే జిహెచ్ఎంసి హైడ్రా మాన్సూన్ డిఆర్ఎఫ్, పోలీస్, ట్రాఫిక్ కి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... దీంతో 13వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 13, 14 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 14వ తేదీ ఒకటి రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఇదిలా ఉండగా.. ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగతా అన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఈ క్రమంలో మంగళవారం 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 13, 14 తేదీల్లో హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# మోయా లడ్డు కుంది భలే గిరాకీ... బహు బాగుంది రుచి...







తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 11 :-

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఎక్స్ రోడ్ మోహ లడ్డుకు భలే గిరాకీ. ఆదివాసి చిత్రకళను గిరిజన కళాకారుడు రాముని అభినందించిన సందర్శకులు పాత్రికేయులు. మిల్లెట్ బిస్కెట్ కు సైతం భలే గిరాకి. భారీ వర్షం కురుస్తున్న గంటల లోపు 30 కిలోల మొహా లడ్డూలు విక్రయించిన ఆదివాసి గిరిజన మహిళలు కొమరం బాగు బాయి. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం హైదరాబాదులోని కొమరం భీమ్ గిరిజన భవనంలో ట్రైకార ఆధ్వర్యంలో గిరిజన మహిళలు ఉత్పత్తి చేసిన ఆహార పదార్థాలను ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఇంద్రవెల్లి గుడిహత్నూర్ మండలాల నుంచి హైదరాబాద్ లోని ఏర్పాటు చేసిన స్టాల్లో గిరిజన మహిళలు ప్రకృతిలో సహజ సిద్ధంగా పూసే ఇప్పపువ్వు బెల్లం కాజు కిస్మిస్ బదాం ఇలాచి లోంగ్ తదితర పదార్థాలతో రుచికరమైన ఇప్పుడు లడ్డులను విక్రయించడానికి పెట్టగా 30 కిలోలు ఇప్ప పప్పు మోహా లడ్డులు 3 గంటలలో నే అమ్ముడుపోయాయని ఇప్పపువ్వు లడ్డు విక్రయ దారులైన గిరిజన మహిళ కుమరం బాగుబాయి తెలిపింది స్టాల్ నిర్వహణ కోసం కేవలము ఒకే రోజు గడువు ఉండడంతో. మేము కేవలం 30 కిలోలు లడ్డులు మాత్రమే తీసుకు వెళ్లడం జరిగిందని. భారీ వర్షాలు కురుస్తుండడంతో , స్టాల్ ను చూడడానికి వచ్చిన కొంతమంది వినియోగదారులు మేము తీసుకుపోయిన 30 కిలోల మోహా లడ్డూలను కేవలం 3 గంటలలోనే అమ్ముడుపోయాయని తెలిపారు ఇంద్రవెల్లి మండలానికి చెందిన అర్ మనిషా అనే మహిళా మిల్లెట్స్ బిస్కెట్లు విక్రయించారు.

గుడిహత్నూర్ మండల్ తోష%శీ% సోయం గూడా గ్రామానికి చెందిన మేస్త్రం రాము గోండు ఆదివాసి కళా పెయింటింగ్ ఆదివాసీ సంస్కృతి బొమ్మలను స్టాల్ కు వచ్చిన సందర్శకులు పాత్రికేయులు మేస్త్రం రాము వేసిన పెయింటింగ్ చూసి రామును అభినందించారు. రాబోయే రోజుల్లో ఆదివాసి చిత్రకారుకుడు సెంటర్ మెస్రం రాముకు చిత్రాలు గీయడంలో మంచి నైపుణ్యం ఉన్న గిరిజన చిత్రకారుడుగా అభివర్ణించారు. ఆదిలాబాద్ ఏజెన్సీలో సహజ సిద్ధంగా మహిళా సంఘాలు తయారుచేసిన ఆహార పదార్థాలకు భలే గిరాకీ ఉందని నిరూపించారు. తన చిత్రలిపిని తాను వేసిన స్టాల్ ప్రదర్శనలో ప్రదర్శించారు అయినను కూడా చాలా ప్రేక్షకులు ఇంత నైపుణ్యం ఉన్నటువంటి పెయింటింగ్ ఉండడంతో అందరూ ఆశ్చర్యపోయే విధంగా రాము గీసిన చిత్రాలను చూసి విలేకరులు సందర్శకులు అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి పునః పరిశీలించాలి

-మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం సందీప్

వాంకిడి. ఆగష్టు 11 (తెలంగాణ పత్రిక):-





తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వలన మాల మరియు మాల అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో కొమురం భీం జిల్లా వాంకిడి మండలం అంబేద్కర్ యువజన సంఘ నాయకులు దుర్గం సందీప్ హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాత రోస్టర్ పాయింట్లలో మాల మరియు మాల అనుబంధ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కోసం ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలో ఎక్కడ సమావేశం ఏర్పాటు చేసిన ఆ సమావేశానికి జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు హాజరయ్యే విధంగా విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాలతో మాల సంఘాల నేతలు ఒక్కరై రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ తొలగించే వరకు పోరాటం చేయాలని, ఈ పోరాటంలో కొమురం భీం జిల్లా నుంచి మరియు వాంకిడి మండలం నుంచి ముందు వరుసలో ఉండి మద్దతు ఇస్తామని ఆయన సమావేశంలో తెలిపారు.

**వర్గీకరణ చట్టాన్ని సవరణ చేయాలి**

తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని మరోసారి పునః పరిశీలన చేసి ఈ చట్టంలోని లోపాలను సవరించి మాల మరియు మాల అనుబంధ (26 కులాలు) కులాలకు 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు వచ్చే విధంగా చూడాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేస్తూ అదేవిధంగా వర్గీకరణ చట్టాలను సవరించక పోతే రానున్న స్థానిక పంచాయితీ మరియు పరిషత్ ఎన్నికల్లో మాలలతో పెట్టుకుంటే ఏ విధంగా ఉంటుందో చూపిస్తామని 2028లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని రాష్ట్ర మాల సంఘం జేఏసీ ఈ సందర్భంగా ప్రశాంత్ కొయ్యల మహేష్, ఉన్నారు.

# పల్లె కన్నీరు పెడుతుందో కొమరం భీం జిల్లాలోన

-ఎంత మంది పాలకులు మారిన, ఎన్నో ప్రభుత్వాలు మారిన పల్లె గ్రామ వాసుల తల వ్రాతలు మాత్రం మారలేదు

-డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్

వాంకిడి.ఆగష్టు 11 (తెలంగాణ పత్రిక):-



స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న కొమరం భీమ్ జిల్లా వాంకిడి మండలంలోని చాలా గ్రామాలు నేటికీ రోడ్లు, వంతెనలు మరియు అనేక సమస్యలతో సతమత మవుతున్నాయి.. వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో ప్రజలు రోడ్డు వంతెన సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారు. ఇప్పటి వరకు ఎంతో మంది పాలకులు మారారు, ఎన్నో ప్రభుత్వాలు మారాయి కానీ ఖిరిడీ ప్రజల తలరాతలు రోడ్డు సమస్య మారలేదు. అనేక సందర్భాల్లో జిల్లా పాలనాధికారులకు, ఉన్నతా ధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు వినతిపత్రం ద్వారా విన్న వించిన పాదయాత్రలు చేసిన ఎవరికి చలనం లేదని ఆయన ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు చేయలేదు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గెలిస్తే ఖిరిడి ప్రజల సమస్యలు తీరుతాయని అని రోడ్డు వంతెన మంజూరు అవుతుంది అనుకుంటే ఈ ప్రభుత్వం కూడా గ్రామానికి రోడ్డు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమ య్యిందని ,ఖిరిడి గ్రామం రోడ్డు ఇంధాని రోడ్డు కు 1.5 కిలోమీటర్ల దూరం ఉంటుంది. రోడ్డు మధ్య లో ఒక పెద్ద ఒర్రె ఉందని అధిక వర్షాలు కురిసి నప్పుడు ఒర్రె పొంగి పొర్లితే వంతెన లేక వాహనాలు మరియు అంబులెన్స్ కూడా వెళ్ళలేని పరిస్థితి నెలకొంటుంది. మరియు రైతుల పంట చేన్లలో వరద నీళ్ళు చేరి చాల ఎకరాలలో పంట నష్టం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని సమస్యలు ఉన్నా జిల్లా అధికారులు కూడా పట్టించుకోవడం లేదు, వర్షాకాలం రోడ్డు మొత్తం బురద మయంతో నిండి గుంతలలో నీరు చేరి ప్రజలు ప్రయాణం చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు, పాలకులైతె గ్రామ దరిదాపుల్లో పత్తకు లేకుండా పోయారని, పాలకులకు ఎన్నికల అప్పుడే ఓట్లు అడగ డానికి గ్రామాల్లో వస్తారని ఒడ్డెక్కే వరకు ఓడ మల్లన్న , ఒడ్డు దిగాక బోడ మల్లన్న అన్నట్టు పాలకుల పనితీరు ఉందని, గ్రామానికి రోడ్డు నిర్మాణం చేయకుంటే వచ్చే స్థానిక పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు వారికి సరైన బుద్ధి చెబుతారని, త్వరలోనే జిల్లా, మండల ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడి చేస్తామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కార్తీక్ హెచ్చరించారు. వడ్లూరి మల్లేష్ ఉన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన మహిళ సమైఖ్య భవనాన్ని, అంగన్ వాడి భవనాన్ని

-ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్-







-సీఎం దత్తత జిల్లాకే తక్కువ రుణాలు

-బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని గ్రామాల అభివృద్ధి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 11 :-

ఇచ్చొడ మండలంలోని కామగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళ సమైఖ్య భవనాన్ని అలాగే బోరిగామలో అంగన్ వాడి భవనాన్ని సోమవారం రోజు నా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ..... గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మహిళకు అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దత్తత తీసుకున్న ఆదిలాబాద్ జిల్లాను చిన్నచూపు చూడొద్దని, ఆదిలాబాద్ జిల్లాకి మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు 8 కోట్లు అందిస్తే పక్కన ఉన్న నిర్మల్ జిల్లాకి రూ. 22 కోట్లు అందించడం సమంజసం కాదని అన్నారు. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేసి వారి కొరకు సమైఖ్య భవనాలను అందజేసింది కేసీఆర్ ని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గదులను వెంటనే నిర్మించాలి





బిక్నూర్, ఆగష్టు 11 ( తెలంగాణ పత్రిక )

బిక్నూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఇబ్బందిగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని బిక్నూర్ మండలం టీజీవీపీ ఆధ్వర్యంలో ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీజీవిపి మండల అధ్యక్షులు దేవుని భరత్ రాజు మాట్లాడుతూ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపడే గదులను వెంటనే నిర్మించాలి అని మన ఊరి మనబడి పథకం కింద జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో బిక్నూర్ నందు మంజూరైన బిల్డింగు సంవత్సర కాలంగా నిలిచిపోయింది అని విద్యార్థులకు తగినంత తరగతి గదులు లేక అసౌకర్యంగా ఉండడంతో పాటు పాక్షికంగా నిర్మించినటువంటి తరగతి గదులలోని విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదుల నిమిత్తం ఏడాది క్రితమే తరగతి గదులు మంజూరైన కానీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టకపోవడం దురదృష్టకరమని ఇట్టి నిర్మాణం తొందరగా పూర్తి చేయనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విజయ్ అభి పాల్గొనడం జరిగింది.

## (రైతు భీమా) ఆగష్టు 13 తో గడువు ముగింపు

-AEO శ్రీలత -



అక్కన్నపేట మండల్..06.. తెలంగాణ పత్రిక

కొత్తగా పట్టా పాస్ బుక్కులు పొందిన రైతులు మరియు ఇంతకుముందు రైతు భీమా చేసుకొనటువంటి రైతులు ఈనెల 13 వరకు రామవరం రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని రామవరం వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత కోరారు. 2025 జూన్ 5వ తేదీ నాటికి భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు రైతు భీమాకు అర్హులన్నారు.భీమా పొందే రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు మించ కూడదన్నారు. ఆగష్టు 14 ,1966 నుండి ఆగష్టు 14, 2007 మధ్యలో జన్మించిన వారు మాత్రమే రైతు భీమాకి అర్హులని శ్రీలత తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు,భూమి పాస్ పుస్తకము, నామిని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, భీమా దరఖాస్తు ఫారం నింపి ఏఈఓ కు అందజేయాలన్నారు.రైతుకు ఏదేని కారణం చేతనైనా మరణం సంభవిస్తే ఆయన కుటుంబ సభ్యులకు వ్యవసాయ శాఖ సహకారంతో భీమా సొమ్ము ఐదు లక్షల మొత్తాన్ని అందజేయడం ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. కావున ఈ అవకాశం ఆగష్టు 13 వరకు మాత్రమే ఉంటుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీలత కోరారు. ఇంతకుముందు రైతు భీమా పొందిన రైతులు నామిని పేర్లు మార్పు చేసుకొనుటకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## మల్లంపల్లి గ్రామంలో వివాహ వేడుకలు
## హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

- బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు

అక్కన్నపేట మండల్.. 11.. తెలంగాణ పత్రిక.



అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంలో హై స్కూల్ ఆవరణలో బీ ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకులు పుల్లూరు శ్యామ్ కుమార్ - రమ్య ల వివాహ రిషెప్షన్ వేడుకలకు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రయత్నాలు

-తిరుమలాపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రతినిధుల భేటీ

కొడిమ్యాల, ఆగస్ట్ 11: పత్రిక



తిరుమలాపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు రామడుగు మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే, అవసరమైన భూమిని ప్రభుత్వం నుంచి కేటాయించాలనే కోరుకున్నారు.ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ గంట్ల రవీందర్ రెడ్డి, మన్నె కిషన్ చందర్,పొన్నం సత్యనారాయణ, పుల్కం రాజమల్లు తదితరులు మంత్రివర్యులను కలసి ప్రస్తుత పరిస్థితులు, రైతుల సమస్యలపై చర్చించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల అవసరాన్ని వారు వివరించారు.ఈ వినతిపై మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించే విషయంలో కసరత్తులు చేస్తామని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఒంటెల కరుణాకర్ రెడ్డి, కట్ట రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ప్రతి ఒక్కరు దేశభక్తుని కలిగి ఉండాలి

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పో లసాని తిరుపతిరావు



చిట్యాల, తెలంగాణ ప్రతిక :

సోమవారం రోజు చిట్యాల మండల కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులు పౌరులు అందరు జాతీయ జెండా ను పట్టుకొని తిరం గా ర్యాలీ నిర్వహించారు,అనంతరం తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి దేశం ధర్మం వైపు పయనించాలని దేశభక్తిని కలవచ్చు కావాలని భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని స్వతంత్ర ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేసి మనకు స్వాతంత్రం కలుగజేశారని ఈసారి 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ కూడా ఘనంగా నిర్వహించుకోవాలని యువత చెడుదారుల వైపు పోకూడదని ప్రతి ఒక్కరు సోదరా భావంతో కలిగి ఉండి మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మన వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఎంతోమంది మన దేశం వైపు చూస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని మనందరం ఐకమత్యంగా ఉండి అలాంటి వారిని రానివ్వకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర వెంకటేష్ గౌడ్,మైదం శ్రీకాంత్, తీగల జగ్గయ్య సుదగాని శ్రీనివాస్ గుండ సురేష్ మందల మొగిలి గజనాల రవీందర్ చింతల రాజేందర్ మార్తా అశోక్ కదం రాజు తీగల వంశీ నీలి సుధాకర్ రెడ్డి, సాదా సాదానందం,బుర్ర ఆ భిజ్ఞ బుర్ర వితేష్ గోల్కొండ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 11 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన ఆవునూరి పద్మ తమ ఇండ్లు శిథిలావస్థలో ఉందని తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త రామన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు . పాలకుర్తి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన రామ్మోహన్ రావు సర్వే నెంబర్ 503 లోని ప్రభుత్వ భూమిలో పంపు కట్టారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజక వర్గం అభివృద్దే లక్ష్యం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధి శ్రీ హెూమ్స్ కాలనీ 1%ూ, 2దీ% సీసీ రోడ్స్ పూర్తిగా దెబ్బతినడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ నుంచి 20 లక్షల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, 18 డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, గోంగుల జిత్తు,18 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రాజేందర్, అంజయ్య గౌడ్ , విజయ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ నూతనంగా ప్రారంభం







కొడిమ్యాల ఆగస్టు 11. తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల పట్టణంలోని స్వయంభువ వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రవణా నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రావణమాసం శనివారం శ్రావణ పౌర్ణమి వెంకటేశ్వర స్వామి ఆరాధన అత్యంత ఫలప్రదం తొలిసారిగా గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైంది.ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు కలిసి స్వామివారి విగ్రహంతో గిరి ప్రదక్షిణకు పూజా కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. అనంతరం భక్తులు, మహిళలు, దాతలు, విద్యార్థులు ఆలయాన్ని చుట్టేసేలా భజనలు చేస్తూ గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయం పుట్టిన తొలిసారి నిర్వహించిన ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. హిందూ దేవతారాధనలో శుక్రవారం ఒక్క దేవుడికి విశిష్టత ఉంటుంది అలాగే శనివారం కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని పూజిస్తాము స్వామి కోరిన వారికి కొంగు బంగారంగా మారే కొండంత దేవుడు ఏడుకొండలవాడు ఈ కొండపై కొలువై ఉన్న తిరుమలేశుడు భక్తుల ఆపదల నుండి రక్షించే ఆపద్బాంధవుడు అనాధ రక్షకుడు మన జీవితంలోని శని దేవుడి ప్రభావం వలన ఎన్నో కష్టాలను అనుభవిస్తుంటాము ఆయన ప్రభావం మనల్ని ఎక్కువగా బాధించకుండా ఉండాలంటే వెంకటేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజలు చేయాలి.ఆ శ్రీనివాసుని కృప మనపై ఉంటే మనకు ఎలాంటి దోషాలు రావు ఉండవు. శ్రీనివాసుని కృపతో పాటు శని దోషం కూడా పోవాలంటే ఏడు శనివారాలు పూజ చేయాలి అని తెలిపారు.స్వామి దేవస్థానంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్,విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబం ధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సందర్భంగా భక్తులకు,ప్రజలకు రాఖీలు కట్టి రక్షాబంధన్ విశిష్టతను నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష,మనం ఇద్దరం కలిసి దేశానికి, ధర్మానికి రక్ష అంటూ, రక్షాబంధన్ శ్లోకాన్ని చెప్పి రాఖీలు కట్టుకున్నారు.ప్రతి ఒక్కరూ పండుగలు, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల ని అన్నారు.సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ పూజలు,పల్లకి సేవ, గోపూజ, భజన, హారతి, నిర్వహించినారు అనంతరం 400 మందికి దాత సహాయంతో అన్న ప్రసాదం చేశారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు, రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు దాతలు, మహిళలు, విద్యార్థులు సహా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నన్ను నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తని కంటికి రెప్పల కాపాడుకుంటా

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
-వివిధ పార్టీలకు రాజీనామా ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిక.
-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.





నర్సంపేట ఆగస్టు 11 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం రేకంపల్లి లో వివిధ పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ రేకంపల్లి గ్రామాన్ని ఇందిరమ్మ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడం కోసం రేకంపల్లి గ్రామన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసామన్నారు రేకంపల్లి గ్రామంలో గుడిసె లేని గ్రామంగా ప్రతి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడమే నా లక్ష్యం ఇల్లు అందించడమే నా ధ్యేయం నా అభిమతం ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని రేకంపల్లి గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు తనను నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,ప్రజా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందే వరకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాజీ సర్పంచ్ ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్ రెడ్డి ఒలిగే నర్సింగరావు ఇంగోలి రాజేశ్వరరావు మాజీ సర్పంచ్ పొన్నం జనార్ధన్ మండల నాయకులు జంగిలి రవి బొమ్మినేని భరత్ రెడ్డి కోరే రాజేష్ జంగిల్ నగేష్ సుఖినే నాగరాజు సుఖినే శ్రీను తొర్రూర్ రవి కొలుగూరి సుమంత్ ఆసాల ఐలయ్య ఆసాల రవి కానుగుల కోటి రాసపల్లి ప్రతాప్ కొలుగూరి ప్రశాంత్ మంద రమేష్ కాడబోయిన తిరుపతి సోమిడి బిక్షపతి మంద కుమారస్వామి గడ్డం రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

చేరినవారు: ఇజ్జగిరి చేరాలు మంద ఐలయ్య, ఇజ్జగిరి శ్రీశైలం, కొలుగూరి శంకరయ్య , కొలుగూరి స్వామి , కొలుగూరి అనిల్, కొలుగూరి రవి, కొలుగూరి చంటి , మంద సందీప్ , మంద నరసింహస్వామి , రాసపల్లి సందీప్ , రాసపల్లి దిలీప్ , మట్టేవాడ పవన్ , మట్టేవాడ రాజు , మట్టవాడ రమేష్ , కలవల సూరజ్ ఇసంపల్లి స్టాలిన్ , బొమ్మరబోయిన కుమారస్వామి , మంద సుమన్

## అభివృద్ధి ముసుగులో అన్యాయం చేస్తే సహించబోము

-అర్బన్ కాలనీ సందర్శించిన జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత.





జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 11

జగిత్యాల అర్బన్ కు చెందిన నూకపల్లి డబుల్ బెడ్ రూం కాలనీని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కలిసి సందర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.నూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ డబుల్ బెడ్రూమ్ లో ఉంటున్న నివాసితులు దోమలు, పాములు, వీధి దీపాలు, మురుగు కాలువల సమస్యల గురుంచి ఏకరువు పెట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబంధిత అధికారుల తో, మునిసిపల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వారం రోజుల తర్వాత మళ్ళీ వస్తామని లేకపోతె ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.గతంలో మంజూరై ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు కొంత బెస్మెంట్, లెంటల్ లెవెల్,స్లాబ్ లెవెల్ వరకు నిర్మించుక్కున్న వాటిని ఇటీవల తొలగించిన వాటిని అట్టి లబ్దిదారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి లబ్దిదారులతో చర్చించి వెంటనే వారికి ఇంటి స్థలాలు, నిర్మాణానికి డబ్బులు లేదా డబుల్ బెడ్రూం లలో ఖాళీగా ఉన్న వాటిలో ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.కేసీఆర్ అప్పటి ఐటీ మినిష్టర్ కేటీఆర్,అప్పటి ఎంపీ కవిత సహకారం తో మంజూరైన 4500 ఇళ్ళ వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఇన్ని కోట్లు తెచ్చినం, అన్ని కోట్లు తెచ్చినం చెప్తున్నారు కానీ సమస్యలు అలానే ఉన్నాయి.వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారులు కేసీఆర్ ని గుర్తుకు తెచ్చుకొని మళ్ళీ ఎన్నికల్లో కేసీఆర్ ని గెలిపించుకుంటామని ముక్త కంఠం తో తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్స్ యజమానుల దే ఇష్టారాజ్యయి చోద్యం చూస్తున్న ఉన్నత అధికారులు

-ఎరువుల దుకాణాల్లో యూరియా కొరత
-యూరియా గురించి పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
-యూరియా కొరత.అన్నదాతల్లో ఆందోళన
-రైతన్న వ్యథ. అన్నదాతను వెంటాడుతున్న ఎరువుల కష్టాలు
-ఫర్టిలైజర్ షాపుల వద్ద రైతులు పడిగాపులు




పెద్దపల్లి, ప్రతినిధిఆగష్టు11( తెలంగాణపత్రిక )

ప్రకృతి కోపానికి ఓసారి.. ధరల పతనానికి మరోసారి... చీడపీడల బెడదకు ఒకసారి.. సరైన దిగుబడి రాక ఇంకోసారి... ఇలా ప్రతిసారి పుడమితల్లిని నమ్ముకున్న అన్నదాతలకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు.. వీటన్నింటినీ తట్టుకుని అప్పులు చేసి మరీ పంటలు సాగు చేస్తున్న రైతన్నలకు ఎరువుల కొరత మరోరూపంలో వేధిస్తోంది.. తరాలు మారినా.. ప్రభుత్వాలు మారినా తమ తలరాత మారడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి.

వానాకాలం సీజన్ ఆరంభంలోనే విత్తనాల కొరత ఏర్పడింది. విత్తనాల కోసం.. రైతులు ఆగ్రో కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఒకవైపు నకిలీ విత్తనాలు పెరిగిపోతుంటే.. మరోవైపు డిమాండ్‌కి తగ్గట్టు సరఫరా లేకపోవడంతో ఆందోళనకు గురైతున్నారు.యూరియా కోసం రైతులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రైతు భరోసా కేంద్రాలు, సొసైటీల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గంటలకొద్దీ క్యూలైన్లలో వేచి చూడాల్సి వస్తోందని వృద్ధులు, మహిళలు వాపోతున్నారు. ఆధార్ కార్డుపై ఎకరాకు కేవలం రెండు బస్తాలే ఇస్తున్న అధికారులు.. దానికి లిక్విడ్ యూరియా కొనాలని లింకు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రికమండేషన్ ఉన్నవారికి ఎక్కువ మొత్తంలో యూరియాను తరలిస్తున్నారని కౌలు రైతులు ఆరోపిస్తున్నారు.సకాలంలో మొక్కకు యూరియా అందకపోతే మొక్క బలహీనపడి మెరుగైన దిగుబడి రాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతు భరోసా కేంద్రాలు పెట్టారేగాని తమకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదని స్పష్టం చేస్తున్నారు. త్వరితగతిన ప్రభుత్వం స్పందించి తమకు కావలసిన నత్రజని రూపంలో ఉన్న యూరియాను అందించాలని రైతు, కౌలు రైతులు ఆకాంక్షిస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలి

-బిసి రిజర్వేషన్ బిల్లుపై బూర్జువ పార్టీల మౌనం ఎందుకు?
-బిజెపికి పార్టీ ఫిరాయింపుల పై ఉన్న శ్రద్ధ బీసీ బిల్లుపై లేదు.
-ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్.

నర్సంపేట ఆగస్టు 11 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో ఆమోదింప చేసి పార్లమెంటు ఆమోదానికి పంపిస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా అనవసరపు అర్థం లేని ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తుందని, ఇది బిజెపికి,బీసీలపై ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని ఎం సి పి ఐ(యు)నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజసాహెబ్ ఆరోపించారు. దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు అధ్యక్షతన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డ్స్ ను ప్రదర్శిస్తూ ఎర్రజెండాలతో గ్రామంలో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పార్టీ డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్ మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశంలో దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాలు ఆర్థిక,సామాజిక, రాజకీయ అణిచివేతకు గురవుతున్నారని, వారి అభివృద్ధి కోసం భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లను కల్పించారని, జనాభా పెరుగుదలకు అనుకూలంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టి, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంతో, కేంద్ర పార్లమెంటు ఆమోదానికి పంపించిందని, కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాల్సింది పోయి, అర్థం లేని ఆరోపణలను చేస్తూ బీసీ సామాజిక వర్గాల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, ఇంత జాప్యం జరుగుతున్న బూర్జువ పార్టీలు మౌనం వహిస్తూ కపట ప్రేమను చూపిస్తున్నాయని, దీనిని బిసి కులాలు,సామాజిక వర్గాలు మేధావులు విద్యార్థులు యువకులు అర్థం చేసుకొని బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని కోరినారు. భాజపా నాయకులకు పార్టీ ఫిరాయింపుల పై ఉన్న శ్రద్ధ 42 శాతం బీసీ బిల్లు ఆమోదంపై లేదని, బిజెపి



నాయకత్వానికి బీసీల ఎదుగుదల పట్ల ఏమాత్రం శ్రద్ధ ఉన్నా కేంద్రంపై ఒత్తిడి పెంచి ఆమోదింప చేయాలని, లేని పక్షంలో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని, ప్రజాక్షేత్రంలోనే ప్రజలు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మహమ్మద్ హుస్సేన్, గీసపాక కొమురయ్య, పేరబోయిన చేరాలు, ఐలోని,మేరుగు సుధాకర్, సిరిబొమ్మల భాస్కర్, సుధాకర్, లాసాని బాబురావు, రజ్జబెల్లి, తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్లలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

-సాకారమవుతున్న పేదల స్వప్నం

కొడకండ్ల ఆగస్టు 11(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదల స్వప్నం సాకారమవుతుందని పాలకుర్తి ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పట్టాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల నూతన గృహనిర్మాణ స్వప్నాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. లబ్ధిదారులు తమకు అందిన పట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో గృహనిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు ఇవ్వబడతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి కృతజ్ఞతలు తెలుపారు. ఎన్నో ఏండ్ల తమ గృహ నిర్మాణ కల నెరవేరనుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, మండలపార్టీ మహిళా అధ్యక్షురాలు అందె శ్రీవర్ణ,పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, ఏఎంసీ వైస్



చైర్మన్ ఈరంటి సాయికృష్ణ, డైరెక్టర్లు బత్తుల వెంకన్న, రమేష్, స్థానిక నాయకులు కీసర సునీల్ రెడ్డి,పసునూరి మధుసూదన్, మసురం రవీందర్, ఎన్.సోమనర్సయ్య, యాకేష్ యాదవ్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం బీజేపీ వినతిపత్రం

కొడిమ్యాల, ఆగస్టు 11: తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున వినతి కార్యక్రమం జరిగింది. బీజేపీ కొడిమ్యాల మండల అధ్యక్షులు బండ నర్సింహా రెడ్డి నేతృత్వంలో పార్టీ మండల నాయకులు కలిసి స్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని కలసి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ%-%"మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లినపుడు, గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు ఉన్న రవాణా సమస్యలు స్పష్టమయ్యాయి. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు డిగ్రీ చదువుల నిమిత్తం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సు సౌకర్యం లేని గ్రామాలలో విద్యార్థులు కాలేజీకి సమయానికి చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు," అని వివరించారు. తనతో మాట్లాడిన పలువురు తల్లిదండ్రులు,తమ పిల్లలు బస్సు సౌకర్యం ఆటోలు లేకపోవడం వల్ల కళాశాలకు వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. ఈ దృష్ట్యా మండలంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అత్యవసరమని,ఇది విద్యార్థుల భవిష్యత్తుకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. బీజేపీ మండల శాఖ తరపున ప్రభుత్వం దృష్టికి ఈ డిమాండ్ తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. త్వరితగతిన ప్రభుత్వ అనుమతులు పొందించి కళాశాల ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేదనుకుంటే పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మమతా



నర్సింహా రెడ్డి, ఉప సర్పంచ్ ఇరుముల శ్రీనివాస్, జిల్లా నాయకులు వడ్లకొండ బుచ్చిరాములు, ఓ బి సి. మోర్చా అధ్యక్షుడు కొలకాని సాయిబాబా, ఎస్ సి.మోర్చా అధ్యక్షుడు బొల్లారపు శంకర్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు గంగవర్ధన్, నాయకులు ఇట్టవేణి మహేందర్, తిరుపతి, కంచర్ల అఖిల్, బండి అనిల్, బీజేవైఎం జనరల్ సెక్రటరీ గుంటుక అంజి, పల్లె రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 11

జగిత్యాల రూరల్ మండలం రఘురాములకోట తిమ్మాపూర్ జాభితపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి.తెలంగాణ రాష్టం ఏర్పడ్డ గత దశాబ్ద కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది.గతంలో 2004 - 2014 మధ్య కాలంలో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా రాష్ట్రంలో ఎక్కడ అయిన గాని నిరుపేద వర్గాలు ఇల్లు లేని వారు ఎవరైనా గాని రాజకీయాలకు అతీతంగా సాచ్ రేషన్ ప్రాతిపదికన అందరికీ ఇళ్లు వచ్చే విదంగా కార్యక్రమాన్ని అమలు చేసింది.రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాస్తవంగా గత ప్రభుత్వం 3 లక్షలు ఇస్తా అని అన్నది 3 లక్షల మంజూరు తోని మంజూరు పత్రాలు కూడా ఇచ్చారు అవి అమలు కాలేదు.ఈ రాష్టం పెరిగిన నిర్మాణ వ్యయాన్ని పరిగణలోకి తీసుకొని 3 లక్షల స్థానంలో 2 లక్షలు పెంచి 5 లక్షలు మంజూరు ఇవ్వడం జరిగింది.5 లక్షలతో మొదటి విడతలో 3500 ఇండ్లు మొదటి విడుతలో కట్టిస్తున్నాం.రాష్ట్రంలో 4 లక్షల ఇండ్లు వస్తాయి.ఇది కేవలం ఆరంభం మాత్రమే దశలవారీగా ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణ కార్యక్రమం జరుగుతుంది 5 సంవత్సరాలలో అందరినీ ఒక ఇంటివారిని చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతుంది.వచ్చే ఐదు లక్షలు నిర్మాణాత్మకంగా ఆర్భాటాలకు పోకుండా ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని ప్రభుత్వ పధకాన్ని వినియోగించుకోవాలి అన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ గత దశాబ్దా కాలంలో రేషన్ కార్డు మంజూరు చేపట్టడం జరగలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డు లేని ఎవరు అయిన గాని అర్హత ప్రాతిపదికన మంజూరు చేయడం జరిగింది.గత ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తే అమ్ముకునేవారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మనం తినే రకంగా బియ్యం ఉండాలి అని సన్న బియ్యం పంపిణీ రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుంది.గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు



ఉచిత విద్యుత్ సౌకర్యం మహిళలకు ఉచిత రవాణా 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ఏవైనా అర్హత కలిగిన వారందరికీ కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతుంది. ఇల్లు లేనటువంటి నిరుపేద వర్గాలను గుర్తించి నిర్మాణ కార్యక్రమాలు ఆరంభింప చేయడానికి కార్యక్రమం చేపట్టడం జరిగింది.ప్రభుత్వ కార్యక్రమాలు అన్నీ కూడా సత్ఫలితాలు చెందబడే విధంగా భావించాలి.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించని, ఈ ఎస్ ఐ, పిఎఫ్, కట్టని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

- ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ( డి ఎం ఈ)మరియు కాగజ్నగర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి( టి వివి పి)మరియు జిల్లాలోని సి హెచ్ సి ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న గత మూడు సంవత్సరాల నుండి ఈపీఎఫ్ ఈఎస్ఐ కట్టని ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు.నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కార్మికుల యొక్క పిఎఫ్ పూర్తి వివరాలు తెలియజేసి,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులతో కలిసి కుమురం భీం అడిషనల్ కలెక్టర్ దేవిడ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భోగే ఉపేందర్ మాట్లాడుతూ వేతనాలు, ఈ ఎస్ ఐ, పిఎఫ్ డబ్బులు కట్టని కాంట్రాక్టర్ పై గత అనేక సంవత్సరాల నుంచి పిర్యాదు చేసిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు,కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ హాస్పటల్ కు వచే రోగులకు సేవలు చేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురైనప్పటికీ కార్మికులకు వేతనాలు చెల్లించడంలో కాంట్రాక్టర్/ఏజెన్సీ వాళ్ళు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు,దీంతో కార్మికులు వారి కుటుంబాలు పస్తులు ఉంటూ కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు కాంట్రాక్టర్/ఏజెన్సీ గారికి అధికారులను కలిసినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు, అధికారులు రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు ఇప్పటికైనా వేతనాలు, కట్టని కాంట్రాక్టర్/ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేవలం కాంట్రాక్టర్లు/ఏజెన్సీలు ఇచ్చి కమిషన్లకు అలవాటపడుతూ కొంతమంది అధికారులు కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే కార్పొరేషన్ ,గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు, కనీస వేతనం 26 వేల రూపాయలు లేదా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పిఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలని ఈ ఎస్ ఐ పి ఎఫ్ సౌకర్యం కల్పించి ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తుకారం,ఇమ్రాన్,సాయి ,తిరుమల,పుష్ప,మీనాక్షి,రాజేష్, నరేష్, భాగ్య, తదితరులు పాల్గొన్నారు

# మహిళలలో ఆత్మస్థైర్యాన్ని కల్పించడమే షి టీం లక్ష్యం




కోదాడ : ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)

కోదాడలోని కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సూర్యాపేట జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో కోదాడ వారు విద్యార్థులకు చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల తెలుగు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కోదాడ షీ టీం హెడ్ కానిస్టేబుల్ యం. కవిత పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని అమ్మాయిలు, మహిళలు సురక్షితంగా ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా వాళ్లలో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని అన్నారు. అమ్మాయిల విద్యార్థినులపై వేధింపులు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని. ఈవ్ టీజింగ్ లకు పాల్పడే ఆకుతాయిల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారి సమక్షంలోనే కౌన్సిలింగ్ ఇస్తామని, అయినప్పటికీ నేరం చేసి పట్టుబడితే నిర్భయ కేసులు పెడతామని ఆమె హెచ్చరించారు. షీ టీం బృందం నిఘా సూక్ష్మ కెమెరాలతో సాధారణ దుస్తులతో జనంలో కలిసిపోయి ఆకతాయిలను వేధింపులకు గురి చేసే వారిని గుర్తిస్తున్నామని అందుకే ఇలాంటి కార్యకలాపాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళల భద్రత కోసం రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ టీం ప్రతి ఒక్కరికి ఈ నేరాలపైఅవగాహన ఉండేలా సదస్సులు, కౌన్సిలింగులు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్. పిచ్చిరెడ్డి, షీ టీం బృందం కానిస్టేబుల్ కె.సాయి జ్యోతి, కానిస్టేబుల్ జి. నాగేంద్రబాబులతో పాటుగా అధ్యాపకులు జి. యాదగిరి, వి. బల భీమారావు, ఆర్. రమేష్, పి .రాజేష్, ఎం. రత్నకుమారి, బి. రమేష్ బాబు, జి .వెంకన్న, కె. రామరాజు, జి. రవి కిరణ్, జి .నాగరాజు, ఎస్. గోపికృష్ణ, ఎస్కే. ముస్తఫా, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కే. ఆరిఫ్, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్ .చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, టీ.మమత, డి.ఎస్. రావు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## భయంతో బిక్కి బిక్కిమంటూ చదువుతున్నారు

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కి నాగులపల్లి గ్రామస్తులు సంతకాల సేకరణ చేసిన వినతిపత్రంను అందించారు



సదాశివపేట, ఆగస్టు 11,(తెలంగాణ పత్రిక)

సోమవారం రోజు సంగారెడ్డి కలెక్టరేట్ లో జరిగిన ప్రజా పాలన లో నాగులపల్లి పాఠశాల శిథిలావస్థ గురించి నాగులపల్లి గ్రామ ప్రజలు కలెక్టర్ ప్రావీణ్య కి గ్రామస్తులు సంతకాల సేకరణ చేసిన వినతిపత్రంను అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కలెక్టర్ కి పాఠశాల స్థితి గతుల మా పిల్లలు బడికి పోవాలంటే భయం భయంతో బడికి వెళ్తున్నారు బడి ఎప్పుడు కూలిపోతుందో అని భయంతో బిక్కి బిక్కిమంటూ చదువుతున్నారు గురించి వివరించడం జరిగింది అని, 50 మంది విద్యార్థులు భయం భయంతో పాఠశాల కు వస్తున్నారు అని, కనీసం టాయిలెట్ సౌకర్యం లేదని వివరించారు. అనంతరం కలెక్టర్ స్పందించి , %ణజూ% కి త్వరలో నివేదిక అందచేయాలని సూచించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పద్మారావు,రాజు,శివనంద్ గౌడ్,నగేష్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## శ్రీ ఆద్య హాస్పిటల్ డాక్టర్ల బృందం తో ఉచిత వైద్య శిబిరం

-చేనేత సహకార సంఘం సదాశివపేట ఆధ్వర్యంలో శ్రీ ఆద్య హాస్పిటల్ డాక్టర్ల బృందం తో ఉచిత వైద్య శిబిరం

-పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

-చేనేత సహకార సంఘంఅధ్యక్షులు చింతరాజు...

సదాశివపేట, ఆగస్టు 11, (తెలంగాణ పత్రిక )



15 వ తేదీ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేనేత సహకార సంఘంలో శ్రీ ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డాక్టర్ల బృందం చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించు కార్యక్రమంలో పేద ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొని ఉచిత వైద్యశిబిరాన్నిసద్వినియోగంచేసు కోవాలని చేనేతసహకార సంఘం అధ్యక్షులు చింతరాజు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియ చేశారు. వివరాల ప్రకారం 15 వ తేదీ శుక్రవారం నాడు చేనేత సహకార సంఘం కార్యాలయం బసవేశ్వర మందిరం దగ్గర ఉదయం10 గంటల నుండి మూడు గంటల వరకు శ్రీ ఆద్య మల్టీస్పెషల్టి డాక్టర్లు రవీంద్రనాథ్ న్యూరో సర్జన్. డాక్టర్ అభినవ్ రెడ్డి జనరల్. డాక్టర్ ప్రవీణ్ కుమార్. జి భరత్ ఎమర్జెన్సీ పిజేషన్. డాక్టర్ హరీష్ రెడ్డి వారి వైద్యబృందం చే బీపీ. షుగర్. వైరల్ జ్వరం మొదలైన వాటికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి . ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా కీర్తిశేషులు తుమ్మల నరసయ్య రెండో వర్ధంతి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు 11.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామం,నరసయ్య గూడెం గ్రామం లో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వలిగొండ మండలం మాజీ ఎంపీపీ అరూరుగ్రామం0 సర్పంచ్, కీర్తిశేషులు తుమ్మల నరసయ్య గారి రెండవ వర్ధంతిని ఘనంగా వారి కుటుంబ సభ్యులు తుమ్మల శ్రీను తుమ్మల శ్రీధర్ కలసి నిర్వహించినారు. నరసాయగూడెం గ్రామంలో అయినా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తదనంతరం, అరూర్ గ్రామానికి వెళ్లి అక్కడ తుమ్మల నరసయ్య సేవా సమితి కమిటీ సభ్యుల సమక్షంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, రెండవ వర్ధంతి నిర్వహించినారు,ప్రముఖులు మండల స్థాయి నాయకులు మాజీ ఎంపీపీ రమేష్ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి బద్దం సంజీవరెడ్డి జక్కజంగారెడ్డి బత్తిని సహదేవు చెరుకు శివయ్య గౌడ్ పులిపలుపులరాములు గౌడ్ మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి ఎస్కే రసూల్ పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య బండారు నరసింహారెడ్డి జినుకల కృష్ణ బండి రవి కనకాచారి ఆవుల స్వామి కసిర బోయిన లింగయ్య బుర్ర నరసింహా తుమ్మల నరసయ్య కుటుంబ సభ్యులు అందరూ కలిసి రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు. మీడియాతో మాట్లాడుతూ తుమ్మల నరసయ్య సేవాసమితి సమక్షంలో తుమ్మల నరసయ్య ఆశయాలను కొనసాగించాలని కోరినారు.

# చరిత్రకెక్కని యోధుడు మొగిలయ్య గౌడ్

నర్సంపేట ఆగస్టు 11 తెలంగాణ పత్రిక



తెలంగాణా సాయుద పోరాటంలో వీరమరణం పొందిన చరిత్రకెక్కని యోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ లోని మొగిలయ్య హాల్ లో మొగిలయ్య ఫౌండేషన్ కార్యదర్శి కునూర్ రంజిత్ గౌడ్ అధ్యక్షతన బత్తిని మొగిలయ్య గౌడ్ వర్ధంతి కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా సాయుద పోరాటం ప్రపంచ చరిత్రలో ఒక మైలు రాయి వంటిదాన్నారు. అలాంటి పోరాటంలో అమరులయినా వారిలో అగ్రగన్యుడు మొగిలయ్య గౌడ్ ఒకరన్నారు. అలాంటి వీరుని చరిత్ర పాలకులు మరిచారని విచారం వ్యక్తం చేశారు. కమ్యూనిస్ట్ పార్టీ లు సైతం ఆనాటి రాతల్లో చేర్చలేదని ఆరోపించారు.అటు నిజాంకు, ఇటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా త్రివర్ణ పతాకం ఖిలా వరంగల్ లో ఎగురావేసిన సాహసం ఒక్క మొగిలయ్య గౌడ్ కే చెల్లుతుందన్నారు.ఆయన వరంగల్ లోని మూడు కోటలకు ఒక కోట లాంటివాడని సమరయోధులు భూపతి కృష్ణమూర్తి పేర్కొనడం మొగిలయ్య గౌడ్ సాహసాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు.ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మొగిలయ్య గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమం అధికారికంగా నిర్వహించాలని, పాఠ్యంశాల్లో మొగిలయ్య గౌడ్ చరిత్రను చేర్చాలని, వరంగల్ జిల్లాకు మొగిలయ్య గౌడ్ పేరును నామకరణం చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, పాశాల పద్మ గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఉమ్మగాని గణేష్ గౌడ్,గట్టు యుగంధర్ గౌడ్,గట్టు నరేష్ గౌడ్,మడిపెల్లి కృష్ణ గౌడ్, రావుల రమేష్ గౌడ్, కంకటి సాగర్ గౌడ్, గుర్రం ప్రభాకర్ గౌడ్, కునూర్ రాకేష్ గౌడ్, నాగపూరి బలరాం గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు..

-కరీంనగర్ ప్రధాన రహదారి నిలిచిన వాహనాలు..

-ప్రభుత్వం నిర్లక్ష్యం.. రైతన్నల అగచాట్లు..

వీణవంక ప్రతినిధి,ఆగస్టు 11( తెలంగాణ పత్రిక)





వీణవంక మండలంలో గ్రామ గ్రామాన సరిపడ యూరియా బస్తాల దొరకక, సోమవారం నర్సింగాపూర్ గ్రామంలో కరీంనగర్- జమ్మికుంట ప్రధాన రహదారిపై రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని , రైతులను శాంతపరిచారు.ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ.. నర్సింగాపూర్ గోదాంకు యూరియా బస్తాలు రావడం అయిపోవడం వెను వెంటనే జరుగుతుందని, మండల వ్యాప్తంగా ఒకే గోదాంకు యూరియా బస్తాలు రావడం జరుగుతుందని, చల్లూరు, గన్ముకుల గ్రామాల్లో కూడా గోదాములు ఉన్నాయని, వారం రోజులు గడుస్తున్న రైతులకు సరిపడా యూరియా దొరకడం లేదని, అధికారులు, ఫెర్టిలైజర్ యజమానులు కలిసి యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని, మూడు రోజుల క్రితం రాసిన లిస్టులో రైతులకు కూడా పూర్తిగా బస్తాలు ఇవ్వడం లేదని, ఇప్పటికే పోలీస్ పహారాలో యూరియా బస్తాలు పంపిణీ చేసిన రైతులకు సరైన న్యాయం జరగడం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి, సహకార సంఘాలకు రైతులకు సరిపోయే విధంగా యూరయా బస్తాలను పంపిణీ చేయాలని, ఫెర్టిలైజర్ షాప్ లలో ఏలాంటి నిబంధన లేకుండా పంపిణీ చేయాలని, యూరియా బస్తాకు హమాలి కూళి తో కలిపి 276 రూపాయలు మాత్రమే తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి, ఫెర్టిలైజర్ షాప్ లపై ధరల నియంత్రణను చేపట్టి, ఫెర్టిలైజర్ షాపు యజమానుల దోపిడీలను అరికట్టి , మండల రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వనపర్తి జిల్లాలో ఉద్యోగులకు సిపిఆర్ శిక్షణ







-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11:

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకుంటున్న గుండె నొప్పి, ఆకస్మిక మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, అన్ని వయసుల వారికి ఈ ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా సిపిఆర్ (కార్డీఓ పుల్మనరీ రెసుసైటేషన్) శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి రామచంద్రరావు, వారి బృందంతో చర్చించి, జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులకు సిపిఆర్ పై అవగాహన, ప్రాయోగిక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా సిపిఆర్ ఇన్స్ట్రక్టర్ డాక్టర్ నదియా సాదత్, మహబూబ్ నగర్ ఐసీయూ వైద్య నిపుణుడు డాక్టర్ రఘు సుప్రీత్ రెడ్డి సవివరంగా మార్గదర్శనం చేశారు. సిపిఆర్ చేయు విధానం: స్పృహ కోల్పోయిన వ్యక్తి శ్వాస, పల్స్ లేని లేదా తక్కువగా ఉన్న సందర్భంలోనే సిపిఆర్ ప్రారంభించాలి. బాధితుడిని 0సపాతం మరియు చదునైన ప్రదేశంలో పడుకోబెట్టాలి. ఇతరులకు 108 అత్యవసర వాహనానికి లేదా సమీప ఆసుపత్రికి సమాచారం ఇవ్వమని సూచించాలి. సిపిఆర్ చేసే వ్యక్తి ఎడమ చేతిపై కుడి చెయ్యి ఉంచి, చేతివేళ్లను లాక్ చేసి, బాధితుడి గుండె ప్రాంతంలో నిటారుగా కూర్చొని బలంగా సుమారు 2 ఇంచుల లోతులో నొక్కాలి. నిమిషానికి 100 - 120 సార్లు ఒత్తిడి ఇవ్వాలి. ప్రతి 30 ఒత్తిడులకు ఒకసారి రెండు సార్లు నోటిమూతి ద్వారా శ్వాస ఇవ్వాలి. ప్రతి రౌండ్ అనంతరం శ్వాస, పల్స్ తనిఖీ చేసి అవసరమైతే ప్రక్రియ పునరావృతం చేయాలి. 108 అత్యవసర వాహనం చేరే వరకు లేదా బాధితుడు శ్వాస ఆడే వరకు కొనసాగించాలి. ఈ విధానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ ఈ సిపిఆర్ పద్ధతి పై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీ యాదయ్య, కిమియా నాయక్, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు 2 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అవుటి శరణప్ప, ఎంఏ వాజీద్, గోగ్గుల పార్వతి, కొండవీటి వెంకటేశ్వర్ రావు, పింకి వనం గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. హాస్పిటల్స్ లో అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన వారికి తన నివాసం వద్ద 2 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయిన ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్ధిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

-మండల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు ఉప్రే వినయ్ కుమార్

వాంకిడి. ఆగష్టు 11 (తెలంగాణ పత్రిక):-



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం వాంకిడి మండలం లోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ జరిగిందని వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు ఉప్రె వినయ్ కుమార్ తెలిపారు. మండలం లోని 2 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ నిమిత్తము ఒక ఆల్బెండజోల్ మాత్ర మధ్యాహ్నం భోజనం తర్వాత ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వలన పిల్లలలో ఉన్న నులిపురుగులు నశించి పిల్లలకు రక్తహీనత రాకుండా కాపాడుతుందని తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో నులిపురుగుల నివారణ మాత్రలను మింగించారు. మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవి,అన్ని ప్రాథమిక పాఠశాల,ప్రైవేట్ పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాలలో ఈ మాత్రలు మింగించి నట్లు పేర్కొన్నారు. అనంతరం వైద్యుడు పాఠశాల విద్యార్థులకు నులి పురుగుల పై అవగాహన కల్పించారు. వీటిని నిర్మూలించడానికి 400 ఎం.జీ మాత్రను వేసుకోవాలి. మాత్రను బాగా నమలాలని, మాత్రలు వేసుకున్న ఒక రోజు లేదా రెండు రోజుల్లో నులి పురుగులు ఉన్నట్లయితే మల విసర్జన ద్వారా పురుగులు బయటకు వెళ్తాయి. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే , కలుషిత ఆహారము, ఈగలు వాలిన తిను బండారాలు దుమ్ము, ధూళి పడిన పదార్థాలు తినడం వల్ల, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన ద్వారా, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, వంట సరుకులు, శుభ్రమైన నీటితో కడగక పోవడం వలన వ్యాప్తి చెందుతాయి. అపరిశుభ్ర పానీయాలు తాగడం వంటి వాటి వలన కూడా ఇవి సోకుతాయి. గోర్లు పెరిగినప్పుడు వాటిని కత్తి రించు కోవాలి. భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుక్కోవాలి. కూరగాయా లను శుభ్రమైన నీటితో కడగాలి. ఆహార పదార్థాలపై ఎల్లప్పుడు మూతలు కప్పి ఉంచాలని ఆయన విద్యార్థులకు సూచించారు. గ్రామ స్థాయిలో సి. హెచ్. ఒ. లు, ఎ.ఎన్.ఎం.లు ఆశా కార్యకర్తలు మండలం లోని ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎ.ఎన్.ఎం. రుక్మ బాయి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజ్, ఉపాధ్యాయలు ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విచారణ పేరుతో కాలం వెళ్ళదీస్తున్న అధికారులు



-స్వయంగా పంచాయితీ కార్యదర్శి నా దగ్గర రిజిస్టర్లు లేవు అని రాసి ఇచ్చిన ఏమీ చేయలేని అధికారులు.

-నాగుల్ గావ్ గ్రామపంచాయతీ ఆకతవకలు అటకెక్కినట్టేనా

-సంవత్సర కాలంగా విచారణ తప్ప చర్యలు లేవు

కామారెడ్డి జిల్లా, ఆగస్ట్ 11 ( తెలంగాణ పత్రిక)



కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం నాగుల గ్రామపంచాయతీలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో 28/09/2024 రోజున సమాచార హక్కు చట్టం ద్వారా రికార్డుల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో గ్రామపంచాయతీలో దాదాపు 50 లక్షల వరకు అవకతవకలు జరిగాయని నిర్ధారణకు వచ్చిన సిసిఆర్ సంస్థ దానికి సంబంధించినటువంటి అన్ని రకాల సాక్షాలతో సహా 11/12/2004 సమగ్ర నివేదికను కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి అందజేసింది. దాదాపు 8 నెలలు కావస్తున్నా గ్రామపంచాయతీ నిధుల విచారణపై ఎటువంటి కదలిక లేకపోవడం పలు అనుమానాల సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడు తమ గ్రామ పంచాయతీలోని నిధులు ఎలా ఖర్చవుతున్నాయి ఎందుకోసం ఖర్చు అవుతున్నాయి వాటి రికార్డులను పరిశీలించే హక్కు సమాచార హక్కు చట్టం మనకు ఇచ్చింది. సమాచార హక్కు చట్టం ద్వారా రికార్డులను తనిఖీ చేసే హక్కు కూడా ప్రతి భారతీయునికి ఉంది ఆ రికార్డుల తనిఖీ ద్వారా కొన్ని లోటుపాట్లను గుర్తించి స్వయంగా జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేసి దాదాపు 8 నెలలు కావస్తున్నా ఎటువంటి రికవరీ లేకపోవడం ఎటువంటి చర్యలు లేకపోవడం బాధాకరం దీనిపైన కలెక్టర్ తొందరగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

# పుట్టినరోజు సందర్భంగా ఉద్యోగులు





-విద్యార్థులకు బుక్కులు, పెన్నులు, పలుకలు పంపిణీ..

-అమ్మ ఫౌండేషన్- మల్లారెడ్డిపల్లి.

వీణవంక ప్రతినిధి, ఆగస్టు11( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో సామ సురేష్ రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ హైదరాబాద్ , వెల్దండి కిరణ్ కుమార్ (టికెట్ కలెక్టర్) వరంగల్ వీరిద్దరి జన్మదినములను పురస్కరించుకొని ప్రాథమికోన్నత పాఠశాల,కిష్టంపేట,ప్రాథమిక పాఠశాల దేశాయిపల్లి,ఇప్పలపల్లి, గొల్లపల్లి,పాఠశాలల్లోని దాదాపు 60 మంది విద్యార్థులకు పెన్నులు, బుక్కులు, పెన్సిళ్లు, పలుకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతు సురేష్, కిరణ్ లు వారి జన్మదినం సందర్భంగా మమ్మల్ని ఫోన్ ద్వారా సంప్రదించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చేయమని కోరగా సోమవారం పంపిణీ చేశారు.ఇంకా ఎవరైనా మీ యొక్క జన్మదినాలు, పెళ్లిరోజులు ప్రత్యేకమైన దినాలను పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలకై ఈ క్రింది ఫోన్ నెంబర్ లలో9908440540,9989737010 మమ్మల్ని సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలిపారు.ఈకార్యక్రమంలో కిష్టంపేట యుపిఎస్ పాఠశాల హెచ్ఎం ఎల్లయ్య , ఉపాధ్యాయులు చంద్రసేనారెడ్డి, తిరుపతి, రవళి, మాధవి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు బండారి సందీప్, తీగల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నివ్వాలి





-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఆగస్టు 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీల ను స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 63 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కలెక్టరేట్ ఏవో మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమ పథకం







-అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

- నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలానికి సాగునీరు అందిస్తా.

- మార్నింగ్ వాక్ లో విప్ బీర్ల:

గుండాల, తెలంగాణ పత్రిక :

నియోజకవర్గం లోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గూడు లేని వారికి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరికి విడతలవారీగా సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో సోమవారం మార్నింగ్ వాక్ లో భాగంగా ఎస్సీ కాలనీలో పర్యటించి నిర్మాణ దశలో ఉన్న ఇందిరా మహిళలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం ప్రస్తుతం ఐదవ స్థానంలో ఉందని ద్వితీయ స్థానంలో ఉంచడమే తమ లక్ష్యం అని ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరితగతిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పూర్తి నివేదికను అందజేయాలని లబ్ధిదారులను అధికారులను ఆదేశించారు. ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉండి ఆర్థికంగా వెసులుబాటు కానీ వారు ఉన్నట్లయితే మహిళా సంఘాల ద్వారా రుణాలను పొంది నిర్మాణాలనుచేపట్టి తిరిగి వాటిని చెల్లించవచ్చని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చేవి డబ్బాఇండ్లని తమ ప్రభుత్వం ఇచ్చేవి డబుల్ బెడ్ రూమ్ లు అని చెప్పిపదేళ్లలో ఒక్కరేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ కూడా మంజూరు చేసిన దాఖలాలు లేవని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు అయ్యాయని ఆలేరు నియోజకవర్గం కు 3700 మంజూరయ్యాయని ప్రస్తుతం3000 పైచిలుకు ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వికలాంగులకు,పేదలలో అతిపెద కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ద్వారా 50 బస్తాల సిమెంటు, సీకు సాయం చేస్తానని అన్నారు.దేవాదుల కాలువ ద్వారా నవాబుపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలం లోని ప్రతి చెరువుకు సాగునీరు అందిస్తానని అన్నారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల్లో సిసి రోడ్ పనులను శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విమల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, మండల అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి, తహశీల్దార్ ఎస్ హరికృష్ణ, ఎంపీడీఓ పి దేవేందర్ రావు, హాయ్ శాఖల అధికారులు , నాయకులు పొడి శెట్టి వెంకన్న, దేవన బోయిన ఐలయ్య చిందం ప్రకాష్, అనేపర్తి యాదగిరి, జోగు రమేష్ ఇమ్మడి దశరథ పొన్నగని నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఈసీ ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్యానికి అవమానం

-బిజెపి కోసం ఈసీ ఓట్ల దొంగతనం చేసింది

-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ఆరోపణ

కామారెడ్డి ,ఆగస్టు 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఈసీ చేసిన ఓట్ల దొంగతనం తో మోదీ ప్రధాని పీఠంపై కూర్చున్నారు అని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు అన్నారు కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడవ తారీఖున రాహుల్ గాంధీ ప్రెస్ మీట్ పెట్టి ఓట్ల దొంగతనం ఎలా జరిగిందో పటిష్టమైన ఆధారాలతో కళ్ళకు కట్టినట్టుగా చూపించారు ఈసీ బీజేపీ రెండు ఒకటే అని నిరూపించారు మోడీ ప్రధాని పీఠంపై దొడ్డి దారిన కూర్చున్నారు ఇప్పటికైనా ఎలక్షన్ కమిషన్ కళ్ళు తెరిచి ఓటరు జాబితాను నిష్పక్షపాతంగా వ్యవహరించి తప్పులను సరిదిద్ది ప్రజాస్వామ్యానికి క్షమాపణ చెప్పాలి ఈసీకి ఎవరైనా తమ అనుమానాలను అడిగితే వారిని బెదిరించే ధోరణి మానుకోవాలి బీహార్ ఎన్నికలు బ్యాలెట్ తో నిర్వహించి ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాలి దీంతో బిజెపి అసలు రంగు బయటపడుతుంది ఇప్పటికైనా తప్పు తెలుసుకొని సరిదిద్దుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా గ్రామాల వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టి తమ పోరాటం కోన సాగిస్తాం అయినా ఇలాగే కొనసాగితే ఎన్నికలు బహిష్కరించి రోజులు కూడా వస్తాయి అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, గోనె శ్రీనివాస్ , గుడుగుల, శ్రీనివాస్, పాత శివ కృష్ణమూర్తి, రాజా గౌడ్, ఐరేని సందీప్, పంపరీ లక్ష్మణ్, లక్ష్మీరాజ్యం, మసూద్, రాంకుమార్ గౌడ్, సర్వర్, జమీల్, సిద్దిక్ , సిరాజ్, భాస్కర్, దోమకొండ శ్రీనివాస్, లక్క పతిని గంగాధర్, కిరణ్, కస్తూరి నరహరి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతన్నలు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకొండి

- మండల వ్యవసాయ అధికారి గిరిరాజ్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):



అర్హులైన ప్రతి రైతు 'రైతు బీమా' పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గిరిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టా భూమి కలిగిన ప్రతి రైతుకూ ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఈ పథకం 14 ఆగస్టు 2018 నుంచి అమలులోకి వచ్చిందని ఆపద సమయాల్లో వేలాది మంది రైతు కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందని తెలియజేశారు. గతేడాది అమలు చేసిన బీమా పథకం గడువు ఈ నెల 13తో ముగియనుండగా.. ఈ నెల 14 నుంచి మరో ఏడాది బీమా అమలు కోసం ప్రభుత్వం భారతీయ జీవిత బీమా సంస్థతో ఒప్పందం చేసుకోవటం జరిగిందని తెలిపారు. ఆగస్టు 14 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువ రైతులకు కూడా బీమా అమలు కానుందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రమాధవశాత్తు మృతి చెందిన రైతుల కుటుంబాలకు రూ. 5 లక్షల వంతున ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవటం కోసం రైతులు ఈ నెల 13 నాటికి రైతు పేరిట ఉన్న పట్టాదారు పాసుపుస్తకం నకలు,రైతు ఆధార్ కార్డు నకలు, బ్యాంకు ఖాతా సంఖ్య(నామినీకి సంబంధించినది), నామినీ ఆధార్ కార్డు నకలు తీసుకుని మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి రావాలని సూచించారు. ఇదివరకే రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## అర్హత కలిగి భీమా లేని రైతులు దరఖాస్తుకు ఆగష్టు 13 తో గడువు ముగింపు ఏ ఈ ఓ.జ్యోతి

కొడిమ్యాల ఆగస్టు..11.తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల కేంద్రంలోని రైతులు కొత్తగా పట్టా పాస్ బుక్కులు పొందిన రైతులు మరియు ఇంతకుముందు రైతు భీమా చేసుకొనటువంటి రైతులు ఈనెల 13 వరకు కొడిమ్యాల రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని రామవరం వ్యవసాయ విస్తరణ అధికారి పి.జ్యోతి కోరారు. 2025 జూన్ 5.వ తేదీ నాటికి పట్టా పాస్ బుక్ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు రైతు భీమాకు అర్హులన్నారు.భీమా పొందే రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు మించ కూడదన్నారు. ఆగష్టు 14 ,1966 నుండి ఆగష్టు 14, 2007 మధ్యలో జన్మించిన వారు మాత్రమే రైతు భీమాకి అర్హులని మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు,భూమి పాస్ పుస్తకము, నామిని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, భీమా దరఖాస్తు ఫారం నింపి ఏఈఓ కు అందజేయాలన్నారు.రైతుకు ఏదేని కారణం చేతనైనా మరణం సంభవిస్తే ఆయన కుటుంబ సభ్యులకు వ్యవసాయ శాఖ సహకారంతో భీమా సొమ్ము ఐదు లక్షల మొత్తాన్ని అందజేయడం ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. కావున ఈ అవకాశం ఆగస్టు 13 వరకు మాత్రమే ఉంటుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జ్యోతి కోరారు. ఇంతకుముందు రైతు భీమా పొందిన రైతులు నామిని పేర్లు మార్పు చేసుకొనుటకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన : ఎమ్మెల్యే

-సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తెలంగాణ పత్రిక మంచిర్యాల జిల్లా ఆర్సి తుడుం జితేందర్ ఆగష్టు 11



జన్నారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇసాక్ గారి అన్నయ్య జలాలుద్దిన్ గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పోలీసులకు సవాల్ గా మారిన వరుస దొంగతనాలు

-వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వారిని అరికట్టేది ఎప్పుడు

తెలంగాణ పత్రిక/ కొల్చారం:



కొల్చారం మండలంలో జరుగుతున్నవరుస దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి. గత పది రోజుల క్రితం మండల కేంద్రమైన కొల్చారంలో తాళం వేసి ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీనివాస శర్మ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి రూ.2.50 వేల నగదు తో పాటు వెండి సామాగ్రి ఎత్తుకెళ్లారు. కాగా శనివారం రాత్రి వ్యాపార కేంద్రమైన రంగంపేటలో నీ తిరుమల రైస్ మిల్లు లో తాళాలు పగలగొట్టి అల్మారాల్లో ఉన్న రూ. మూడు లక్షల నగదు ఎత్తుకెళ్లారు. కాగా ఆదివారం రాత్రి మండల కేంద్రమైన కొల్చారం మసీదు ఎదురుగా ఉన్న గ్రామానికి చెందిన ముత్యం శ్రీనివాస్ దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు దుకాణంలో ఉన్న నగదు రూ.30 వేల తో పాటు, రూ. పది వేల విలువ గల కిరాణం సామాగ్రిని ఎత్తుకెళ్లారు. మండలంలో జరుగుతున్న ఈ వరుస దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి. ఇప్పటికైనా పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేయడంతో పాటు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలి




కామారెడ్డి జిల్లా, ఆగస్టు 11 ( తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలలకు కూరగాయలు పండ్లు ఆహార పదార్థాల ముడి సరుకులు అందజేసే కాంట్రాక్టర్లు గురుకుల పాఠశాలలో పాత టెండర్ విధానాన్ని అమలు పరచాలని లేనియెడల 13వ తారీకు నుండి పాఠశాలలకు అందజేయాల్సిన ముడి సరుకులు నిలిపివేస్తామని వినతి పత్రం అందజేశారు. గత నాలుగు నెలల నుండి వారికి ఎటువంటి బిల్లులు రావడం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని కొత్త టెండర్ విధానంలో చాలా కఠిన నియమ నిబంధనలు చాలా ఉన్నాయని వాటిని అనుకరించే ఆర్థిక స్తోమత వారికి లేదని పాత టెండర్ విధానాన్ని అవలంబించి తమకు న్యాయం చేయాలని కోరుకున్నారు.

# అమరుల స్ఫూర్తి తో కల్లు గీత వృత్తి రక్షణ కోసం

-ఉద్యమాలకు సిద్ధం అవుదాం

-కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్ గౌడ్

కామారెడ్డి ,ఆగష్టు 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి లో అమరుల యాదిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్ర బాగంగా జరిగిన సమావేశంలో వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తి రక్షించడానికి అనేకమంది వీరులు పోరాటం చేసి హక్కులను సాధించుకున్నారని అలాంటి హక్కులను ఈనాటి ప్రభుత్వాలు రద్దు చేయాలని చూస్తే కల్లు గీత కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి గ్రామానికి ఈత తాటి చెట్ల పెంచుకోవడానికి పది ఎకరాల భూమిని ఇవ్వాలని ప్రతి గీత కార్మికుడికి బైక్ ఇవ్వాలని గ్రామానికి టాటా ఏసీ వెహికల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కల్లుగీత వృత్తిని నమ్ముకొని ఈరోజు రాష్ట్రంలో మూడు లక్షల మంది ఉన్నారని వృత్తిని రక్షిస్తే మూడు లక్షలతో పాటు ఇంకా ఆదనంగా మూడు లక్షల మంది గౌడ గీత కార్మికులకు దీనిపై బ్రతకడానికి అవకాశం ఉంటుందని ఇలాంటి కల్లు గీత వృత్తి తొలగించి కేవలం మద్యం ఫ్యాక్టరీల యజమానుల కోసం ప్రభుత్వాలు లాభాల కోసం కల్లు గీత వృత్తిపై కల్తీ పేరిట దాడి చేయడం మంచి పద్ధతి కాదని కల్లు గీత వృత్తి రక్షణకై నష్టం చేయాలని చూస్తే గీత కార్మిక సంఘం పోరాటాలు సిద్ధమౌతోందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ కల్లుగీత కార్మికులు అందరూ ఐక్యంగా వృత్తి రక్షణ పోరాటాలు కు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ , తో పాటు నాయకులు బాలా గౌడ్,శేఖర్ గౌడ్, మల్లా గౌడ్ సిద్దగౌడ్, అంజాగౌడ్, గంగాధర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు

## యూరియా కొరత లేదు... బిఆర్ ఎస్ నాయకులు దొంగ నాటకాలు ఆపాలి

-బోథ్ , ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 11 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లోని మార్కెట్ కార్యలయంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సోనాల మండల కేంద్రం లో ఆదివారం చూసుకొని ఆఫీస్ బంద్ ఉన్న సమయంలో కొంతమంది బిఆర్ ఎస్ నాయకులు యూరియా కొరత ఉందంటూ ధర్నాలు చేయించడం అవివేకమని,ఆదివారం అయినప్పటికీ రైతులు ఎవరు ఇబ్బంది పడకుండా సొసైటి సిబ్బంది గోదాం కి వెళ్లి యూరియా ఇస్తామంటే ఎవరు తీసుకోలేరని ఎదో చిల్లర రాజకీయాల కోసం ప్రభుత్వాన్ని బదనాం చేయడానికే ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇలాగే నీచ రాజకీయాలకు పాల్పడితే రైతులే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. మరోసారి ఇలాగే అబద్దపు ప్రచారాలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.రైతులు ఎవరు ఇలాంటి అబద్దపు ప్రచారాలు నమ్మొద్దని రైతులకి సరిపడా యూరియా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటి డైరెక్టర్ పోశెట్టి, ఆత్మ డైరెక్టర్ గంగారెడ్డి, భోజన్న, రమేష్ రెడ్డి, సంజీవ్, చింతల్ బోరి మాజీ సర్పంచ్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

-సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ -

కోదాడ: ఆగస్టు 11(తెలంగాణ పత్రిక)



క్రీడా పోటీలు మానసిక ఉల్లాసం కల్గిస్తాయని సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ అన్నారు.సోమవారం కోదాడ కోర్టులో న్యాయవాదుల క్రీడా పోటీలను ప్రారంభించి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి పని ఒత్తిడి లో ఉంటారని వారికి చెస్,క్యారమ్స్, షటిల్ లాంటి ఆటలు వారికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు.న్యాయవాదులు ఆటలు ద్వారా తమ ఒత్తిడి తగ్గించుకోవాలని,ఆటలు మానసిక,శారీరక దృఢత్వంకు,ఐక్యతకు దోహదం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు . లక్ష్మీనారాయణ రెడ్డి,కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, గేమ్స్ కార్యదర్శి బండారు రమేష్ బాబు,సీనియర్ న్యాయవాదులు వై. సుధాకర్ రెడ్డి,మేకల వెంకట్రావు, తమ్మినేని హనుమంతరావు,రంజాన్ పాషా,సాధు శరత్ బాబు,సిలివేరు వెంకటేశ్వర్లు,యశ్వంత్, ఈదుల.కృష్ణయ్య,కోడూరు వెంకటేశ్వర్లు, గోవర్ధన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిపివో "చీకోటి మదన్ మోహన్ పై" చర్యలు తీసుకోండి

-జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన బుగ్గారం వాసులు

-అవినీతికి పాల్పడి క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదని ఆరోపణ...?

-లోకాయుక్త తీర్పు, జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాలను భే ఖాతర్ చేశారని ఆవేదన

-చట్టాలను ఉల్లంఘిస్తున్న జిల్లా పంచాయతీ అధికారులు

-విధులను, బాధ్యతలను దుర్వినియోగం చేస్తున్న డిపివో మదన్ మోహన్...??

గొల్లపల్లి ( బుగ్గారం) ఆగష్టు 11 తెలంగాణ పత్రిక

చట్టాలను ఉల్లంఘిస్తూ, లోకాయుక్త న్యాయస్థానం తీర్పును, జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ల ఆదేశాల ఉత్తర్వులను కూడా భే ఖాతర్ చేస్తూ, అత్యంత విలువైన తన విధులను, బాధ్యతలను దుర్వినియోగం చేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి "చీకోటి మదన్ మోహన్ పై" చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా వాణి లో జిల్లా కలెక్టర్ కు బుగ్గారం వాసులు పిర్యాదు చేశారు.ఎగత ఎనిమిది నెలల నుండి బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు, విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న లు ఆరోపించారు. లోకాయుక్తతో పాటు జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ ల ఆదేశాలు, తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఆర్డర్లను కూడా తుంగలో త్రొక్కారని వారు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జారీ చేయబడిన అనేక ఉత్తర్వులను, సమాచార హక్కు చట్టం దరఖాస్తులను, అప్పీల్లను ఇతర పిర్యాదులను సైతం బుట్ట దాఖలు చేసి పట్టించుకోవడం లేదన్నారు. బుగ్గారం జి.పి.లో భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ దోషులతో కుమ్మక్కై వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా కాపాడుతున్నారని ఆరోపించారు. జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ దోషుల ద్వారా అవినీతికి పాల్పడి తన విధులను, అత్యంత విలువైన బాధ్యతలను విస్మరిస్తున్నారని పలు అనుమానాలను వ్యక్తం చేశారు. అవినీతి – అక్రమాలతో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డిపివో చీకోటి మదన్ మోహన్ పై 25 సందర్భంలను తెలియ పరుస్తూ చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-" ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశం"

-మహబూబాబాద్ శాసన సభ్యుడు డాక్టర్ మురళి నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగష్టు 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర దామరవంచ వసతి గృహంలో, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గిరిజన గ్రామాలలో, జాతీయ నిర్మూలన కార్యక్రమం ద్వారా నిర్దిష్ట వ్యాధులను పూర్తిగా నిర్మూలించడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపు, ముందస్తు నిరోధక చర్యలను విస్తృతంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తధానంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ. ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ, పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలల్లో ఆల్బెండజోలు మాత్రలు ఇవ్వబడతాయని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం ఆల్బెండజోల్ మాత్రలు చూర్ణం చేసి అందించాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల వయసున్న పిల్లలకు మాత్రమే చూర్ణం చేసి పరిశుభ్రమైన త్రాగునీటితో అందించాలని, మూడు సంవత్సరాలు కంటే ఎక్కువ వయసు ఉన్న పిల్లలు ఆల్బెండజోలు మాత్రలు సరిగ్గా నమిలి పరిశుభ్రమైన త్రాగునీటితో మింగాలని, ఆల్బెండజోల్ మాత్రమే ఇంటికి ఇవ్వరాదని పేర్కొన్నారు. ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం వల్ల, పోషకాహార లోపం అధిగమించవచ్చని, రక్తహీనత భారం తగ్గుతుందని, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, తగ్గించుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నులిపురుగుల నిర్మూలన అధికారులు డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, స్థానిక వైద్యాధికారి డాక్టర్ యమునా, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ప్రిన్సిపల్ రమేష్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి. రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్వైజర్ కేఎల్ఎన్. స్వామి, గోపీచంద్, లోకియా, హెల్త్ అసిస్టెంట్ సర్దార్, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలేరు ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**- మంత్రి పొంగులేటి చొరవతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషకిరణాలు**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ. ఒక కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా భాగంగా ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 94మంది లబ్ధిదారులకు సుమారు రూ. 31 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు.

# సింగరేణి డిస్పెన్సరీలో రక్త పరీక్షల మిషన్ , ఎక్సరే విభాగాలను రిపేరు చేయించండి

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్**

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:

సింగరేణి డిస్పెన్సరీలో రక్త పరీక్షల మిషన్ ఎక్రే విభాగాలను రిపేర్ చేయించాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ అన్నారు. కొమురం భీం జిల్లా రెబ్బెన మండలం గోలేటి సింగరేణి డిస్పెన్సరీ నీ సందర్శించిన బిజెపి బృందం జీఎం కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా అధికారుల నిర్లక్ష్యంతో రక్త పరీక్షల యంత్రం, ఎక్సరే యంత్రం చెడిపోయి మరమ్మతులకు నోచుకోవడం లేదని సింగరేణి జీఎం కార్యాలయం పక్కనే ఉన్న అధికారులు



పట్టించుకోవడంలేదని అన్నారు ఆసుపత్రికి వచ్చే రిటైర్డ్ కార్మికులు. వృద్ధులు చిన్నపిల్లలు, షుగర్ పేషంట్స్. వర్షాకాలం కావడంతో మలేరియా. టైఫాయిడ్. డెంగ్యూ సీజనల్ వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన మందులు ఇవ్వాల్సి ఉంటుందని గని ప్రమాదాలు జరిగినప్పుడు వచ్చే బాధితులు కు ఎక్రే తీసి దానికి సంబంధించిన వైద్యం చేయాల్సి ఉంటుందని ఇక్కడున్న టెక్నీషియన్స్ ని బెల్లంపల్లికి పంపించడంతో ఇతర టెస్టులు లేకపోవడంతో సరైన వైద్యం అందకపోవడంతో 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాల కి వెళ్లడం జరుగుతుందని. సింగరేణి అభివృద్ధికి కష్టపడుతు కోట్లాది రూపాయల లాభాలను సంపాదించి పెడుతున్నారని సింగరేణి. కాంట్రాక్ట్ కార్మికులు. సింగరేణికి భూములు ఇచ్చిన భూ నిర్వాసితుల కుటుంబాలకు సరైన వైద్యం అందడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగాతిన యంత్రాలను రిపేర్ చేపించి టెక్నీషియన్స్ ని అందుబాటులో ఉంచి సరైన మందులు ఇచ్చి వైద్యం అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రజల ప్రాణాలను రక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై కృష్ణకుమారి నాయకులు చేపూరి నవీన్ గౌడ్, కొమరవెల్లి రామకృష్ణ, ఆవుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ నులి పురుగు నివారణ మాత్రలు వేసుకోవాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , ఆగస్టు 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నులిపురుగుల నివారణకు 1 నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం 2025 సంవత్సరంకు కామారెడ్డి జిల్లాలో అన్ని పాఠశాలల లో మరియు అంగన్వాడీ పాఠశాల లలో, ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) లను వేశారు, ఇట్టిన నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలం



దేవునిపల్లిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరూ నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకుని నులిపురుగుల వల్ల సంభవించు రక్తహీనత, ఆకలిలేమి, మానసిక మరియు ఆరోగ్య పరంగా ఎదుగుదల వంటి వ్యాధుల నుండి దూరంగా ఉండి విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఒకటి నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలందరూ ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు, ఈరోజు నులి పురుగుల నివారణ మాత్రలు వేయించుకొని వారు ఈ నెల ఆగస్టు 18 వ తారీఖున వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి చంద్రశేఖర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, రాజు జిల్లా విద్యా శాఖ అధికారి, ప్రభు కిరణ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ,డాక్టర్ విద్యా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి , మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాల అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈ సందర్భంగా గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల పరిరక్షణ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 11 ఆగస్టు 1997 సంవత్సరంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసులు ధీవాంగత నేత మాన్య శ్రీ పివి రావు గారు ఇచ్చిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో లక్షలాదిమంది మాలలు పాల్గొని హైదరాబాదు ను దిగ్బంధనం చేశారు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాలల చైతన్యాన్ని మాలల తిరుగుబాటును చూసి దిక్కుతోచక అదిరిపోయి బెదిరిపోయి మాలల మీద ఉక్కు పాదం మోపినారు గుర్రాలతో తొక్కించి ముళ్ళకంచెలు వేసి భాష్పవాయువు ప్రయోగించి లాఠీచార్జి చేయించగా పానంగి శేషయ్య గోపతొట్టి నారాయణ లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో పీవీ రావు తో పాటు ఎంకే భీమారావు గిట్ల పరంజ్యోతి రావు జి చెన్నయ్య తీవ్రంగా గాయపడ్డారు తృటిలో ఖమ్మం జిల్లాకు



చెందిన కె.వి రత్నం ఎర్ర నరసింహారావు రెంటాల బాల గురుమూర్తి మెట్టు రామస్వామి, బుద్ధ భాస్కర్ రావు ఎడ్ల దశరథం ప్రమాదం నుండి బయటపడ్డారు ఆనాటి నుండి అనేక సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు సంఘంలో పనిచేస్తూ మాలలకు ఎలాంటి అవసరాలు ఆపదలు ఉన్నాగాని తోడుగా నీడగా నిలబడి వారి సమస్యలను పరిష్కరించినారు . ఆ క్రమంలోనే కీర్తిశేషులు ఎడ్ల దశరథం బుద్ధ భాస్కర్ మెట్టు రామస్వామి రెంటాల బాల గురుమూర్తి ఎర్ర నరసింహారావు పనిచేస్తూ అనారోగ్య కారణాలవల్ల అమరులైనారు. గత కొంతకాలంగా ఆగస్టు 11 నాడు మాల ఉద్యమ కారులైన, కీర్తిశేషులు మాల అమరవీరులను స్మరించుకుంటూ సంస్మరణ సభలు ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తూ వారికి ఘనంగా నివాళు లర్పిస్తున్నాం అదే క్రమంలో ఈరోజు కూడా మాల మృతవీరుల సంస్మరణ సభను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో గుంతేటి వీరభద్రం అధ్యక్షతన జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమానికి మాల మహానాడు ప్రముఖులు రాష్ట్ర నాయకులు ముదుసు జాకో ప్రతాప్ అంబేద్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ ప్రముఖ జర్నలిస్ట్ జిల్లా ఉపాధ్యక్షుడు బాబురావు దామల సత్యనారాయణ తొగర భాస్కర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీనివాస్ గుమ్మడి కనకరాజు పేరం మల్లయ్య ఉపాధ్యక్షులు ఎర్ర బాలగంగాధర్ కొరివి భాస్కర్ రిటైర్డ్ ఉద్యోగి తెలగమల్ల గోవింద్ ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగి ఎర్ర రమేష్ జిల్లా నాయకులు దారా సంజీవరావు లతోపాటు ఎర్ర నరసింహారావు కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మాల అమరవీరులకు ఘనంగా నివాళులర్పించినారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు

# తొగర్రాయి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ : ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)

నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో 20 లక్షల రూపాయల (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) నిధులతో ఏర్పాటు చేసినటువంటి నూతన కార్యాలయం భవనాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని ప్రతి గ్రామ గ్రామాన ఎటువంటి లోటుబాటు లేకుండా సంక్షేమ పథకాలతో అభివృద్ధి ధ్యేయంగా ఉండాలన్నదే ప్రధాన ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగుపెడుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంచి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అమరనాయిని వెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ. రాము, మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ లిక్కి గురవమ్మ వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు జడ వెంకటేశ్వర్లు, పులి సులోచన రావు, బాల బోయిన చిన్న వేలాద్రి, వెన్నెపల్లి నరసింహారావు, పగిడిమర్రి మదన్ మోహన్ రావు, బాల బోయిన ఏడుకొండలు, కన్నెబోయిన సింగయ్య, కాసాని ధనమూర్తి , కాసాని పుల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి అన్వేష్, అసిస్టెంట్ లింగయ్య, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 11




సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల,ఆర్డీఓలు మధు సూధన్, జివాకర్ రెడ్డి, డిఆర్డిఓ రఘు వరన్, వివిధ జిల్లా అధికారులు, తహసిల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రజావాణికి 40 ఫిర్యాదులు

సంగారెడ్డి ఆగస్టు 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ.మాణిక్యం.



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య, మరియు మదన కలెక్టర్ చంద్రశేఖర్ ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన 40 మంది తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రజలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. పరిష్కారాలు అవ్వటంలేదని కొంతమంది నేరుగా కలెక్టర్ దగ్గరికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగినది. ఇచ్చి నెల రోజులైనా ఎలాంటి పరిష్కారం కాలేదని సంబంధిత అధికారులకు ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ శాఖలో పెండింగ్లో ఉన్నాయని ఆయా అధికారులకు సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. ప్రజావాణిలో ఇచ్చిన సమస్యలన్నిటికీ పరిష్కారం వెంటనే చూపించాలని లేనియెడల ఇబ్బందులు పడతారని ఆమె తెలియజేశారు. నెలల తరబడి పెండింగ్లో ఉండడం ఏమిటని ఆమె ప్రశ్నించారు సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు వెంటనే పరిష్కారానికి యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**-రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్**

**-యశోద దశదినకర్మలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**



ఆమనగల్లు ఆగస్టు 11 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన చన్న మోని యశోద అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి యశోద కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం యశోద కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ ప్రియా రమేష్, మాజీ సర్పంచ్ భారతమ్మ విట్టలయ్య, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, పవన్, నాయకులు రామ్ రెడ్డి, కృష్ణయ్య, రమేష్, డాక్టర్ శ్రీను, పారేశా , నాయకులు తదితరులు పాల్గొన్నారు.ల

# పులి అడుగులు కాదు..హైనా (రెసు కుక్క అడుగులు)

**-రైతుల అనుమానాలను నివృత్తి చేసిన, గూడూరు అటవీ శాఖ అధికారులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-




మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం పాకాల వాగు శివారులోని, వరి పొలాలల్లో అడుగుల ను చూసిన స్థానిక రైతులు, పులి అడుగులు అనుకొని అనుమానంతో స్థానిక అటవీ శాఖకు సమాచారం అందించారు. ఆ అడుగులను ఫోటో తీసి పంపించగా, అది పులి అడుగా? లేదా హైనా? అడుగా? అనే విషయంపై స్పందించిన, స్థానిక గూడూరు అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆ అడుగులను పరిశీలించిన అధికారులు పులి అడుగులు కావని, హైనా జాతికి చెందిన రేసు కుక్కల అడుగులని గుర్తించారు. పులి పాదముద్రల గురించి స్థానిక రైతులకు వివరించి, వారి పలు అనుమానాలను నివృతి చేసిన గూడూరు అటవీ శాఖ అధికారులు.

# దరఖాస్తులకు ఆహ్వానం






**గుండాల, తెలంగాణ పత్రిక :**

గుండాల మండలంలోనిఆదర్శ పాఠశాల /కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ పీ జీ టీ నియామకానికి అర్హత గల అభ్యర్థులుదరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.రాము ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలుకి వెళితే ఎం.కామ్ లో 55%,బి.ఎడ్ పూర్తి చేసి ఉండాలని గంటల ప్రతిపాదన నెలకు 18200రూ. వేతనం అందుతుందని ఆగస్టు 14 సాయంత్రం 4:00 గం.లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆగస్టు 18న నిర్వహించే డెమోకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 11**



రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగము, జంతు శాస్త్ర విభాగము, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.19సంవత్సరాల వయస్సు గల విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందజేశారు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి మందులు అత్యంత ఆవశ్యక మైనవని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఈసందర్భంగా తెలిపారు. 160 మంది విద్యార్థులకు నులి పురుగుల( ఆల్బెండజోల్) మాత్రలు అందజేశారు. ఈ మాత్రలను వేసుకున్నట్లయితే జీర్ణ వ్యవస్థలో ఉండే నులి పురుగులను క్రమంగా తీసివేసి ఆరోగ్యమైన జీర్ణవ్యవస్థను ఉంచి మంచి ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడతాయని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.ప్రభాకర్ ఎన్ఎస్ఎస్పిఓ పాక ధర్మపురి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి వాణి,డాక్టర్ ఆదివిష్ణు, కె వి బిక్షమయ్య, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఏఎన్ఎం విజయ,ఆశా వర్కర్లు జ్యోతి, రాణి,సుజాత మనోహర్, శ్రీనివాస్, మహేష్,జగన్నాథం, శైలజ,దీపిక,రమ్య అధ్యాపకులు అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎస్సై గోపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు

**-గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి చిన్న కోటయ్య -**

**కోదాడ: ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)**



కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గోపాల్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా సోమవారం కోదాడ మండలం గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతిపక్ష పార్టీలను అణిచివేయాలని చేస్తున్న బిజెపి కుట్రను తిప్పి కొట్టాలి

**-జిల్లా కాంగ్రెస్ నేత సాయి. ప్రభాకర్**

**పరకాల నియోజకవర్గం ఆగస్టు 11 తెలంగాణ పత్రిక**



ఓట్ల చోరీ నీ అడ్డుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ వివక్ష ఎంపీలను ఢిల్లీలో పోలీసులు అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకోవడం పై తీవ్రంగా ఖండిస్తున్నాం .రాహుల్ గాంధీ ఇటీవల ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ పరిరక్షణ ఓటు హక్కు పవిత్రత గురించి దేశవ్యాప్తంగా ప్రచారం చేపట్టాలని ఈ ఉద్యమం లో భాగంగా ఆయన ప్రజలతో నేరుగా కలిసే కార్యక్రమాలు నిర్వహిస్తుండగా పోలీసులు జోక్యం చేసుకొని ఆయనను ప్రియాంక గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్నారని మండిపడ్డారు. ఈ అరెస్టులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూంది ఇది .ప్రజాస్వామ్యాన్ని కూని చేయడానికి బీజేపీ వేసిన కుట్ర అని పేర్కొన్నారు. ఒకవైపు మేము ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తున్నప్పుడు మరోవైపు ప్రభుత్వం ప్రతిపక్షాన్ని అణిచివేయాలని ప్రతిపక్షాన్ని లేకుండా చేయాలని బల ప్రయోగం చేస్తుంది. దీన్ని ప్రజాస్వామ్యవాదులు యావత్ భారత ప్రజలందరూ గమనించాలని బిజెపి అరాచకాలను ఖండించాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలీ. ప్రభాకర్ కోరారు.

## విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ప్రవేశం పొంది భవిష్యత్తును నిర్మించుకోవాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి, ఆగస్టు 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**





ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశం పొంది ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ విద్యార్థులకు సూచించారు.

సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మరియు ఐటిఐ కళాశాలల ప్రిన్సిపాల్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో అడ్మిషన్ల పెంపు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ ఏటీసీలోని నైపుణ్య ఆధారిత కోర్సులలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని ఆయా కోర్సుల ద్వారా యువత త్వరగా ఉపాధిని మరియు ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం అత్యధికంగా ఉన్నందున జిల్లాలోని అధిక మంది విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరేలా విశృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామస్థాయి అధికారుల సహకారంతో విద్యార్థులకు ఏటిసి కేంద్రాల గురించి తెలియజేసి వాటిలో చేరేలా ప్రోత్సహించాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ/ ఆడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ బిచ్కుంద, తాడ్వాయి మరియు ఎల్లారెడ్డి లో ని ఆడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ లలో వాక్ ఇన్ అడ్మిషన్ల ప్రారంభమాయ్యాయని విద్యార్థులు తేదీ: 06-08-2025 నుండి 28-08-2025 వరకు ప్రతిరోజూ ఉదయం 11:00 గం. ల నుండి మధ్యాహ్నం 01:00 వరకు మీ యొక్క ఒరిజినల్ పత్రాలతో ఆయా ఐటిఐ. / ఏటిసిలకు హాజరై సీటు పొందగలరని అన్నారు. 10 వ తరగతి ఉతీర్ణత కల్గిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, స0ప్రదాయ ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఆడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్స్ లోని " నైపుణ్యధారిత కోర్సులలో" అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి 1. వర్చ్యువల్ ఎనాలిసిస్ అండ్ డిసిజ్నేర్, 2. సి యాన్ సి మేశినింగ్ టెక్నీషియన్ , 03. ఇంజనీరింగ్ డిజైన్ టెక్నిశియన్, 04. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మనుఫచ్చురింగ్ టెక్నిశియన్ , 05. మనుఫచ్చురింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నిశియన్, 06. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన డాక్యూమెంట్లతో (ఎస్. ఎస్. సి. సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్, ఫోటోలు నాలుగు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకోని సంబంధిత ఐటిఐలకు నేరుగా హాజరు అయ్యి అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. ఈ మీటింగులో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రభుదాస్, ప్రిన్సిపల్ కన్వీనర్ ప్రమోద్ తాడ్వాయి ప్రిన్సిపల్ జి కనకయ్య, ఈ మీటింగ్ కి హాజరు కావడం జరిగింది.

## గ్రామీణ ప్రాంతాల ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**



గ్రామీణ ప్రాంతాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను ప్రజలు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖను నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజియన్ మేనేజర్ గిర్మాజీ నాయక్ తో కలిసి పాల్గొని నూతన భవనంలో శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు ప్రజలకు 90 శాతం సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఖాతాదారులు బ్యాంకులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, స్వయం సహాయక సంఘాల వారు బ్యాంకులు అందిస్తున్న రుణ సదుపాయాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరిట ప్రారంభించి మహిళలకు అండగా నిలుస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని మహిళలు తమ కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద అనేక వ్యాపారాలు నిర్వహించడం ద్వారా స్వయం సహాయక సంఘాలు బలోపేతం అవుతాయని, బ్యాంకర్లు వివిధ సంక్షేమ పథకాలు ప్రారంభించేందుకు అర్హులైన వారికి రుణ సౌకర్యం కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు 1 కోటి 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అంతకుముందు వనమహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిర్రకుంట తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ సామ్రాట్, సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యాదగిరి, తిర్యాణి, ఆసిఫాబాద్ సహాయక ప్రాజెక్టు మేనేజర్లు శ్రీనివాస్, ఫోమా నాయక్, బ్యాంకు మేనేజర్లు, సెర్ప్ సిబ్బంది, ఆసిఫాబాద్ మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఖాతాదారులు పాల్గొన్నార

## నూలి పురుగుల నివారణతో ఎన్నో సమస్యలు పరిష్కారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**సంగారెడ్డి ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..**




సంగారెడ్డి జిల్లాలో నులిపురుగుల నివారణతో ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో పిల్లలకు ఆల్బ జెండర్ మాత్రలను ఆమె సోమవారం పంపిణీ చేశారు. సమస్యలు ఎక్కడ ఉన్నా డాక్టర్లను సంప్రదించవలసిన బాధ్యత ఉంటుందని ఆమె తెలిపారు నేషనల్ డి వర్మింగ్ డే అంటే విద్యార్థులకు తెలుపునని రోగాలు వస్తుంటాయి కాబట్టి ఫుడ్ లో కూడా అధిక పోషకాలు ఉండేది తీసుకోవాలని ఆమె సూచించారు. డివరింగ్ టాబ్లెట్స్ తీసుకోవడం వల్ల పిల్లలు పెరుగుతుందని ఆమె తెలిపారు ఈ మాత్రలు కూడా డాక్టర్ల సలహా మేరకు అందరి సమక్షంలో ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ఎవరు భయపడనవసరం లేదని ఆమె తెలిపారు. ప్రతి విషయంలోనూ డాక్టర్ సలహాలు పాటించి నూలు పురుగుల మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ ప్రోగ్రాంకు వచ్చినటువంటి అందరికీ ప్రైవేట్ స్కూల్లో గాని ,గవర్నమెంట్ స్కూల్లో గాని, అందరూ సహకరించి ఇలాంటి హెల్త్ కు సంబంధించినటువంటి టాబ్లెట్లను అందరు పిల్లలకు ఇవ్వవలసిందిగా ఆమె తెలిపారు. ప్రతి సమస్యకు ఒక సొల్యూషన్ ఉంటుంది కాబట్టి ఈ యొక్క నూరు పురుగుల మాత్రలు వేసినట్లయితే విద్యార్థులకు సంబంధించిన వ్యాధులు విరోచనాలు గాని దగ్గు దమ్ము మరియు ఇతర వ్యాధులు రాకుండా ఉంటాయని ఆమె తెలిపారు. ఈ మీటింగ్ కు వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విద్యాసాగర్, మరియు ఉపాధ్యాయులు, ఆరోగ్యశాఖ నాగానిర్మల పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను పర్యవేక్షించిన కలెక్టర్

**నంగునూరు, ఆగస్టు 11(తెలంగాణ పత్రిక):**



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ప్యాక్టరీ పనులను జిల్లా కలెక్టర్ కె.హైమావతి సోమవారం పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అతి త్వరలో ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ లోపల బీటీ రోడ్ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. రోడ్ వెంబడి చెట్ల పొదలు తొలగించాలన్నారు. ప్రజలతో బహిరంగ సమావేశానికి అవసరమైన స్థలంలో పిచ్చి మొక్కలను తొలగించి, కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుండి ప్రజల సమీకరణ కోసం వాహనాల ఏర్పాటు విషయమై అధికారులతో చర్చించారు. సమావేశం వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించాలని సూచించారు. ఫ్యాక్టరీ ఆవరణలో పొదలను తొలగించాలని చెప్పారు. ప్రారంభానికి సంబంధించిన పనులను వేగంగా, పక్కా ప్రణాళికల బద్ధంగా సిద్ధం చేయాలని ఆయిల్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఇంజనీర్ ప్రణేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కరాటే లో పలు మెడల్స్ సాధించిన మణుగూరు విద్యార్థులు

**-ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, కరాటే మాస్టర్. రఫిక్ భాష .**

**మణుగూరు ఆగష్టు 11, తెలంగాణ పత్రిక.**




ఆదివారం జనగామ పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో నాలుగవ, ఒకరోజు నేషనల్ కరాటే టోర్నమెంట్స్ అట్టహాసంగా జరిగాయని మాస్టర్ రఫిక్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. న్యూ స్టార్ చైనీస్ కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ అకాడమి మరియు షాడోస్ కుంగ్ ఫు కరాటే అసోసియేషన్, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీం ఆధ్వర్యంలో జరిగిన 4వ నేషనల్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో మణుగూరు శావోలిన్ కుంగ్ ఫు అకాడమీకి చెందిన విద్యార్థులు పలు పథకాలుబ్ సాధించారని తెలిపారు. అలాగే విద్యార్థుల గెలుపుపై తల్లితండ్రులు,మాస్టర్ రఫిక్ ఫాషా ఆనందం వ్యక్తం చేశారు. పోటీలలో గెలుపొందిన విజేతలు. కట విభాగం లో ఇ. రామాన్ష్ జై(9), సాజిత్ పాషా(9) గోల్డ్ మెడల్స్ మరియు ఎం . సిరి స్పందన(13), బీ. చెర్విక(8), కే. శాన్వి (9), కే. వేదేష్ (9), సిల్వర్ మెడల్స్ సాధించగా, స్పారింగ్ విభాగం లో ఎస్.కె . వహీద్(17), టీ. నిత్యశ్రీ(10), యశస్వీ ప్రియ (10), ఆర్. చేతన్ (8) గోల్డ్ మెడల్ సాధించగా, కే. హర్షిత్(10), టి. మోక్షిత్ (8), అర్. హర్షిత్ నందు (13), కే. ఆశిష్(9)లు సిల్వర్ మెడల్స్ సాధించారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక డిఎస్పి, కార్యక్రమ నిర్వాకులు పి మురళీకృష్ణ రజు,(షాడో కుంపు గ్రాండ్ మాస్టర్), ఆర్గనైజర్, ప్రెసిడెంట్ ఎండి సలీం పాషా చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు మోడల్స్ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ రఫిక్ పాషాని పలువురులు అభినందించారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించేందుకు జిల్లా ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. వేడుకల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులకు, ప్రముఖులకు ఆహ్వాన పత్రాలు, ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాల ముద్రణ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. వేదిక అలంకరణ, పోడియం బాధ్యత జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చూడాలని, అతిథులకు షామియానా, వేదిక కుర్చీలు, మీడియా గ్యాలరీ ఏర్పాట్లు ఆసిఫాబాద్ మండల తహసిల్దార్ పర్యవేక్షించాలని తెలిపారు. ప్రముఖులు, ప్రజల సౌకర్యం కొరకు కుర్చీలు ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖ నుండి ఇద్దరు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల జాబితా సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి టీ, స్నాక్స్ ఏర్పాట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పౌరసరఫరాల శాఖ అధికారులు చూడాలని, మైదానంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో సాంఘిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా అభివృద్ధి సందేశం ముఖ్య ప్రణాళికా శాఖ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సంయుక్తంగా రూపొందించాలని తెలిపారు. కార్యక్రమం జరిగేంత వరకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అంబులెన్స్, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమానికి వచ్చే వారికి త్రాగునీరు అందించే విధంగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రోటోకాల్ ప్రకారం అతిధులను ఆహ్వానించాలని, వేడుకలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ప్రతినిధి చే పోలీస్ గౌరవ వందనం స్వీకారం, జాతీయ పతాక ఆవిష్కరణ, జిల్లా అభివృద్ధిపై సందేశం, ప్రశంసా పత్రాలు, పురస్కారాల అందజేత, స్టాళ్ళ పరిశీలన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీసు శాఖ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి ఉన్నత అధికారులు

-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్

రెబ్బెన ఆగస్టు 11( తెలంగాణ పత్రిక)



రెబ్బెన మండలం గోలేటి సింగరేణి డిస్పెన్సరీ డాక్టర్లు, సింగరేణి ఉన్నతాధికారులు కార్మికుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని బిజెపి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. సోమవారం రోజున బెల్లంపల్లి ఏరియా గోలేటి లోని డిస్పెన్సరీని సందర్శించారు. అనంతరం బిజెపి బృందం జీఎంకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా అధికారుల నిర్లక్ష్యంతో రక్త పరీక్షల యంత్రం మరియు ఎక్స్రే యంత్రం చెడిపోయి మరమ్మతులకు నోచుకోవడం లేదని సింగరేణి జిఎం కార్యాలయం పక్కనే ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రిటైర్డ్ కార్మికులు, వృద్ధులు చిన్నపిల్లలు, షుగర్ పేషంట్స్, వర్షాకాలం కావడంతో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ సీజనల్ వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన మందులు ఇవ్వాల్సి ఉంటుందని గని ప్రమాదాలు జరిగినప్పుడు వచ్చే బాధితులు కు ఎక్స్రే తీసి దానికి సంబంధించిన వైద్యం చేయాల్సి ఉంటుందని ఇక్కడున్న టెక్నీషియన్స్ ని బెల్లంపల్లికి పంపించడంతో ఇతర టెస్టులు లేకపోవడంతో సరైన వైద్యం అందకపోవడంతో 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాల కి వెళ్లడం జరుగుతుందని. సింగరేణి అభివృద్ధికి కష్టపడుతు కోట్లాది రూపాయల లాభాలను సంపాదించి పెడుతున్నారని సింగరేణి. కాంట్రాక్ట్ కార్మికులు. సింగరేణికి భూములు ఇచ్చిన భూ నిర్వాసితుల కుటుంబాలకు సరైన వైద్యం అందడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగాతిన యంత్రాలను రిపేర్ చేపించి టెక్నీషియన్స్ ని అందుబాటులో ఉంచి సరైన మందులు ఇచ్చి వైద్యం అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రజల ప్రాణాలను రక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై కృష్ణకుమారి నాయకులు చేపూరి నవీన్ గౌడ్, కొమరవెల్లి రామకృష్ణ, ఆవుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జై గౌడసేన ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మరియు ఉచిత పంపిణీ

-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, సర్దార్ గౌతు లచ్చన్నల భావజాలం, బహుజన వాదంతో గౌడ కులస్తులు మెలగాలి

- డాక్టర్ మోర్ల ఏడుకొండలు గౌడ్

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 10 :



జై గౌడసేన జాతీయ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ కేంద్రంగా గాంధీనగర్ లో శ్రీరామ ఫంక్షన్ హాల్, హోటల్ ఐలపురం అట్టహాసంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్, సర్దార్ గౌతు లచ్చన్నల శోభాయాత్ర జెండా ఆవిష్కరణ అట్టహాసంగా జరిగింది. ఆదివారం మధ్యాహ్నం ఉభయ రాష్ట్రాల నుండి వచ్చిన గౌడ సంఘీయులు, బహుజన కులాల నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో మొదట గౌడ జాతి ముద్దు బిడ్డలు, బహుజన వర్గాలలో సర్దార్ గా పేరు పొందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ మరియు సర్దార్ గౌతు లచ్చన్న ఫోటోలకు పుష్పాంజలి ఘటించారు, తదనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ మరియు సర్దార్ గౌతు లచ్చన్న ఫోటోలతో కూడిన జెండాల ఆవిష్కరణ జై గౌడసేన జాతీయ అధ్యక్షులు డాక్టర్. మోర్ల ఏడుకొండలు గౌడ్, గౌడ సంఘాల నాయకులు, సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఆగష్టు 16 సర్దార్ గౌతు లచ్చన్న, ఆగష్టు 18 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతులు గౌడ కులస్తులు ఉభయ రాష్ట్రాల్లో, ప్రతి గ్రామంలో నిర్వహించే శోభాయాత్ర కు కావాల్సిన జెండాలు, కండువాలు, కీచైన్లు, స్టిక్కర్లు, బ్యాడ్జీలు మొదలగు వాటిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోర్ల ఏడుకొండలు గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సుమారు ఇరవై లక్షల రూపాయలతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచితంగా జెండాలు, కండువాలు, బండికి అంటించే స్టిక్కర్లు, బ్యాడ్జీలను గౌడ సంఘం నాయకుల సహాయ సహకారాలతో పంపిణీ చేస్తున్నాము అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా జై గౌడసేన ఆధ్వర్యంలో ముఖ్యంగా తమ సంఘం సభ్యులను సంప్రదించిన కల్లు గీత వృత్తి దారులకు ఉచితంగా ఇన్సూరెన్స్ కల్పిస్తున్నాము అని, విద్య, వైద్యం, ఉపాధి కొరకు, ప్రమాద మరియు మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం ఇతర గౌడ కుల సంఘాల కలిసి సహాయ సహకారాలు చేయకల్గుతున్నాము అన్నారు. ఉభయ రాష్ట్రాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మరియు గౌతు లచ్చన్న విగ్రహాల ఏర్పాటుకు గౌడ కుల సంఘాల నాయకులకు మార్గనిర్దేశం చేయకల్గుతున్నాము అని తెలియజేశారు. 2025 సంవత్సరం నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ తో పాటు స్వాతంత్ర్య సమరయోధుడు, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, రైతు ఉద్యమాల్లో పాల్గొని పాదయాత్ర చేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న ఫోటో కూడా జై గౌడసేన జాతీయ సంఘం ద్వారా జెండాలు, కండువాల పై ముద్రించాము అని తెలియజేశారు. బహుజన వర్గాల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకులతో కలిసి పని చేస్తున్నాము అన్నారు. రాబోయే రోజులలో ప్రతి బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మరియు గౌతు లచ్చన్న భావజాలంలో బహుజన రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిదారులు ఎవరైతే ప్రమాదవశాత్తు మరణించారో ఇంతవరకు వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదు అని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మరణించిన కల్లు గీత వృత్తిదారుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ మరియు గౌతు లచ్చన్న గౌడ్ జయంతులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. దారుణహత్యకు గురైన మైనర్ ఉప్పాల అమర్‌నాథ్ కుటుంబానికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తున్నాను అని చెప్పారు. తాడిపత్రి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కొరకు ఫ్లెక్సీలు కడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ప్రాణాలు కోల్పోయిన నలుగురు గౌడ బిడ్డలు బొల్లా వీర్రాజు, పామర్తి నాగేంద్ర, మారిశెట్టి మణికంఠ, కాశగాని కృష్ ల మరణం తెలిసి వెంటనే తాడిపత్రి చేరుకున్నాము అని, తీవ్ర మనోవేదన గురిచేసిన ఆ గౌడ బిడ్డల మరణాలు ఎవరూ పూడ్చలేనిది అన్నారు. అందరి సహాయ సహకారాలతో కొంత ఆర్థిక సహాయం మరణించిన గౌడ బిడ్డల కుటుంబాలకు అందించాము అన్నారు. ఆగస్టు 18వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు పట్టణంలో సినిమా యాక్టర్ తల్వార్ సుమన్ చే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరించబడుతుంది అని కావున జై గౌడసేన సభ్యులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎల్ చైర్మన్ బొమ్మగాని బాలకృష్ణ గౌడ్, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఈడిగ నరేంద్రబాబు గౌడ్, పలగాని సీతారామయ్య గౌడ్, సంగెద్ద రంగారావు గౌడ్, మట్టా వెంకటేష్ గౌడ్, సింహాద్రి సాంబశివరావు గౌడ్, నాయక్వాడి శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్, పడమటి బాలస్వామి గౌడ్, కాగిత శ్రీనివాస్ గౌడ్, తొంటా సుబ్రహ్మణ్యం గౌడ్, వంకా రామకృష్ణ గౌడ్, సూర్యనారాయణ గౌడ్, నాగార్జున గౌడ్, నూతి నరేంద్రగౌడ్, మోర్ల కామేష్ గౌడ్, జనగాం ఏసుబాబు గౌడ్, వేములు నరసింహారావు గౌడ్, చల్లారి సత్యనారాయణ గౌడ్, చల్లారి వెంకటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటరత్నం, నాయుడు రాఘవరావు, వేములు లక్ష్మీనారాయణ, ఆరేపల్లి వసంతరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చీపు నరసింహారావు, కే.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకొనుటకు సూచన

-బి ఎంపీడీవో కృష్ణయ్య

ఊరుకొండ ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో సోమవారం రోజు తిమ్మన్నపల్లి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించడం జరిగింది. మంజూరైన అన్ని ఇండ్లను త్వరగా నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా నైపుణ్యాలను పరీక్షించడం జరిగింది. అన్ని తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పరిశీలించడం జరిగింది. నాణ్యమైన విద్య, భోజనం అందించుటకు ప్రధానోపాధ్యాయురాలుకు సూచించడం జరిగింది. ఆ గ్రామ ఆశ వర్కర్ సూచనల మేరకు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు ఆ పాఠశాల విద్యార్థులకు వేయడం జరిగింది. ఈ సందర్భంలో ఎంపీడీఓతో పాటు సరిత పంచాయతీ కార్యదర్శి, మాధవి ప్రధానోపాధ్యాయురాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు ధరించడం ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సహించుదాం

-జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



చేనేత వస్త్రాలు ధరించడం ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సహించుదామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన బెజ్జూర్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంస్థ- కోసిని, గోదావరిఖని వారిచే ఏర్పాటుచేసిన విక్రయ స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని అన్నారు. చేనేత వస్త్రాలు పూర్తిగా నాణ్యతతో కూడి ఉన్నాయని, కలెక్టరేట్ లోని అన్ని శాఖల ఉద్యోగులు, సందర్శకులు స్టాల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా మంచి రాయితీ పొందవచ్చు అని తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మిల్లెట్, హనీ స్టాల్స్ ను పరిశీలించి నాణ్యమైన పదార్థాలను విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంస్థ అధ్యక్షులు కనకయ్య, శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే పురుషుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవి.

-ఆర్ సి ఓ సేరు శ్రీధర్

భీమారం ఆగస్టు 11 తెలంగాణ పత్రిక:



మహాత్మ జ్యోతిబాపూలే (పురుషుల) డిగ్రీ కళాశాల 2025-2026 విద్యాసంవత్సరానికి మంచిర్యాల కాలేజ్ రోడ్ లోగల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనదని ఆర్ సి ఓ సేరు శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ సి ఓ షేరు శ్రీధర్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ మార్కులను బట్టి అర్హత గల విద్యార్థులు ఆగస్టు 14వ తేదీ వరకు ఆప్లై చేసుకోగలరని వివిధ కోర్సులలో ఉన్న ఖాళీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఇదే చివరి అవకాశం అని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్.సి. ఓ. సేరు శ్రీధర్ తెలిపారు. విద్యార్థులకు ఉచిత భోజనం, హాస్టల్ వసతితో పాటు, యూనిఫామ్, టెక్స్ట్ బుక్, నోట్ బుక్స్, షూస్, ట్రాక్ షూట్, బెడ్ షీట్స్ అందజేస్తామని తెలిపారు. అలాగే అధునాతన సౌకర్యాలతో తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం కలదు.నిపుణులైన అధ్యాపకులతో విద్యా బోధన, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 %డ% 4, బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి , ఎస్ఎస్సి , ఎస్సై , కానిస్టేబుల్ వంటి పోటీ పరీక్షల కోసం ప్రత్యేకమైన కోచింగ్ అందించబడును. కెరియర్ గైడెన్స్ కోసం టాస్క్ వంటి సంస్థల సహకారంతో బోధన తరగతులు, ఫిజికల్ డైరెక్టర్ పర్యవేక్షణలో జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొనడం, వారాంతంలో వినోద కార్యక్రమాల వీక్షణం, హెల్త్ సూపర్ వైజర్ పర్యవేక్షణలో ప్రతిరోజు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, 24 గంటల అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు, వివిధ కోర్సుల అకాడమిక్ పుస్తకాలతో పాటు అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన లైబ్రరీ సదుపాయం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో విద్యార్థులను తీర్చిదిద్దడం వంటి సదుపాయాలు కలవని తెలిపారు. మరింత సమాచారం కోసం 9603705803, 9137381807 నెంబర్లకు సంప్రదించగలరని అన్నారు.ద

# ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

-కలెక్టర్ సి. నారాయణ రెడ్డి-

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 11(తెలంగాణ పత్రిక)



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి ప్రజల సమస్యలను స్వీకరించారు.ఈసారి రెవెన్యూ శాఖకు 32, ఇతర శాఖలకు 29 - మొత్తం 61 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా, త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలంటూ కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత నివ్వాలి

**- ప్రజావాణికి 131 అర్జీలు**

**- జిల్లా కలెక్టర్ కే. హేమావతి అధికారులను ఆదేశించారు.**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 11(తెలంగాణ పత్రిక):

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ కే. హేమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 131 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎమ్మెస్ బిఓ బి జి ఫలితాల్లో నర్సంపేట వైద్య విద్యార్థి ప్రతిభ

నర్సంపేట ఆగష్టు 11 తెలంగాణ పత్రిక





రాష్ట్రంలో ఇటీవల వెలువడిన ఎమ్మెస్ ఓబిజి ఫలితాల్లో నర్సంపేట కు చెందిన వైద్య విద్యార్థి డాక్టర్ పొనుగోటి భావన తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. వివరాల్లోకి వెళ్తే.... నర్సంపేట పట్టణానికి చెందిన మమత హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పొనుగోటి భారతిబిడాక్టర్ పొనుగోటి గోపాల్ ల కూతురు డాక్టర్ పొనుగోటి భావన హైదరాబాదులోని కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ సెంటర్ నాగోల్ లో ఎమ్మెస్ ఓ బి జి వైద్య విద్యను అభ్యసిస్తుంది. ఇటీవల వెలువరించిన ఫలితాల్లో భావన కామినేని మెడికల్ కళాశాలలలో ఓవరాల్ గా ప్రథమ స్థానాన్ని రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా కామినేని వైద్య కళాశాల యాజమాన్యం భావనను శాలువాతో సత్కరించి మెమొంటో అవార్డు అందించి, భావన తల్లిదండ్రులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాన్ని సాధించిన భావనను కామినేని వైద్య కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ వసుంధర బిశశిధర్, కళాశాల మెడికల్ సూపరెండెంట్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ పావని, అధ్యాపకులు తోటి వైద్య విద్యార్థులు, నర్సంపేట ఏమి అధ్యక్షులు డాక్టర్ బి.ఎం.జేయుడు డాక్టర్ ఉదయ్ సింగ్ డాక్టర్ రాజారాం తో పాటు పలువురు వైద్యులు,నర్సంపేట విద్యాసంస్థల అధినేతలు నర్సంపేట ప్రాంత పుర ప్రముఖులు తదితరులు బావ నేను అభినందించారు.

## తెలంగాణ మాదిగ జర్నలిస్టుల పోరం. రెండో మహాసభలను విజయవంతం చేయండి

**-పిలుపునిచ్చిన. భద్రాద్రి జిల్లా కన్వీనర్ . వానపాకుల రాంబాబు**

**-రేపు రవీంద్ర భారతిలో జరిగే ముఖ్యఅతిథిగా,వ్యవస్థాపద్యక్షులు బూర్గుల నాగేందర్ ఆధ్వర్యంలో రెండో మహాసభ.**



కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. స్థానిక బస్టాండ్ ఏరియాలోని. జిల్లా కార్యాలయంలో. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రేపు జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రెండో మహాసభ లు విజయవంతం చేయాలని.వ్యవస్థాపకులు బూర్గుల నాగేందర్, ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర కళాభారతిలో జరుగుతున్నటువంటి మహాసభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వానపాకుల రాంబాబు ఆధ్వర్యంలో చందాలవాడ చూరి కొప్పుల రమేష్ నాయకత్వంలో, రేపు రవీంద్ర భారత్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జర్నలిస్టులు మాదిగ ఉపకులాల రిపోర్టర్లు భారీ ఎత్తున తరలివచ్చి రవీంద్రభారతిలో రెండో మహాసభ సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది, జై తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం జై జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి. రండి కదిలి రండి. మాదిగల ఐక్యతను చాటి చెప్పుదాం. రాష్ట్ర కమిటీలో కొత్త వారికి చోటు కల్పించే దిశగా. మా రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్. నాయకత్వంలో. కొత్త సమీకరణ దిశగా పని చేస్తుందని. జర్నలిస్టులు అంటేనే ప్రభుత్వానికి వారిదిగా పనిచేసే. జర్నలిస్టుల సమస్యలపై. పోరాటం చేస్తుందని. రానున్న రోజుల్లో. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు. ఇళ్ల స్థలాలు. హెల్త్ కార్డులు. బస్సు పాసులు. ఇంకెన్నో సమస్యలపై. తీర్మానించి. రాష్ట్ర నాయకత్వం. ఈ ప్రభుత్వం మీద పోరాటం చేసే దిశగా. పయనిస్తుందని. వారు ఆశాభావం వ్యక్తం చేశారు. యొక్క కార్యక్రమంలో. తెలంగాణ మాదిగ జర్నలిస్టుల పోరం. జిల్లా గౌరవ అధ్యక్షులు. కొప్పుల రమేష్. చదలవాడ సూరి. తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు నివేదికలు రూపొందించాలి

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:





జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు 3 రోజులలో నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వామి మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి జిల్లా అధికారులతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, పోడు పట్టా భూములకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, అన్ని యాజమాన్యాల గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, ఈ మేరకు ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను నిర్ణీత నమూనాలో పూరించి 3 రోజులలోగా నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కార్యాలయాలలో ఖాళీ స్థలాల వివరాలను అందించాలని తెలిపారు. అర్హులైన గిరిజన పోడు పట్టాదారులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం క్రింద సాగునీరు అందించేందుకు అర్హులైన వారి జాబితాను రూపొందించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు, అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపు నీటిని పొదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లాకు 6 వేల ఇంకుడు గుంతల నిర్మాణాలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ భవనం వద్ద ఇంకుడు గుంతలు ఉండేలాగా ఆయా శాఖల అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 14 నా సింగరేణి జిఎం ఆఫీస్ ముందు ధర్నా జయప్రదం చేయండి

**-దీర్ఘకాలికంగా ఎదుర్కొన్న వివిధ సమస్యల సాధనకై. ఓ పని కాస్ట్ మరియు. డిపార్ట్మెంట్ ఉద్యోగులకై పోరాడుదాం రండి కదలిరండి**

**-ఐ ఎన్ టి యు సి, వైస్ ప్రెసిడెంట్, ఎండి రజాక్**

కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 11 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. రుద్రంపూర్ ఏరియాలోని. గేట్ మీటింగ్లో మాట్లాడుతూ ఏరియా వర్క్ షాప్ నందు జరిగిన సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారా న్నికై మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్ల లోని ఉద్యోగులందరూ 14 న జిఎం ఆఫీస్ ధర్నా లో పాల్గొనవలసిందిగా కోరిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్,ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం,ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ ఎండి సత్తార్ పాష ఆధ్వర్యంలో వర్క్ షాప్ నందు ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, రజాక్ మాట్లాడుతూ ది.14/08/2025 గురువారం రోజున కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలోనీ ఉద్యోగులం దరూ జి.ఎం ఆఫీస్ నందు జరిగే ధర్నా కార్య క్రమంలో పాల్గొనవలసిందిగా ఉద్యోగులను కోరడమైనది,ముఖ్యంగా కార్మిక లోకానికి గత నెలలో జరిగిన బోర్డు వల్ల ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తు న్నది అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరుతున్నాం,అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ మరియు ఈపి ఆప రేటర్లకు సర్ఫేస్లో సూట బుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం, ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, అధికారుల లాగా పేర్క్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలనికోరుతున్నాం, సింగరేణిలో రానున్న రోజులలో భూగర్భగ నులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, ఏరియాలో ఉన్న చాలా క్వార్టర్స్ శిథిలావస్థ లో ఉన్నాయి, వాటి స్థానంలో కొత్త క్వార్టర్స్ లలో అన్ని సదుపాయాలు కల్పించాలి,మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమో షన్ పాలసీని తీసుకురావాలని కోరుతున్నా ము, ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చాలని మైన్ యాక్సిడెంట్ అయినప్పుడు యాక్సిడెంట్కు గురైన కార్మికుడికి వెంటనే కార్పొరేటర్ హాస్పిటల్ కి పంపించే విధంగా చూడాలి, 35% లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరుతున్నాం,ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాం, వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరడమైనది, విజిలెన్స్ విభాగంలో చాలా కేసులు ఉన్నందున కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందున లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృశ్య అన్ని గనులు మరియు విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్ మరియు రెస్టు రూమ్లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరడమైనది, ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఆర్.సి హెచ్.పి, ఫిట్ కార్యదర్శి డి.శంకర్ బాబు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి, సలిగంటి తిరుపతి, అసిస్టెంట్ సెక్రటరీ, జయరాజ్, చందులాల్, కిరణ్ కుమార్, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ, కట్ట.నరసింహ, బింగి గోపాల్, రవికుమార్, కె.వి రావు, చిప్ప నరేష్, రాజయ్య, శ్రీకాంత్ శర్మ, అలీ బేగ్, బాబుదిన్, రాంధాని, ప్రభాకర్, మహమ్మద్ గౌస్, జడల చంద్రశేఖర్, చిరంజీవి,జి.వి.ఎల్ శ్రీనివాస్,టిఆర్ఎస్ రాజు,నరేష్ ,సమ్మయ్య, వీర.రామకృష్ణ, ఎస్కేరియాజ్, కొప్పుల కుమార్, దుర్గ ప్రసాద్, వెంకటేశ్వర్లు, సలగంటి శ్రీనివాస్, వేణుగోపాల్,సారా సమ్మయ్య, బండి సంపత్, రాజారామ్, హరీష్, మోహన్ లాల్, శివరాం, వాసంతిక, ఉమ స్పందన, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## లోతు వాగు వద్ద ఆర్టీసీ బస్సును వెనుక నుంచి గుద్దిన ఇసుక లారీ

**-ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు. ఒకరు పరిస్థితి విషమయం**

**-అంబులైసులో చిన్నారిని ఆస్పత్రికి తరలించిన స్థానికులు**

**-ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం ఏమి జరగలేదు. స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు**

కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 11 (తెలంగాణ పత్రిక)







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. లోతు వాగు వద్ద. ఇల్లందు డిపో నుంచి. కొత్తగూడెం సర్వీస్ తిరుగుతున్న ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో. వస్తుండగా. లోతు వాగు వద్ద వెనకనుంచి ఇసుక లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదాన్ని కారణం అతివేగమేనని స్థానికులు చెబుతున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయభ్రాంతులకు గురై పానాప్రాయం నుంచి బయటపడ్డారు. ఒక చిన్న పిల్ల మాత్రానికి చాలా సీరియస్ గా ఉందని. స్థానికులు అంబులెన్స్ కి సమాచారం ఇచ్చి. ఆసుపత్రికి తరలించారు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని ప్రయాణించడం జరుగుతుంది. అతి వేగమే ఇసుక ట్రిప్పులు వేస్తున్నటువంటి ఈ యొక్క లారీ కాంట్రాక్టులు ఎక్కువ ట్రిప్పులు వేసుకోవాలని ఉద్దేశంతో డ్రైవర్లకు పోటీ పెట్టడం వలన అతి వేగంగా డ్రైవింగ్ చేయడం జరిగింది,ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్న చూశిస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఆర్టిఏ చెక్ పోస్ట్ లు పెట్టి ఇలాంటి ఇసుక లారీలను సీజ్ చేయాలని. ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు

## ప్రముఖ పూజారి వేణు పూజారి తండ్రి శ్యాంసుందరాచార్యులు మృతి పట్ల సంతాపం తెలిపిన

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 11 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని ప్రముఖ పూజారి వింజమూరి వేణుగోపాలాచార్యులు మురళీల తండ్రి రిటైర్డ్ కేటీపీస్ ఉద్యోగి,శ్యాంసుందరాచార్యులు, అనారోగ్యంతో మరణించారు. సోమవారం,ఒడ్డుగూడెం,లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి,కొత్వాల, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుమారులు,వేణు,మురళీలను, బావమరుదులు,ఎస్ నరహరా చార్యులు పెద్దమ్మ గుడి మాజీ డైరెక్టర్ ఎస్ వి ఆర్ కె, ఆచార్యుల ను కుటుంబసభ్యులను పరామర్శించారు.ఆయన మరణం పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ మహిపతి రామలింగం,రిటైర్డ్ ఏ డి ఈ, వై,వెంకటేశ్వర రావు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, సిపిఎం,నాయకులు దొడ్డా రవి,సత్య వ్యాపారస్తులు నరిగే రమేష్, సోములపల్లి సత్యనారాయణ, మౌలాభీ, సోములపల్లి,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.

# శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

-మహిళా శక్తి విశ్వాసానికి ప్రతిక బోనాల పండుగ
-బోనాల పండుగను నిర్వహించిన. మాజీ వార్డ్ మెంబర్. మాగం నరేష్ యాదవ్.

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని శేషగిరి నగర గ్రామపంచాయతీలో. బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన. గ్రామ పెద్దలు. మాగం నరేష్ యాదవ్ మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతి. సంప్రదాయాలకు ప్రతీక. అయినా బోనాల పండుగను పురస్కరించుకొని. పోచమ్మ గుడిలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసం లో జరుపుకునే. పండగలో భాగంగా పోచమ్మ తల్లిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచారు. మహిళలు



అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో. మేక పొటేలను బలిగా సమర్పించారు. ఈ సంవత్సరం తన కాలం పిల్లా పాపలతో సుఖసంతోషాలతో. పంటలను మంచిగా పండి ఆ దేవా దేవున్ని దీవెనలు మా గ్రామం మీద



కుమ్మరించాలని. ఆ పోచమ్మ తల్లి కొట్టడం జరిగింది. ఒక కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ ఆంగోత్ కిషన్ నాయక్, మాగం సురేష్ యాదవ్. కొండపర్తి లక్ష్మణ్. సొప్పరి రాజు, నరసయ్య. రామస్వామి. కొండపర్తి కమల. సొప్పరి,స్వరూప, మాగం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు ఆదరణ కరువు

– చాలీచాలని కులవృత్తులు
– ప్రభుత్వ సహాయం కోసం

ఫుల్కల్ ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఎదురుచూస్తున్న నాయి బ్రాహ్మణులు పొద్దస్తమానం ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఎంత వెట్టి చాకిరి చేసిన పూట కడవని వైనం ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారామ్ నాయిసోమవారం నాడు ఆయన స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ తమ కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగించినప్పటికీ చాలీచాలని బతుకులతో కాలం వెల్ల దీస్తున్నామని ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు గతంలో పాలించిన బి ఆర్ఎస్ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు కొంత మేరకు సంక్షేమ పథకాలు. కావలసిన పరికరాలను అందజేసినప్పటికీ అప్పట్లో నాయి బ్రాహ్మణ లకు కొంతమేరకు న్యాయం చేకూర్చింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నాయి బ్రాహ్మణుల పట్ల కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం శ్ర



చూపకపోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల పట్ల ప్రత్యేక జీవో ప్రవేశపెట్టి అట్టి జీవో ప్రకారం నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఏ లాంటి పూ చికత్తులు లేకుండా పలు రకాల బ్యాంకుల ద్వారారుణాలను మంజూరు చేసి తమ నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని వారు అన్నారు అలాగే నాయి బ్రాహ్మణులకు కావలసిన సామాగ్రిని కూడా ప్రభుత్వమే ఉచితంగా అందజేయాలని ఆయన అన్నారు కావున ఫుల్కల్ గ్రామస్తుడైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజ నరసింహా

గారు వెంటనే స్పందించి ఆందోల్ నియోజకవర్గం లో ఉన్న నాయి బ్రాహ్మణులకు వారికి కావలసిన కనీస మౌలిక సదుపాయాలు బ్యాంకు



రుణాలు అందజేసి తమను ఆదుకోవాలని ఆయన కోరారు మంత్రి స్వగ్రామమైన ఫుల్కల్ మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సౌకర్యాలు లేక నాయి.బ్రాహ్మణులు తీవ్ర అష్ట కష్టాలు పడుతున్నారు ఇప్పటికైనా మంత్రివర్యులు స్పందించి తమ నాయి బ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు ఇప్పటికైనా మంత్రివర్యులు స్పందిస్తారని వేయికళ్లతో నాయి బ్రాహ్మణులు ఎదురుచూస్తున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగభూషణం నాయి. హరీష్ నాయి. వీరన్న మురళి. సత్తయ్య. రమేష్ నాయి. ఆంజనేయులు నాయి. శంకర్ నాయి. అనసూ జ నాయి. తదితర గ్రామాల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.
-మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు11 తెలంగాణ పత్రిక. ములుగు జిల్లా స్టాపర్:

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య



సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్ర శేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు.జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని, ములుగు జిల్లాలో అన్ని



రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామనిమంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

నార్సింగ్ ఆగస్టు 11 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వై.రవి కుమార్,డా.వైశాలి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ గ్రేస్ బాయి,ఎంపీడీఓ ఆనంద్,ఎంఈఓ గంగా బాయి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణ చందర్, ఉపాధ్యాయ బృందం పిల్లకు మాత్రలను తినిపించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ ఇతర అధికారులు మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సం వయస్సు కలిగిన వారికి ఏడాది కి రెండు సార్లు



నులి పురుగుల నిర్మూలన కోసం మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.ఈ సమస్య ఎక్కువగా పిల్లల లో ఉంటుందని అందుకే పాఠశాలల లో పిల్లలకు మందులు అందిస్తారని అన్నారు.నులి పురుగులు ఎక్కువ శాతం చేతులను శుభ్రం చేయకుండా తినడం వల్ల అపరిశుభ్ర మైన నీరు త్రాగడం వల్ల వస్తాయని చెప్పులు లేకుండా మట్టి లో

తిరగడం వల్ల కూడా వస్తాయని అన్నారు.కడుపులో నులి పురుగులు ఉండడం వల్ల ఎనీమియా (రక్త హీనత) సమస్య వస్తుందని, దీని పర్యవసానంగా పిల్లలలో ఎదుగు దల క్షీణించి పోతుందని అనేక రకమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.నులి పురుగులు అంటు వ్యాధి కాదని కానీ ఒకరు త్రాగిన నీటిని వేరే వారు తాగితే కూడా వచ్చే అవకాశం ఉందని అన్నారు.నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెన్డాజోల్ మందును ఇస్తారని ఇది మాత్రల రూపంలో ఉంటుందని ఈ మాత్రలను నమిలి మాత్రమే తినాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో రైతు సభ్యుల నియామకంపై ప్రశ్నలు

-కొడిమ్యాల మండల రైతు వెల్మల రాంరెడ్డి పిలుపు

కొడిమ్యాల ఆగస్టు 11. తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన మరియు పశుసంవర్ధక విశ్వవిద్యాలయాల పాలక మండళ్లలో రైతుల నియామకంపై స్పష్టత లేకపోవడాన్ని రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ నియామకాలు ఇప్పటికీ చేపట్టబడకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.వెల్మల రాంరెడ్డి అనే రైతు, కొడిమ్యాల మండలం పూడూరు గ్రామం, జగిత్యాల జిల్లాకు చెందినవారు, వ్యవసాయశాఖామాత్యులకు ఓ విజ్ఞప్తి పంపారు.ఇందులో ఆయన పేర్కొన్నదంతో,గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నియమించిన రైతులు ఇంకా వేదికలపై కనిపిస్తున్నారని,కొత్తగా అనుభవం గల 12 మందిని మూడు విశ్వవిద్యాలయాల్లో నియమించాలని ఆయన అభ్యర్థించారు."రైతుల అనుభవాలు,నేరేసిన పరిస్థితులు పరిశోధనకు దోహదపడతాయి.ఎలాంటి పరిశోధనలు అవసరం?వాటి విస్తరణ ఎలా చేయాలి?అనే విషయాల్లో రైతుల సూచనలు కీలకం,"అని రాంరెడ్డి అభిప్రాయపడ్డారు.ఇప్పటికైనా చర్యలు తీసుకుని రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పాలకమండళ్లలో అనుభవజ్ఞులైన రైతులను నియమించాలని ఆయన ప్రభుత్వం,సంబంధిత శాఖలను కోరారు.సంప్రదించవలసిన వ్యక్తి:వెల్మల రాంరెడ్డి గ్రామం:పూడూరు,జిల్లా: జగిత్యాలఫోన్: 94418 57502

# తెలంగాణలో బుద్ధ విహార్ ల పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలి

వాంకిడి ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్రంలో గల బుద్ధ విహార్ ల పూజారులకు ధూప,దీప నైవేద్యం గౌరవ వేతనం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని బుద్ధ విహార్ సమన్వయ సమితి జాతీయ అధ్యక్షులు అశోక్ సరస్వతి బౌద్ధ (నాగపూర్), అన్నారు. సోమవారం వాంకిడి,ఆసిఫాబాద్,బుద్ధ విహార్ లను సందర్శించిన అనంతరం మండల కేంద్రంలోని లోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బౌద్ధ సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులతో ఆయన మాట్లాడారు.ఒభారత రాజ్యాంగం అన్ని మతాలకు సమానమైన అవకాశం కల్పించిందని దేవాలయ పూజారులకు, మజిద్ లోని మౌలానకు రాష్ట్ర ప్రభుత్వం వివిధముగా గౌరవ వేతనం ఇస్తున్నదో, అదే విధంగా బౌద్ధ విహార్ ల పూజారులకు కూడా గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ లోని అన్ని బౌద్ధ విహార్ లను సమన్వయం చేయడానికి మరియు దేవాదాయ మంత్రిత్వ శాఖకు రాష్ట్రం లోని బౌద్ధ విహార్ లకు సంబంధించిన వివరాలను సేకరించి గౌరవ వేతనం అందించడానికి కృషి చేస్తాను ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే,ఆసిఫాబాద్ సెంటర్ కమిటీ ఉపాధ్యక్షులు దుర్గం తుకారాం, కోశాధికారి దుర్గం యశ్వంత్ రావు,నాయకులు శ్యామ్ రావు లహుజీ దుర్వే, రాజేశ్వర్ ఉప్రే, శ్యామ్ రావు దొందుజి దుర్వే,దుర్గం శ్రీనివాస్,విఠల్ నాగసేన్, దేవాజీ తదితరులు పాల్గొన్నారు.౦

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

-38 మంది లబ్ధిదారులకు 13 లక్షల 15 వేల విలువైన చెక్కుల పంపిణీ



తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 11

అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తమ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు ఈరోజు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఎంపికైన 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 13 లక్షల 15 వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు ఈ సందర్భంగామాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సహాయం చేరేలా ఎల్లప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో అనారోగ్యాలతో మృతి చెందిన, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేరాల వెంకన్న, గొల్లగూడానికి చెందిన కోరే మల్లమ్మ, మండల కొమురమ్మ, శీలం పద్మ, దామరవంచ గ్రామానికి చెందిన సనప చంద్రయ్య ల స్వగృహాలకు చేరుకొని, వారి ఇరువురి చిత్రపటాలకు పూలతో నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారి ఇరువురి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన, మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్. వారితో పాటుగా జిల్లా నాయకులు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వంటి స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగే సతీష్ గౌడ్, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి. రసూల్, మండల నాయకులు రూపిరెడ్డి వెంకట్ రెడ్డి,డాక్టర్ ఓర్సు రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ని ఘనంగా సన్మానించిన

-వృత్తి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. చిటికెన ముసలయ్య

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. దమ్మపేట సెంటర్ నందు వృత్తి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిటికెన ముసలయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి అమృతలూరి సుందర్రావు చెన్నూరి కృష్ణ రాము జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ని ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీల పక్షపాతి అని అలాగే రేణుక చౌదరి, కూడా బీసీలకు న్యాయం చేశారని కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తుందని బీసీ లందరూ కూడా రేవంత్ రెడ్డి కి మద్దతు ఉంటారని అన్నారు, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని. బీసీలమంతా. కాంగ్రెస్ పార్టీ పక్షపాతిగా ఉంటామని. వార్డు స్థాయి నుంచి ఎంపీటీసీ జడ్పిటిసి లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని. ఈ సభావకంగా ఆయన అన్నారు కార్యక్రమంలో బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ లో వన మహోత్సవ కార్యక్రమం



జైపూర్ ఆగస్టు 11 తెలంగాణ పత్రిక :

జైపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున వన మహోత్సవము కార్యక్రమం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం తహసీల్దార్ వనజా రెడ్డి, పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. తహసీల్దార్ వనజారెడ్డి మరియు ఎంపీవో శ్రీపతి బాపు రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ తమ పుట్టినరోజు, పెళ్లి రోజు వంటి రోజులల్లో విరి విరి గా మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ వాతావరణ సమ తుల్యతకు పాటుపడాలని తెలిపారు. ఈ వన మహోత్సవంలో డిప్యూటీ తాసిల్దార్ సంతోష్, ఏపీఓ బి. బాలయ్య, ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణ సర్కార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత వ పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నమడూర్ హైస్కూల్లో ఐఐటి ఫౌండేషన్ కోర్సు ప్రారంభం

దేవరుప్పుల, ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):



మండలంలోని చిన్నమడూరు ఉన్నత పాఠశాలలో సోమవారం ఐఐటి ఫౌండేషన్ కోర్సును మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల హెడ్మాస్టర్ గుంటిపల్లి కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ 60 వేల విలువైన కోర్స్ మెటీరియల్ ను దాతల సహాయంతో విద్యార్థులకు ఆమె అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం చివరిదాకా గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులతో కూడిన ఎంబైపిసి ఐఐటి ఫౌండేషన్ శిక్షణను విద్యార్థులకు అందించనున్నట్టు ఆమె తెలిపారు సబ్జెక్టు టీచర్లు విద్యార్థులకు శిక్షణ ఇస్తారని, బి రజినీకాంత్ కోర్సు ఇన్చార్జిగా పనిచేస్తున్నారని ఆమె వెల్లడించారు. ప్రతి నెల విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ తో కూడిన పరీక్ష నిర్వహిస్తామని, సమాధాన పత్రాలను కొరియర్ ద్వారా హైదరాబాదుకు పంపిస్తామని వివరించారు. వాటిని ఐఐటి మెటీరియల్ అందించిన సంస్థ జాతీయస్థాయిలో మూల్యాంకనం చేస్తుందని, ఈ కోర్సు ద్వారా విద్యార్థులలో పోటీ పరీక్షలను రాయగలిగే సామర్థ్యం పెరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు అడ్వకేట్ ఈటూరి శ్రీనివాసరావు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారన్నారు. కార్యక్రమంలో చైర్మన్ శోభ, ఉపాధ్యాయులు ఆర్. సత్యనారాయణ, ఆర్. సుమతి, ఆనంద్ ప్రసాద్, ఏ. ప్రవీణ్ కుమార్, పి ప్రవీణ్, ఏ. వరలక్ష్మి, సిహెచ్ సురేష్ బాబు, ఆర్. సరిత, ఐ అరుణోదయ కుమారి, డి నళిని, డి. రాజేశ్వరి, బి. రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## బంజారాలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే వేడుక "తీజ్"

-కొత్వాల. శ్రీనివాసరావు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. శేఖరంబంజర్ లో ఘనంగా తీజ్ వేడుకలు - ఎం.ఎల్.ఏ కూనంనేనితో కలిసి పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శేఖరంబంజర్ లో ఆదివారం రాత్రి తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు వేరు వేరు అంశాలతో పూజలు చేశారు. చివరి రోజున భక్తి శ్రద్ధలతో తీజ్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ బంజారాలు ఎంతో భక్తి శ్రద్దలతో తొమ్మిది రోజులు జరుపుకునే వేడుక తీజ్ అని అన్నారు. ఎంతో ఆనందోత్సాహాలతో మహిళలు సాంప్రదాయనృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకలు జరుపుకుంటారని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,బాలూ నాయక్, స్వరాజ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఎస్. ఏ జలీల్, వై.వెంకటేశ్వరరావు, శనగా రాంచందర్, సిపిఐ అడుసుమల్లి సాయి బాబు, చెరుకూరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు



-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఫామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అరుకాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్నరైతులేఅదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ శివారులో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన కర్రే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చోరువ చూపుతున్నదని వివరించారు. ఫామ్ ఆయిల్ గింజలను పండిస్తున్న రైతులకు ప్రస్తుతం టన్నుకు 18 వేల 52 రూపాయలు ఉండగా రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా 25 వేలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ పనులను రానున్న ఉగాది లోపు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. ములుగు జిల్లా వ్యవసాయ పంటల సాగుకు అనుకూలంగా భూములు ఉన్నాయని, రైతు పలు రకాల పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉండి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే, అంత త్వరగా ఆర్థికంగా స్థిరపడగలరు. ఒకసారి పంట పూర్తయ్యాక, కంపెనీలు ఆ పంటను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేస్తారని అన్నారు. ప్రస్తుతం వివిధ పంటలకు అధికంగా పురుగుల మందులు వాడుతున్న నేపథ్యంలో, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు సైతం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ప్రభుత్వ హాస్టళ్లకు విజయ డైరీ ద్వారా పాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఫామాయిల్ పంట సాగుతూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట సాగు కోసం రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఎండి. సుధా రెడ్డి, జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేసిన పోలీసులు

-94 వాహనాలు స్వాధీనం

గంగాధర ఆగస్టు 11 తెలంగాణ పత్రిక :





గంగాధర మండలంలోని మధురానగర్‌లో సోమవారం ఉదయం పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత నేరస్థులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారా అన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని 94 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 91 మోటార్‌సైకిళ్లు, ఒక ఆటోరిక్షా, ఒక కారు, ఒక ట్రాక్టర్ ఉన్నాయి. అనంతరం స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు, వాటి నివారణ మార్గాలపై అధికారులు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే గంటలోపు 1930 నంబర్‌కు కాల్ చేసి సొమ్మును ఫ్రీజ్ చేయించుకోవచ్చని సూచించారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అమ్మకం, వినియోగం నేరమని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. షీ టీమ్ సీఐ శ్రీలత సోషల్ మీడియా మోసాలపై విద్యార్థినులకు చైతన్యం కల్పించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ ఇన్‌ఛార్జ్ ఏసీపీ ఎన్. వెంకటస్వామి హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎన్. వెంకటస్వామి, సీఐలు ప్రదీప్‌కుమార్ (చొప్పదండి), శ్రీలత, బి. కోటేశ్వరరావు, బి. సధన్‌కుమార్, కె. సంజీవ్, ఎస్సైలు బి. వంశీకృష్ణ, జి. నరేంద్ర రెడ్డి, వి. పుల్లయ్య (అంటి నార్కోటిక్ బ్యూరో), కె. రాజు, సాయికృష్ణ, సయ్యద్ అన్వర్, పి. లక్ష్మారెడ్డి, టీ. నరేష్ తదితర పోలీసు సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాఖ్య లా ఆధ్వర్యంలో కిషోర్ బా బాలికలకు అవగాహన సదస్సు






కామారెడ్డి,ఆగస్టు11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సోమవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు- నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విభిన్న ప్రతిభావంతు కిశోర బాలికల సంఘాలు ఏర్పాటుపైన శిక్షణ కార్యక్రమము కళాభవన్ కామారెడ్డి నందు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అశిష్ సంఘ్వాన్ రావడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో హాజరైనటువంటి 22 మండలాల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు మరియు గ్రామ సంఘాల క్లస్టర్ కోఆర్డినేటర్లను మండల సమాఖ్య ప్రతినిధులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిగిలిపోయిన సంఘాలలో చేరినటువంటి నాలుగు రకాలు మొదటిగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు సంఘాల్లో చేరకుండా మిగిలిపోయిన పేద మహిళలను అందరిని సంఘాలలో చేర్పించాలని చెప్పడం జరిగింది అలాగే 60 సంవత్సరాలు నిండిన వృద్ధ మహిళలను వృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది మరియు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు వయసు ఉన్న కిశోర బాలికలకు కిషోర్ బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని చూపించడం జరిగింది అలాగే విభిన్న ప్రతిభవంతు సంఘాలు తయారు చేయాలని సూచించడం జరిగింది కొత్తగా సంఘాలలో చేరడం ద్వారా పొందేటువంటి లబ్ధిని మరియు లాభాలను వారికి తెలియజేసి సంఘాలుగా తయారు చేయాలని దీని ద్వారా వారి ఆర్థిక మరియు సామాజిక జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని అందరి ఏ పీ ఎం లకు సీసీలకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్, గ్రామీణ పేదరిక నిర్మూలన డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, డీపీఎం శ్రీనివాస్, సాయిలు, సురేష్, శోభ, రాజయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు

## నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మానసిక వికలాంగ పిల్లలకు అన్నదానం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం, సహకార నగర్: మానవత్వం వెలుగులు విరజిమ్మే ఈ కాలంలో, సేవా కార్యక్రమాలు సమాజానికి ఒక ఆధ్యాత్మిక ప్రేరణగా మారుతున్నాయి. అలా ఒక అనూహ్యమైన ఉదాహరణగా నిలిచినది నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన అనురాగపూరిత సేవా కార్యక్రమం. ఖమ్మం జిల్లా సహకార నగర్‌లో గాయత్రి మానసిక వ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస సంస్థ ప్రాంగణంలో ఆయన పుట్టినరోజు సందర్భాన్ని ఓ అర్థవంతమైన సందర్భంగా మార్చారు. నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం ఆర్బిజి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా, ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్‌గా, మరియు కేర్ హెల్త్ సంస్థలో సీనియర్ అడ్వైజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సమాజంపై గల లోతైన బాధ్యతను తెలుసుకుంటూ, మానసిక వికలాంగుల సంక్షేమం పట్ల తనకున్న సానుభూతిని కేవలం మాటల్లో



కాకుండా కార్యరూపంలో చూపించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది మానసిక వికలాంగ పిల్లలకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమం కరాటే వేణు ఆధ్వర్యంలో అత్యంత ఆకర్షణీయంగా జరిగింది. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, స్థానిక సంఘాల ప్రతినిధులు, సేవాభారతికి నమ్మిన నిశ్శబ్ద యోధులు హాజరై, పిల్లలతో కలిసి ఆహారం పంచుకుని మానవతా బంధాన్ని పటిష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో గాయత్రి పునరావాస సంస్థ సభ్యులు ప్రాముఖ్యతగా



వ్యవహరించారు. పిల్లల అవసరాలను గమనిస్తూ, వారికి మానసికంగా ఊరటనిచ్చేలా, శారీరకంగా పోషణ అందించేలా అన్నదానాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం, హాజరైన ప్రతి ఒక్కరూ ప్రవీణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి అద్భుతమైన ఉదాహరణలుగా నిలుస్తాయని కొనియాడారు.

## మార్చాల రైతులకు సాగునీరు అందించేందుకు కృషి







-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉపక్రేంద్రం భవనం ప్రారంభోత్సవం,13.5 లక్షలతో ZPHS స్కూల్లో సైన్స్ ల్యాబ్ అదనపు భవనం ప్రారంభోత్సవం,10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు,2 లక్షలతో ZPHS స్కూల్లో ఐమాక్స్ లైటు ప్రారంభోత్సవం చేశారు , గ్రామంలో కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు, మార్చాల గ్రామానికి సాగునీరు అందక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకురావడంతో సాగునీరు అందేటట్టు కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,తహసిల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో వెంకట్ రాములు, డిఈ బస్వలింగం,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,సంజీవ్ కుమార్ యాదవ్,మాజీ జడ్పీటీసీ హరిదాసు,పార్టీ నాయకులు మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్ , అధ్యక్షుడు శేషిరెడ్డి, లక్ష్మారెడ్డి,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీజ్ ఉత్సవాలు

-అభినందనలు తెలిపిన తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ద భూక్యా శోభన్ నాయక్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : గోర్ బంజారాల సంస్కృతి , సంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను తెలియచేయుటకు ప్రతి సంవత్సరం శ్రావణ మాసం లో తొమ్మిది రోజు పెండ్లి కానీ అమ్మాయిలు చేత గోధుమలను నానబెట్టించి , బుట్టలో మొలకలు వచ్చేంతవరకు తొమ్మిది రాత్రులు భక్తి శ్రద్దలతో పూజించి , తొమ్మిదవ రోజు శోభయాత్రతో ఊరేగింపు గా వెళ్లి దగ్గర్ లో ఉన్న చెరువులు , నదులు , సెలయేరులలో ఘనంగా నిమజ్జనం చేస్తారు . తీజ్ ఉత్సవాలను 33 జిల్లాలలోని తెలంగాణ లోని ప్రతి తండాలతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ , వరంగల్ కాకతీయ యూనివర్సిటీ , ఖమ్మం బంజారా భవన్ మరియు ఎదులాపురం , శ్రీరామ్ నగర్ తో పాటు ప్రతి జిల్లా



కేంద్రం లో నిర్వహించుకోవటం ద్వారా గోర్ బంజారా జాతి యొక్క ప్రత్యేకతను గొప్పతనాన్ని చాటారు . కావున రాష్ట్రము లోని ప్రతి యొక్క గోర్ బంజారా జాతి ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాము . అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. లచ్చునాయక్ , కోశాధికారి డి. రాములు నాయక్ , కార్యదర్శి బి.మంగ్యా నాయక్ , ఉపాధ్యక్షులు బి.కోటేశ్వరరావు మరియు నాయకులు డి ఎస్ వినోద్ నాయక్ , బి. దేవులా, జరుపుల వీరన్న , బి. రామారావు , డి.



శ్రీనివాస్ , జె.భద్రు నాయక్ , బి. నెహ్రు నాయక్ , బి. రవి , డి. వీరన్న , ఎస్.శంకర్ , ఎల్ కృష్ణ , డి. కిషన్ , ఏ బాబు నాయక్ , యం బాల్సింగ్ , డి. రాంబాబు నాయక్ , డి. భీమా నాయక్ , బి.కేశ్య నాయక్ మరియు గోర్ బంజారా సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణ కమిటీ అధ్యక్షురాలు భూక్య రాజ్యలక్ష్మి శోభన్ నాయక్ , నాయకురాళ్లు బి. విజయ , ఎన్ విమల , బి. బిందు , బి. రాజేశ్వరి , ఎన్ జ్యోతి , డి. భాగ్యలక్ష్మి , ఎహె ప్రమీల తదితరులు అభినందనలు తెలిపారు ....

## పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



-స్కూల్ యాజమాన్యం పాఠశాల యొక్క సమస్యల పరిష్కార వినతి పత్రం అందజేత

కోదాడ : ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక )

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. వారితోపాటు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు బృందం పాఠశాలలో ఉన్న ఇబ్బందులు సమస్యలను గురించి పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలు 12 తరగతి గదులు పూర్తి నిర్మాణం జరగకపోవడం, వంటగది హ్యాండ్ వాష్ ఏరియా నిర్మాణం పూర్తి కాకపోవడం, బాలురు బాలికలకు సరిపడా మరుగుదొడ్లు నిర్మాణం కాకపోవడం, వర్షాలకు పాఠశాలలో ఉన్న ఆడిటోరియం వర్షపునీరుతో నిండిపోవడం, పాఠశాల ఆట స్థలం యందు నీరు నిలవడం, నీటిని రహదారి మురుగు కాలవలో కలపడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా, పాఠశాలలో సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి కళావేదిక నిర్మాణం చేయవలసిందిగా కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది . అనంతరం శాసనసభ్యురాలని పాఠశాల ఉపాధ్యాయులు పూలమాల,శాలువాతో సన్మానించడం జరిగింది.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నాగమణి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

-నాగమణి మృతి పార్టీకి తీరని లోటు

- మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్యకర్త నాగమణి ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడం తో పాటు, మహిళా కార్యకర్తలకు మార్గదర్శకత్వం వహించిన వ్యక్తిగా నాగమణి గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఆమె పార్టీ పట్ల చూపిన నిబద్ధత, సేవా భావం మరువలేనిదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేసిన స్ఫూర్తిదాయక నాయకురాలిగా ఆమె నిలిచారని గుర్తు చేశారు. ఆమె మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రక్త హీనత లోపం లేకుండా పిల్లలను కాపాడుకోవాలి

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు

-డాక్టర్ యశ్వంత్

మోతె , ఆగస్టు 11 తెలంగాణ పత్రిక



పిల్లల్లో రక్త హీనత నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రక్త హీనత లేకుండా పిల్లలను కాపాడుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. వైద్యాధికారి యశ్వంత్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ర్యాలీ లో పాల్గొన్న అయన మాట్లాడుతూ ఈ నెల 11 మరియు 17 న రెండు రోజుల పాటు నిర్వహించే ఆల్బండా జోల్ మాత్రలు పంపిణి చేయడం జరుగుతుందని 1సంవత్సరాలనుండి 19 సంవత్సరాల పిల్లందరికి ఆల్ బెండ జోల్ మాత్రలు తప్పకుండ వేసి నట్టల నివారణ తో శారీరక మానసిక ఆరోగ్యం లోపాలు లేకుండా చేయాలని పిల్లల్లో రక్త హీనత లేని మండలం గాను నియోజకవర్గం గాను జిల్లా గా చేయగలిగితే తెలంగాణ రాష్ట్రం లో ఎలాంటి రక్త హీనత కలిగిన పిల్లలు ఉండరని తెలిపారు ఈ కార్యక్రమం లో యం పి డి ఓ ఆంజనేయులు , పి హెచ్ యన్ జయ లక్ష్మి , జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభా భాయి , హెల్త్ సూపర్ వైజర్ పద్మ , ఏ యన్ యం పద్మ కుమారి , రాజేంద్ర ప్రసాద్ , అంగన్ వాడి టీచర్ పార్వతి , ఆశ కార్యకర్తలు లక్ష్మి , నాగలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా బోనాల పండుగ

మోతె , ఆగస్టు 11 తెలంగాణ పత్రిక



సోమవారం మండలం పరిధిలోని రాఘవాపురం. రాఘవపురం ఎక్స్ రోడ్ లోని గ్రామాలలో డప్పుల వైద్యాలతో ఊరేగింపుగా మేక పోతులు , గొర్రె పోతులు , కోళ్లు పాల కాయల తో చిన్న పెద్దలు మహిళలు అమ్మవారి వద్ద కు చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. గడిసిన కాలం లో కోరిన కోరికలు మొక్కిన మొక్కులు ముడుపులు కట్టి ఘనంగా పూజలు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుండాల గంగులు , కోల లింగయ్య , కట్ట వీరారెడ్డి , జలగం తిరుపతయ్య , కోల రవీందర్ గౌడ్ , గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పాఠశాలను సీజ్ చేసిన విద్యాశాఖధికారి

కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 11 (తెలంగాణ పత్రిక )



కామారెడ్డి పట్టణ కేంద్రంలో అశోక్ నగర్ కాలనీలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కాస్మోస్ బ్రిడ్జి శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ ని మండల విద్యాధికారి సీజ్ చేయడం జరిగింది. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతా పాఠశాల నిర్వహించడానికి కావాల్సిన ప్రాథమిక అనుమతులు లేకుండా పుట్ట గొడుగుల్లా పాఠశాలలు పెట్టి అడ్మిషన్లు తీసుకుని ప్రజల డబ్బులను జలగల్లా పీలుస్తున్నారు. ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకువచ్చి ఇలాంటి విషయాలలో కఠిన శిక్షలు వేయాలని కోరడం జరిగింది. ఇట్టి విషయంలో మండల విద్యాధికారులనుండి సమాచారం కొరకు కోరగా ఇట్టి పాఠశాలకు ప్రభుత్వం తరపునుండి అనుమతులు లేవని అందుకే సీజ్ చేయడం జరిగిందని మండల విద్యాధికారి తెలియజేశారు.

## నులిపురుగుల మందులను పంపిణీ చేసిన 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 11 వాడి ఖమ్మం జిల్లా బ్యూరో)




ఖమ్మం 24వ డివిజన్ శాంతి నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల , ఏఎస్ఆర్ జూనియర్ కళాశాలలో నులిపురుగుల మందులను స్థానిక 24వ డివిజన్ కార్పోరేటర్ , తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగమణి , హెచ్ఎం క్రిష్ణ కుమారి , కాలేజీ ప్రిన్సిపాల్ రూపన గోవిందా రావు , కళాశాల స్టాఫ్ , మరియు డివిజన్ నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , రేఖ లక్ష్మణ్ , వరద వెంకన్న , సురపానేని సురేష్ , పొలురి నాగార్జున , డివిజన్ మహిళా నాయకురాలు రేఖ భార్గవి , యలమద్ది లక్ష్మి , పొనుగొటి స్వప్న , జోయ తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బారాస నాయకులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక):



మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మగ్గిడి బోజారెడ్డి ఇటీవల అనారోగ్యం బారినపడి హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ సోమవారం మండల నాయకులతో కలిసి భోజరెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆయన ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,బారాస మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, బారాస సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, నాయకులు అనిల్, ప్రకాష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## కామారెడ్డికి సమాచార కమిషనర్ రాక

కామారెడ్డి, ఆగస్టు 11 ( తెలంగాణ పత్రిక)



ఈ నెల 12వ తేదీ మంగళవారం రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ మరియు కమిషనర్లు కలెక్టరేట్ లో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ జి చంద్రశేఖర్ రెడ్డి, స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు శ్రీనివాసరావు మోహిసిన పర్వీన్, దేశాల భూపాల్, అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల లు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ చేరుకొని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో సమావేశమవుతారని, ఆర్టిఐ కేసుల గురించి ప్రొజెక్టర్ ద్వారా వివరిస్తారని తెలిపారు. తర్వాత ఆర్టిఐ కంప్లైంట్స్ పై సంబంధిత పిఐఓలతో హియరింగ్ నిర్వహిస్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జగిత్యాల జిల్లా చల్లలు గ్రామంవద్ద ఘోర ప్రమాదం

జగిత్యాల జిల్లా ఆగష్టు. 11తెలంగాణ పత్రిక



కొమ్ముల వజ్ర భర్త పేరు లక్ష్మ రెడ్డి 48 సంవత్సరాలు కులము గూడేటి కాపు,రవీంద్రనాథ్ ఠాగూర్ కాలనీ జగిత్యాల కు చెందిన రాయికల్లోని తమ బంధువుల పెండ్లికి వెళ్లి తన ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఈరోజు మధ్యాహ్నం సుమారు 02:00 గంటల సమయంలో తన స్కూటీ పైన ఒక్కతే నడుపుకుంటూ వస్తూ ఉండగా చెలి గల్ గ్రామంలోని మెయిన్ రోడ్డు ఎక్కుతున్న క్రమంలో కోరుట్ల వైపు నుండి జగిత్యాల వైపు వస్తున్న లారీ నెంబర్ AP 07 TU 2819 డ్రైవరు నిర్లక్ష్యంగా నడిపి స్కూటీని వెనుకాల నుండి గుద్దడంతో అట్టి లారీ టైర్ల కింద పడి నడుము పైభాగం నుండి లారీ వెళ్లడంతో, జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో కొమ్ముల వజ్ర మరణించినది అనీ మృతురాలి తమ్ముడు కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ముల బుచ్చిరెడ్డి తండ్రి పేరు చిన్న నారాయణ అను అతని ఫిర్యాది మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ అగ్ర నేతలతో పాటు ఇండియా కూటమి ఎంపీల అక్రమ అరెస్ట్ ను ఖండించిన కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా బెజవాడ శ్రీకాంత్

(తెలంగాణ పత్రిక )ఆగస్టు 11



పార్లమెంటు నుండి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,మల్లికార్జున్ ఖర్గే లతో పాటుగా ఇండియా కూటమి ఎంపీలు అక్రమ అరెస్టును తీవ్రంగా కూసుమంచి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ ఖండించారు.ఓట్ల అవకతవకలపై విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారని ఆయన తెలిపారు.ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ మొన్న లోక్ సభ లో ప్రశ్నించినప్పటికి అధికార పార్టీ సభ్యులు సమాధానం చెప్పలేదని ఆయన విమర్శించారు.ఈరోజు ఇండియా కూటమి ఎంపీల తో కలిసి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,మల్లికార్జున్ ఖర్గే ఈసీ కార్యాలయానికి వెళ్తుండగా కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ వారిని అక్రమంగా అరెస్ట్ చేయించిందని ఆయన మండిపడ్డారు.రాహుల్ గాంధీ కి దేశ ప్రజలు అండగా ఉన్నారని ఆయన తెలిపారు. అరెస్ట్ లతో బీజేపీ పతనం మొదలయిందని ఆయన అన్నారు.

## ట్రంప్ ఒత్తిడికి తలోగ్గి రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ

గుండాల ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఎస్ కె ఎం పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను ఆనందిస్తూ నల్ల చట్టాలను రద్దు చేసినట్టు నటిస్తూ వెనక నుండి పెనుబారాన్ని మోపే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. ట్రంప్ వేస్తున్న మద్దతిస్తూ ఆ పన్నుల ద్వారా రైతులకు శనివారం పడుతున్న మోడీ ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందుకు ఈనెల 13వ తారీఖున జిల్లా కమిటీల పిలుపుల మేరకు. ప్రతి మండల కేంద్రంలో అఖిలపక్షం ఆ పార్టీల అనుబంధం సంఘాల కార్యకర్తలతో నిరసన కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు. అఖిలపక్ష నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. రైతు పక్షాన జరిగే ఈ కార్యక్రమానికి రైతాంగం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి నరేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, సిపిఐ సహాయ కార్యదర్శి గడ్డం శ్రీను, న్యూ డెమోక్రసీ నాయకులు వై వెంకన్న, మానాల ఉపేందర్, ఈసం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, మాస్ లైన్ నాయకులు తెల్లం రాజు, పునెం ఎం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ క్రీడల్లో మెరిసిన వనపర్తి జిల్లా పోలీసు ఆణిముత్యం





-వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్'లో బంగారు పథకాలు సాధించిన హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు

-ప్రతిభ ఉన్న క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహిస్తాము జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

తెలంగాణ పత్రిక వనపర్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11:

అంతర్జాతీయ స్థాయి క్రీడలలో జులై నెలలో అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ మీట్'లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి జిల్లా చెందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు ARHC-2077 రెండు బంగారు పతకాలను సాధించాడు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ కృష్ణారావుకు పూలమాల శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడాలలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సహిస్తూన్నామని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుకృష్ణారావు అమెరికాలో గోల్డ్ మెడల్ సాధించాడు. వివరాల్లోకి వెళితే జిల్లా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్'గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ పోలీసు వాటర్ స్పోర్ట్స్ విభాగానికి కోచ్'గా ఉన్నాడు. అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్పోర్ట్స్ విభాగం తరుపున ఇండోర్ రోయింగ్ గేమ్ 50 సంవత్సరాల విభాగంలో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ ఆటలో 80 దేశాల నుంచి 8500 మంది పాల్గొనగా పసుపుల కృష్ణారావు గోల్డ్మెడల్ సాధించాడు. బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని విజయాలు సాధించి, దేశానికి, రాష్ట్రానికి, వనపర్తి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,డిసిఆర్బీ ఎస్సై, తిరుపతి రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ ఎమ్మార్వో ఆశాజ్యోతి

-రాయికోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిఖిల

తెలంగాణ పత్రిక ఆగస్టు11





జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సింగీతం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ మోడల్ స్కూల్ పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు 1-19 సంవత్సరాలున్న పిల్లలందరికీ ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ నిఖిల మాట్లాడుతూ..సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, పోవడం లాంటి సమస్యలు అనేకం తలుస్తుతాయన్నారు ఈ సమస్యల నివారణ కోసం. పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా సుప్రవేజర్ వేసుకోవడం మంచిదన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆశాజ్యోతి ఎంపీడీవో షరీఫ్ వివిధ పాఠశాల ప్రిన్సిపాల్ సూపర్వైజర్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ నాయకులు సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్, సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫీక్ మియా వీరేశం అనిల్ పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు,డాక్టర్ జకీయొద్దీన్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు,అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల 13 ,14న ఖమ్మం లో జరిగే యాదవుల రేజంగ్ లా రజ కలశ యాత్రను జయప్రదం చేయండి

-అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మల్లిబాబు యాదవ్ , వెంకట నరసయ్య , సింహాద్రి యాదవ్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం జిల్లాలో ఈనెల 13 , 14న అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో చేపట్టనున్న యాదవ రేజంగ్ లా రాజ్ కలశ యాత్రను రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పాల్గొని ఈ యాత్రను జయప్రదం చేయవలసిందిగా జిల్లా యాదవుల ను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ సోమవారం నాడు ఖమ్మం స్థానిక కృష్ణ ఫంక్షన్ హాల్ లో యాదవ రేజింగ్ లా కలశ యాత్ర ను గురించి చర్చించడానికి యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది . వక్తలు మాట్లాడుతూ 1962 భారత్ చైనా యుద్ధంలో అమరవీరులైన అహిర్ ( యాదవ ) రెజిమెంట్ కు సంబంధించిన 114 మంది యాదవ వీరుల ప్రాణ త్యాగాలను ఈ దేశం నిర్లక్ష్యం చేసి మరిచిపోయిందని , ఎంతో దేశభక్తితో చైనా ను మన భారతదేశంలోని భూభాగాన్ని ఆక్రమించకుండా అడ్డుకున్న యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు . యాదవ వీరుల స్మృత్యర్థం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా యాదవ రెజింగ్ లా కలశ యాత్ర ను చేపట్టడం జరిగిందని , దానిలో భాగంగా మన ఖమ్మం జిల్లాకు ఈనెల13న చేరుకుంటుందని , 14వ తేదీ గురువారం నాడు ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ , మయూరి సెంటర్ నుండి మహబూబాబాద్ వరకు జిల్లాలో యాత్ర కొనసాగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మొరిమేకల కోటయ్య, పొదిల సతీష్ , బమ్మిడి శ్రీనివాస్ , సత్తి వెంకన్న , బొల్లి కొమరయ్య , మొరిమేకల అమరయ్య , చెవుల ఖాదర్ బాబా , తుప్పాతి రవికుమార్ , తెల్లబోయిన రమణ , వాకధాని కోటేశ్వరరావు , తొడేటి లింగరాజు , మేడుదుల మల్లేష్ , పొదిల భూపతి , పొదిల తిరుపతిరావు , ప్రవీణ్ తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు .

## వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలి

-తాటిపాముల వెంకట్రాములు.

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 తెలంగాణ పత్రిక.



కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలతో వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమాలు నిర్వహించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అరిజిన్ హోటల్ సమావేశ మందిరంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమితి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ 11 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు గ్రామీణ పేదలకు చేసిందేమీ లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశసంపదనుదోచిపెడుతున్నదన్నారు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12, 000 ఇస్తామన్న పథకాన్ని హామీని వెంటనే అమలు పరచాలన్నారు. ఎన్నికల హామీలను అమలు పరచకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు. కాంతయ్య ప్రసంగిస్తూ డిమాండ్స్ సాధనకై సెప్టెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాల న్నారు. మోతె లింగారెడ్డి తాటి వెంకటేశ్వర్లు బుద్ధులజంగయ్య సృజన్ కుమార్, యేసయ్య, బాబు ఎస్ లక్ష్మయ్య బల్గురి నరసింహ, పాండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట సరస్సు లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 11, తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కోకపేట సరస్సులో సోమవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని ధ్రువంష్ సంస్థ,జెమిని ఫ్రీడమ్ ఆయిల్ భాగస్వామ్యంతో నిర్వహించబడింది. నార్సింగిలోని కొత్త చెరువు, కోకాపేట సరస్సు పునరుద్ధరణ కోసం హెచ్ఎండిఏ తో ధ్రువంష్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సరస్సు పునరుద్ధరణ పనులలో భాగంగా జంగిల్ క్లియరెన్స్, పాక్షికంగా పూడికతీత పనులు, మొక్కలు నాటడం, సోలార్ కెమెరాలు, గేట్లు, సెక్యూరిటీ గార్డు కంటైనర్లు, ఫ్లోటింగ్ ఎరేటర్లు, ఫ్లోటింగ్ ట్రీట్మెంట్ వెట్ల్యాండ్స్ వంటివి ఏర్పాటు చేశారు. ధ్రువంష్ సంస్థ నీటిపారుదల శాఖ నుండి సలహాలు తీసుకుంటూ, హెచ్ఎండిఏ లేక్ ప్రొటెక్షన్ కమిటీ పర్యవేక్షణలో ఈ పనులను చేపడుతోంది. కార్యక్రమంలో పాల్గొని, మొక్కలు నాటే కార్యక్రమంలో పాలుపంచుకుని, సరస్సు పునరుద్ధరణకు సలహాలు, మార్గదర్శకత్వం అందించాలని ప్రకాష్ గౌడ్ కోరారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ గండిపేట్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్ ,ఎక్స్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ ముంగి జైపాల్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు,ధ్రువ సమస్త ఫ్రీడమ్ ఆయిల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట సహకార సంఘంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలి

**-గన్నేరం నర్సయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**

ఇల్లంతకుంట ఆగస్టు 11 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని సహకార సంఘంలో జరుగుతున్న అక్రమాలు జరుగుతున్నాయని సోమవారం గన్నేరం నర్సయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విలేకరులు సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా సహకార సంఘంలో అక్రమాలు జరుగుతున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదని గత కొన్ని సంవత్సరాలుగా సహకార సంఘం ఆధ్వర్యంలో వద్ద కొనుగోలు సెంటర్లో అక్రమాలు జరుగుతున్నాయని వాటిపై పూర్తి విచారణ చేసి దోషులను శిక్షించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన సహకార అధికారులు ఎలాంటి విచారణ జరగకుండా కాలయాపన చేస్తూ గడిపేస్తున్నారని ఆయన అన్నారు. గత రెండు మాసాల క్రితం సహకార సంఘం కొనుగోలు వచ్చిన కమిషన్ మరియు గన్ని బ్యాగుల సమాచారం పై జిల్లా పౌరసరఫరా శాఖ అధికారికి సమాచార హక్కు చట్టం



ద్వారా దరఖాస్తు చేయగా వారు ఇచ్చిన సమాచారాన్ని చూస్తే గత మూడు సంవత్సరాల కాలంలో సుమారు 80 లక్షల పైచిలుకు రూపాయల గన్ని బ్యాగ్ షార్ట్ ఏజ్ చూపిస్తూ లక్షలాది రూపాయలు మాయం చేశారని ఆయన అన్నారు. ప్రతి సెంటర్లో సుమారు ముగ్గురు నుండి ఐదుగురు సిబ్బంది పని చేస్తారని ఆ పని చేసే తాత్కాలిక ఉద్యోగులు వద్ద కొనుగోలు సెంటర్లో ఏదైనా గన్ని గాని బ్యాగులు కానీ టల్ఫిన్ కవర్లు కానీ కాంట బాట్లు కానీ దొంగిలించబడితే వారి జీవితం నుండి రికవరీ చేసిన తర్వాతనే మిగతా వారి జీతాలు ఇవ్వడం జరుగుతుందని. మరి ఇంత పకడ్బందీగా పనిచేసే సిబ్బంది ఉన్నప్పుడు ఇన్ని లక్షల విలువ చేసే గన్ని బస్తాలు ఎలా మాయమయ్యాయని. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి దోషులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక గన్ని బ్యాగు లెక్క చూసుకుంటే నే లక్షలాది రూపాయలు మాయమయ్యాయని ఇంకా మిగతా ఫెర్టిలైజర్ గానీ సిబ్బంది వేతనాలు కానీ కొనుగోలు సెంటర్లో ఇంకా ఎన్ని గోల్ మాల్ జరిగాయో చెప్పనవసరం లేదని ఆయన అన్నారు. గత ఏడు సీజన్లకు సంబంధించి సమాచారం మాత్రమే వచ్చిందని మిగతా సమాచారం ఆ%శీ%డర్ ప్రాసెస్ లో ఉందని అధికారులు చెప్పడం జరిగిందని పూర్తి సమాచారం వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్ మరియు సహకార రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఇప్పటికైనా సహకార జిల్లా అధికారులు స్పందించి ఇల్లంతకుంట సహకార సంఘం లో జరుగుతున్న అక్రమాలపై పూర్తి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో సహకార సంఘం ముందు రైతులతో ధర్నా కార్యక్రమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# మా భూములకు పట్టాలు ఇవండీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**-పోడు భూముల రైతులపై ఫారెస్ట్ అధికారులు పెట్టిన కేసులు ఉపసంహరించకపోతే ఉద్యమం తప్పదు**

**-తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యానాయక్**

తెలంగాణ పత్రిక ఆగస్టు 11:

వనపర్తి జిల్లా పాన్ గల్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ సాగు చేస్తున్న భూములను పట్టా ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు పెట్టిన కేసును ఎత్తివేయాలని కోరుతూ పాన్ గల్ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామ రైతులు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం తరలివచ్చి తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడు భూముల రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు



ధర్నా చేపట్టారు ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి బాల్యానాయక్ మాట్లాడుతూ తరతరాల నుండి గిరిజన రైతులు సర్వేనెంబర్ 34 లో 12 ఎకరాల భూమి 80 సంవత్సరాల నుండి గిరిజనులు సాగు చేస్తున్నారు ఆ భూమి పైన 25 కుటుంబాలు ఆధారపడి ఉంది ఆ భూమిలో బోర్లు విద్యుత్ కనెక్షన్ ప్రభుత్వం నుండి అనుమతితో చేశారు. ఆ భూమిలో వచ్చే పంటపై గిరిజల్లు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఆ పంటలపై ప్రభుత్వం పంట రుణాలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. గత వారం రోజుల కిందట గిరిజల్లు తమ భూమిలో సాగు చేయడానికి వెళుతుండగా ఫారెస్ట్ అధికారులు మా చెట్లను తొలగించారని పేరుతో ఫారెస్ట్ యాక్టివ్ కింద కేసులు పెట్టి గిరిజనులకు భయాందోళన గురిచేస్తున్నారు గిరిజనుల పైన పెట్టిన కేసును తీసివేయాలని సాగు చేస్తున్న భూములకు పట్టా ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం వనపర్తి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యానాయక్, కిష్టాపూర్ గిరిజన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ కి రాజకీయ పార్టీలు సహకరించాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 11 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి వీణగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా సవరణలు, క్లైములు, అభ్యంతరాల పరిష్కారం మరియు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆ మేరకు ప్రతినెలా గుర్తింపు పొందిన వివిధ పార్టీల



ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాన్ని ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని అన్నారు. ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను తప్పనిసరిగా నియమించాలని, రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలు లో మౌలిక సదుపాయాలు కల్పన, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వాటిపై లిఖితపూర్వకంగా తెలియజేయాలని తద్వారా వాటిని పరిష్కరిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందవచ్చుని, ఇందుకోసం ఇందుకోసం వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని ఆ దిశగా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఎలక్షన్ సెల్ సూపర్డెంట్లు , ముజాహిద్,రంగ ప్రసాద్ ,భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ నోముల రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) అన్నవరపు సత్యనారాయణ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(సిపిఐ) సలిగంటి శ్రీనివాస్, ఆమ్ ఆఫ్ ది పార్టీ (ఆప్) రాంబాబు, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ(బిఆర్ఎస్) ఎస్. అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

**-ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి**

**-ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 11 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. ఈ నెల 15,16 మరియు 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు. ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని




ప్రజలకు పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు. ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు. ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్, నవభారత్, ఐ టి సి, బి టి పి ఎస్ మరియు ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో,గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# పిల్లలను రక్తహీనత నుండి కాపాడండి

**-కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అజిత కుమారి**




కూసుమంచి, ఆగస్టు 11తెలంగాణ పత్రిక న్యూస్ )

కూసుమంచి మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో, పిల్లలకు ఆల్బెండేజర్ టాబ్లెట్లను కూసుమంచి మెడికల్ ఆఫీసర్ సాయికుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో 300 మంది పిల్లలకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గట్టుసింగారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అజిత కుమారి మాట్లాడుతూ, కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల బాల, బాలికల్లో పోషకాహార లోపం రక్తహీనత పెరుగుదల తగ్గుతుందని, అందుకే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండేజర్ టాబ్లెట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఏఎన్ఎం సరిత, వైద్య సిబ్బంది ,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాలకొండపల్లి ఆలయాల్లో చోరీ

**-రూ. 6 వేల నగదు అపహరణ**

గంగాధర ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మండలంలోని న్యాలకొండపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. తాళాలు, హుండీలు పగులగొట్టి సుమారు రూ. 6,000 నగదును అపహరించారనీ ఆలయ ఇన్‌చార్జి మేడిచెల్మల రాజు (38), పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు గంగాధర పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# నిజమైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్**

కామారెడ్డి ,ఆగస్టు 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ లలో పంపిణీలు అనర్హులకు ఇల్లు కేటాయించారని అన్నారు ప్రధానంగా బిక్నూర్ మండల కేంద్రంలో జరిగిన ఇండ్ల పంపిణీలో అనర్హులుఉన్నారని అధికారులు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ అర్హులకు కేటాయించకుండా అనర్హులకు ఇల్లు కేటాయించారని ఈరోజు జిల్లా కలెక్టర్ కి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు స్పందించిన కలెక్టర్ హౌసింగ్ జిల్లా అధికారిని వెంటనే రీ ఎంక్వయిరీ చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఏ విధంగా జరిగిందో వివరాలు ఇవ్వాలని ఆదేశించారు బిక్నూర్ గ్రామస్తులు అంత ఇండ్లలో ఉంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇళ్ల స్థలాల కోసం ఆందోళన పోరాటాలు కొనసాగించాలని అర్హులకు ఇవ్వకుండా ఇండ్లున్నవారికి ఉద్యోగులకు కేటాయించడం సరైంది కాదన్నారు ప్రస్తుత కామారెడ్డి ఎమ్మెల్యే సైతం అభ్యంతరం తెలిపినట్టు ఆయన గుర్తు చేశారు అర్హులైన పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు. నాయకులు రహిమ హైమ ధి ది ది బేగం పుష్ప లక్ష్మి మంజుల భాష లక్ష్మి నజియా తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఐబి లో మాలల సంస్మరణ సభ

**-పాల్గొన్న ఉద్యోగుల సంఘం నాయకులు బక్కన్న**

**-జిల్లా మాల ఉద్యోగుల అధ్యక్షుడు మల్లేశం**

తెలంగాణ పత్రిక ఆగస్టు 11



మాలల అమరవీరు సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. జిల్లా అదక్షులు అందల మల్లెశం, ఈ సంస్మరణ సభలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బక్కన్న, మాట్లాడుతు గత ప్రభుత్వంలో, తెలుగుదేశం పార్టీ హాయంలో చంద్రబాబునాయుడు, కుట్ర పన్ని కొందర మాలల సాదింపులలూ, బపిపించడం జరిగిందన్నారు. జిల్లా అద్యయులు మల్లేశం మాట్లాడుమా పీవీ రావు ఆశయాలను, కొనసాగించాలని ఆయన సేవలు జాతికి చిరస్మరణీయ. అన్నారు. గత ప్రభుత్వంలో కూడా మాలలకు అన్యాయం జరిగిందని ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసిందని, న్యాయం జరిగే వరకు మాలలు మాల ఉద్యోగ సంఘ నాయకులు, న్యాయం జరిగే వరకు పోరాడుతామని, మాల మహానాడు జిల్లా, అధ్యక్షుడు మల్లేశం తెలిపారు. మాలలకు న్యాయం, జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని కొనియడారు. విద్యా వైద్య, ఉద్యోగ రంగాలలు మాకాలలకు ఉరని అబ్బాయం జరుగుతుందని ఏదేమైనా మాలలకు సరైన క్రయం జరుగుగుపానే గత ప్రభుత్రాలకు పట్టిన గతే పడుతుందని ప్రభుత్వనికి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, బేగరి పురుషోత్తం, రమేష్, సాగర్, సదానందం, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## 'రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి"

**-వ్యవసాయ అధికారి ప్రజాపతి**

ఎల్లారెడ్డి, ఆగస్టు11(తెలంగాణ పత్రిక):

కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని వ్యవసాయ అధికారి ప్రజాపతి పేర్కొన్నారు.సోమవారం సదాశివనగర్ వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.....జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ వచ్చిన రైతులు రైతు బీమాకు చివరి తేదీ ఆగస్టు 13లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.రైతు బీమాకు 18-59 ఏండ్ల వయసు గల రైతులు అర్హులని తెలిపారు.రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన పత్రాలు దరఖాస్తు ఫారం,రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు జిరాక్స్ మీ క్లస్టర్ ఏఈఓలకు అందజేయాలన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ సూచించారు.

## మహిళా సమైక్యలు అక్రమాలపై విచారణకు సిపిఎం విజ్ఞప్తి



సంగారెడ్డి ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..

సంగారెడ్డి జిల్లా మహిళా సమస్యలు జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఏమో అంతోనికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం నేతృత్వంలో వినతిపత్రం సమర్పించారు. మహిళా సమాఖ్య అక్రమాలకు నిలయంగా మారిందని, అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం మూలంగా మహిళా సమాఖ్య అనే పేరుతో అనేక అక్రమాలు జరుగుతున్నాయని అవన్నీ సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ప్రభుత్వాన్ని కోరడమైనది. దీనికి సంబంధించిన విధి విధానాలు నిర్వహించి మాకు సమగ్ర విచారణపై తెలియజేస్తాయి, కావున అధికారులు అందరూ పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తే అవినీతి బయటపడుతుందని మాణిక్యం తెలిపారు.

## నాటిన ప్రతి ఒక చెట్టు బ్రతకాలి

**-బీట్ ఆఫీసర్ ధనలక్ష్మి-**

తెలంగాణ పత్రిక/ కొల్చారం/



మండలం లోని వెంకటాపూర్ ఫారెస్ట్ లో వర్షాలు లేక ముందుగా డంప్ చేసుకున్న చెట్లకు మూడు నాలుగు రోజులు నీళ్లు పోసి కుప్పలుగా ఉంచిన చెట్లను వర్షాలు పడడంతో చెట్లను వెంకటాపూర్ బీట్ ఆఫీసర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో చెట్లను నాటించారు అనంతరం బీట్ ఆఫీసర్ ధనలక్ష్మి మాట్లాడుతూ నాటిన ప్రతి ఒక్క చెట్టు బతకాలని ప్రతి చెట్టును సంరక్షించాలని తెలిపారు చెట్లు నాటిన ప్రతి ఒక్క కవరు కుప్పలుగా చేసి కాల్చాలని తెలిపారు చెట్ల వలన పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ చెట్లను నాటిన ప్లాంటేషన్ లో గొర్రెలు కానీ మేకలు కానీ గేదెలను తీసుకువెళ్లద్దని అన్నారు.

## భవిత సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

తుర్కపల్లి ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో భవిత సెంటర్ భవన నిర్మాణానికి మండల విద్యాధికారి మాలతి శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు జే అరుణ,ఇంజనీర్ అమరేందర్ రెడ్డి , భవిత ఉపాధ్యాయురాలు సరళ , మీనా , రమేష్ , కంప్యూటర్ ఆపరేటర్ డీ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ రాజేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

కామారెడ్డి ,ఆగస్టు 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



శ్రావణ సోమవారం సందర్భంగా కామారెడ్డి జిల్లా బీబీపేట ఆర్యవైశ్య సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా మెదక్ జిల్లా లో గల పుణ్యక్షేత్రం చౌదర్పల్లిలో శ్రీ దుబ్బరాయేశ్వర స్వామి గారికి విశేష అభిషేకాలు చేయడం జరిగింది, తదుపరి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘంవాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## బతికి ఉన్నప్పుడే మాట్లాడు కుందాం,తర్వాత అవకాశం రాదు(రవీంద్రనాథ్ ఠాగూర్)

**-లెక్చరర్ ఉమాశేషారావు**

కామారెడ్డి,ఆగస్టు11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




రవీంద్ర ని సాహిత్యంలో మానవతా విలువలు ఎంత స్పష్టమవుతాయో మనకు ఈ కింది విషయాన్ని చదివితే అవగతం అవుతుంది.ఈ రోజుల్లో ఈరోజుల్లో మానవ విలువల క్షీణించి బంధాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి ఈ క్రమంలో రవీంద్రనాథ్ ఠాగూర్ తన కవిత లో మనిషి ఉన్నప్పుడే బంధాలను పెంచుకోండి ఆత్మీయంగా మెలగండి అంటూ చనిపోయిన తర్వాత వినడానికి ఎవరూ ఉండరు అని చాలా భావాత్మకంగా వివరించాడు. నీప్రేమను ఇపుడే వ్యక్తం చెయ్ మళ్ళీ సమయం రాదునేనిక లేనని తెలిశాక విషాదాశ్రు లను వర్షి స్తాయి నీ కళ్ళు.కానీ నేస్తం అది నా కంట పడదు.ఆ విలాపమేదో ఇపుడే నా సమక్షంలోనే కానిస్తే పోలా. నీవు పంపించే పుష్పగు చ్ఛా లను నా పార్థివదేహం ఎలా చూడ గలదు? అందుకే. అవే వో ఇప్పుడే పంప రాదా నా గురించి నాలుగు మంచి మాటలు పలుకుతావ్, కానీ అవి నా చెవిన పడవుఅందుకే ఆ మెచ్చేదేదో ఇపుడే మెచ్చుకో నేనంటూ మిగలని నాడు నా తప్పులు క్షమిస్తావు నువ్వు, కానీ నాకా సంగతి తెలీదు. అదేదో ఇపుడే క్షమించేస్తే పోలానన్ను కోల్పోయిన లోటు నీకు కష్టంగా తోస్తుంది కానీ అదినాకెలాతెలుస్తుంది.అందుకని ఇప్పుడే కలిసి కూర్చుం దాం కాసేపైనా ,నాతో మరింత సమయం గడిపి ఉండాల్సిం దని నీకనిపిస్తుందిఅదే దో ఇప్పుడేగడపరాదూసానుభూతి తెలపడానికి నా ఇంటి వైపు అడుగులు వేస్తావ్, నా మరణ వార్త విన్నాక,సంవత్సరాలుగా మనంఏంమాట్లాడుకున్నామని ఇప్పుడే నావైపు చూడు, నా తో మాట్లాడు, బదులు పలుకు వస్తుంది.ఇది రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన అద్భుతమైన కవిత అందుకే బ్రతికుండగానే ఆప్యాయంగాపలకరించుకొందాం. కష్ట సుఖాలు పంచుకొం దాం. ఈ రోజు కలిసిన ,మాట్లా డిన వ్యక్తి మళ్ళీ కలుస్తాడో లేదో, మాట్లాడతాడో లేదో అన్న భయానక పరిస్థితిని సృష్టిస్తున్నాయ్ నేటి పరిస్థితులు., వృద్ధులైన తల్లిదండ్రు లు పిల్లలతో తోటి వారితో బంధుమిత్రులతో కలిసి మెలిసి ఉందాం.

## నులిపురుగుల వల్ల పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభావం

**-మొగుళ్ళపల్లి తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి, ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 11 (తెలంగాణ పత్రిక):




నులి పురుగుల వల్ల పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ప్రభావం విద్యార్థులపై పడుతుందని మొగుళ్లపల్లి తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డి, ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్ లు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నులి పురుగుల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం 1నుండి19 సంవత్సరాల లోపు గల పిల్లలు, విద్యార్థుల పేగులలో ఉన్న నులి పురుగులను నివారించడానికి మన తెలంగాణ ప్రభుత్వము ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రలను వారు విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థినీ, విద్యార్థులందరూ ఆల్బెండజోలు మాత్రలు వేసుకోవడం వలన వారి పేగులలో ఉన్న నులి పురుగులను నివారించవచ్చన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం వలన విద్యార్థులలో రక్తహీనతను తగ్గిస్తుందని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. విద్యార్థుల కడుపులో నులి పురుగులు ఉండడం వలన వాళ్ళు తీసుకున్న ఆహారము నులి పురుగులు తినడం వలన విద్యార్థులు మానసికంగా, శారీరకంగా, ఎదుగుదల తగ్గిపోతుందన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు వేసుకున్న తర్వాత నులి పురుగుల నివారణ జరిగిన తర్వాత విద్యార్థులు ఆరోగ్యంగా, దృఢంగా, మానసిక అభివృద్ధి చెంది వాళ్ళ ఉపాధ్యాయులు చెప్పే పాటలను శ్రద్ధగా విని మంచిగా చదువుకోగలుగుతారన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాలలోని విద్యార్థులందరికీ ఆల్బెండజోలు మాత్రలు తప్పనిసరిగా మిగించవలసిన బాధ్యత వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయ పాల్ రెడ్డి, మండల వైద్యాధికారిణి మరియు వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రతకు షీ టీమ్ అండగా ఉంటుంది, ఎస్ఐ రాజశేఖర్

**-ఉన్నతాధికారులఆదేశాల మేరకు**

మందమర్రి టౌన్ ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)



మందమర్రి పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో,షీ టీమ్, ఆవశ్యకతపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ మరియు మంచిర్యాల షీ టీం ఎస్ఐ ఉష ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంచిర్యాల షీ టీం ఎస్ఐ ఉష మాట్లాడుతూ, మహిళలు, యువతులు, మరియు విద్యార్థినులను వేధింపుల నుండి రక్షించేందుకే షీ టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్టాపులు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో ఉంటూ ఆకతాయిల ఆగడాలను అరికట్టడమే షీ టీమ్స్ ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా, వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ వాట్సాప్ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో చదువుపై దృష్టి సారించాలని, వారి రక్షణ బాధ్యతను పోలీసులు తీసుకుంటారని అన్నారు. ఆపద సమయంలో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని, షీ టీమ్ సేవలను సద్వినియోగం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మందమర్రి పోలీస్ సిబ్బంది, మరియు విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లాభాల ప్రకటనపై గుర్తింపు సంఘం యాజమాన్యం మౌనమెందుకు

**-ప్రతిపక్షంగా విమర్శించడం కాదు, మీ బాధ్యతను గుర్తు చేస్తున్నాం**

మందమర్రిటౌన్ ఆగస్టు 11 (తెలంగాణ పత్రిక)




రామకృష్ణాపూర్ లోని యూనియన్ ఆఫీస్ లో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో, మందమర్రి, ఏరియా ముఖ్య కార్యకర్తలకు సేఫ్టీ తో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్ స్వామి, అల్లి.రాజేందర్ లు మాట్లాడుతూ ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉండే యాజమాన్య వైఖరి సరికాదని గుర్తింపు సంఘం ఈ విషయంలో మిన్నకుండడం సరైనది కాదని వెంటనే లాభాలు కార్మికులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.తాము గతంలో జూలైలో ఇప్పిచ్చామని గొప్పలు చెప్పే నేటి నాయకులు ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉన్న యాజమాన్యాంపై ఒత్తిడి తేకుండా మిన్నకుండడం వెనక ఆంతర్యమేమిటో చెప్పాలని, గత సంవత్సరం లాభాలు ప్రకటించిన తీరుపై కార్మికులు గుర్రుగా ఉన్నారని, ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, క్రింది స్థాయి గెలిచిన సంఘం నాయకులు కార్మికులకు ఏమి చెప్పాలో తెలియక సతమవుతున్నారన్న సంగతి తెలుసుకోవాలన్నారు. ఇటీవల గుర్తింపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కలిసి స్ట్రక్చర్ సమావేశాలపై సర్కులర్లు ఇవ్వమని అడిగామంటున్నారే తప్ప లాభాలపై ప్రకటన చేయక పోవడం సరికాదన్నారు. ప్రతిపక్షాలుగా సేఫ్టీ కమిటీలపై ప్రశ్నిస్తే యువతకు ప్రాధాన్యం ఇవ్వద్దంటున్నారంటూ తప్పుడు మాటలు మాట్లాడే నాయకులు స్ట్రక్చర్ సమావేశాల్లో ఎందుకు యువతకు ప్రాధాన్యత కల్పించలేకపోయారో చెప్పాలని, సేఫ్టీ కమిటీలలో అనుభవజ్ఞులు ఉన్నప్పుడే వారి అనుభవంతో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యానికి సూచనలు ఇచ్చే అవకాశం ఉన్నదన్న సంగతి తెలుసుకోవాలన్నారు. గతంలో గుడి పేరు మీద చందాలు రికవరీ చేసుకున్న చరిత్ర మీకు ఉన్నదనీ, మమ్మల్ని కార్మికులు స్వచ్ఛంగా ఆదరిస్తారని, ఏరియాలో సిఐటియు ఎదుగుదలను ఓర్వలేక చేసే నాయకులు తమ వెనుక ఏమి మాట్లాడుకుంటున్నారో తెలుసుకోవాలని ఇతవు పలికారు. ప్రతిపక్షాలుగా మీరు ఇచ్చిన ఎన్నికల హామీలను ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూనే మీపై ఒత్తిడి తెస్తామని అందులో భాగంగానే ఇటీవల కమిటీల పై ఒత్తిడి చేస్తే తప్పని పరిస్థితుల్లో యాజమాన్యాన్ని మీరు అడిగిన సంగతి గుర్తుంచుకోవాలని, సంవత్సరంన్నర గడిచిన ఇప్పటికి మేనిఫెస్టో హామీలు అమలు చేయలేక పోతున్నారన్నారు. స్వయానా మీ అధ్యక్షులు బాట బూట్లు విషయం మాటలకే పరిమితమైంది తప్ప ఇప్పటివరకు వేరే కంపెనీ బూట్లు ఇస్తున్న పట్టించుకోవడంలేదని, నాణ్యమైన రక్షణ పరికరాలు కావాలని అడుగుతున్నామని ఇంకెంతకాలం గడుపుతారని అన్నారు. బూర్జువ యూనియన్ల వలె కాకుండా వామపక్ష యూనియన్ గా కార్మిక సమస్యలపై నిక్కచ్చిగా యాజమాన్యంతో పోరాడాలని ఓడిన సంఘాలను విమర్శించడం కాదన్న సంగతి గుర్తు ఎరగాలని, కార్మికుల్లో మీ ప్రభావం తగ్గుతున్నదని, తోటి సోదర సంఘంగా మీ బాధ్యతను ఎల్లవేళలా గుర్తు చేస్తూ మీ చేత పనిచేయడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ.ఐలయ్య, అలవాల.సంజీవ్, వివిధగనుల ముఖ్య నాయకులు జడల.ప్రవీణ్, ఆగిడి.రాజ్ కుమార్, నాగవెల్లి.శ్రీధర్, ధనిశెట్టి.సురేష్, బద్రి.ఆదర్శ్, లింగాల.రమేష్, మాహమ్మద్.తాజుద్దీన్, నాగరాజు లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో యూరియా దొరకక అవస్థలు పడుతున్న రైతులు

**-బిజెపి ఎస్సీ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శులు ముక్క అనిల్, బొల్లు సందీప్**

నంగునూరు ఆగస్టు 11(తెలంగాణ పత్రిక)



ఇందిరమ్మ రాజ్యంలో రైతులు యూరియా దొరకక అవస్థలు పడతున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్కా అనిల్, ఓబీసీ జిల్లా కార్యదర్శి బొల్లు సందీప్ అన్నారు. నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామంలో వారు విలేకరుల సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులను అవస్థలకు గురి చేస్తోందని విమర్శించారు. యూరియా కోసం లైన్ లో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రజాపాలన అందిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రమేశ్, నాగరాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమార్ధం -కార్యసాధనే లక్ష్యం..

-అంకిత భావానికి నిలువెత్తు రూపం..
-ప్రజల శక్తిగా..అందరివాడిలా..ఆపద్బాంధవుడిలా పేరు ప్రఖ్యాతులు
-అతడే చదువు అన్నారెడ్డి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 11 (తెలంగాణ పత్రిక ):

ప్రజా సేవే పరమార్ధంగా..కార్యసాధనే తన లక్ష్యంగా..అంకితభావానికి నిలువెత్తు రూపంగా..ప్రజల శక్తిగా..అందరివాడిలా..ఆపద్బాంధవుడిలా పేరు ప్రఖ్యాతులు గడించిన సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు, ముల్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి. ఆయన చేసిన సేవలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నేతగా..సిరికొండ మధుసూదనాచారి, నాగుర్ల వెంకటేశ్వర్ రావు ( నవత వెంకన్న ) లకు ముఖ్య అనుచరుడిగా..తెలంగాణ జేఏసీ కమిటీ మండల అధ్యక్షుడిగా కొనసాగి తెలంగాణ ఉద్యమాన్ని విజయ పదంలో నడిపించేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిది. ఇక గ్రామానికి పెద్ద దిక్కుగా ఉంటూ..ఎవ్వరికీ ఏ ఆపదొచ్చినా..తానున్నానంటూ..తనను సంప్రదిస్తే..ఆ ఆపదను అరక్షణంలో తీర్చే గొప్ప మనసున్న నాయకుడు అతను. గ్రామంలో ఏ సమస్యలు ఉన్న ప్రజలు తనను సంప్రదిస్తే వెంటనే పరిష్కరించే మానవత్వం కలిగిన చదువు అన్నారెడ్డి గ్రామ సర్పంచ్ గా 5 సంవత్సరాలు పనిచేసి గ్రామ రూపులేఖలను మార్చేందుకు..విశేష కృషి చేస్తూ..గ్రామాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాడు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ స్పీకర్..ప్రస్తుత శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారితో ఉన్న స్నేహబంధంతో గ్రామానికి అత్యధిక నిధులను తీసుకువచ్చి..గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే కాకుండా..పేదవారికి ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తూ..గ్రామానికి పెద్దాయనగా పేరు తెచ్చుకున్నాడు. ఆయన సేవలకు మంత్ర ముగ్ధులైన గ్రామ ప్రజలు మళ్ళీ మాకు పెద్దాయనే కావాలి. పెద్దాయనతోనే నిత్యం మా ప్రయాణం అని ముల్కలపల్లి గ్రామ ప్రజలు అంటున్నారంటే ఆయన



గ్రామానికి ఎంత అభివృద్ధి, గ్రామ ప్రజలకు ఎంత మేలు చేశారో అర్థమవుతుంది. గ్రామానికి చేసిన అభివృద్ధితో పాటు..ప్రజలకు చేసిన మంచితనం..ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తం అందించడం లాంటి గొప్ప పనులు చేసే వారి వెనకే ప్రజలు ఉంటారనేది పెద్దాయన చదువు అన్నారెడ్డి నాయకత్వాన్ని చూసి నేర్చుకోవాలి. మిగతా నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోని పనిచేయాలంటున్నారు. మండలంలోని మేధావులు.

# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11:

సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) నూతన జిల్లా కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాధవరావు, బి.రాజు ఆధ్వర్యంలో జర్నలిస్ట్'లు జిల్లా కలెక్టర్'ను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్'ను సన్మానించి, మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందే విధంగా అవగాహన



కల్పించాలని అన్నారు. జర్నలిస్టులు నీతి, నిబద్ధతతో పని చేయాలని ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంపై జిల్లా అధ్యక్షుడు మాధవ రావు కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం ను టిడబ్ల్యూజెయు (ఐజెయు) నాయకులు మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాధవ రావు, బి.రాజు, జిల్లా కోశాధికారి ద్యారపోగు మన్యం, ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు చీర్ల ఆంజనేయులు, నరసింహారాజు, కోశాధికారి అరుణ్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, వనపర్తి టౌన్ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, యూనియన్ జిల్లా నాయకులు నరేష్ గౌడ్, రంగస్వామి, వార్త శీను, వెంకటేష్ గౌడ్, ధనుష్, గోపాలకృష్ణ, దాచ హరీష్ కుమార్, ముంత రవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తికి రేజంగ్ల రాజ్ కలశ యాత్ర...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)..

రేజంగ్ల రాజ్ కలశ యాత్ర కల్వకుర్తికి చేరుకున్న సందర్భంగా నాయకులు కుల సంఘాలు ఘన స్వాగతం పలికాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మహబూబ్నగర్ చౌరస్తాలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో "రేజంగ్ల రాజ్ కలశ యాత్ర" 2025 ఏప్రిల్ 13న బిహార్ రాష్ట్రంలోని సరన్ జిల్లాలో ప్రారంభమైంది. ఈరోజు కల్వకుర్తి చేరుకున్న సందర్భంగా వివిధ కుల సంఘాలు నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు ఈ సందర్భంగా ఈ యాత్ర 1962 భారత-చైనా యుద్ధంలో వీరమరణం పొందిన 114 మంది యాదవ శౌర్యయోధులను స్మరించడమే ప్రధాన ఉద్దేశ్యంగా సాగుతుంది. బిహార్ నుండి ప్రారంభమైన యాత్ర జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, కర్ణాటక రాయచూరు జిల్లా మీదుగా తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లాలోకి ప్రవేశించి అక్కడి నుండి ఆదిలాబాద్ వరకు సాగుతుంది. తరువాత మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లా ద్వారా గుజరాత్,



మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో కొనసాగుతుంది. ఈ కలశ యాత్ర నవంబర్ 18వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ముగియనుంది. అక్కడ దేశ నలుమూలల నుండి వచ్చిన నాయకులతో కలిసి ఆహిర్ రెజిమెంట్ పునఃస్థాపన కోసం డిమాండ్ చేయబడుతుంది. యాత్ర దేశభక్తి, శౌర్య గాథల అభివృద్ధి, యాదవుల మలుపు తిరిగిన చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్ళే మహత్తర కృషిగా0 నిలుస్తుంది. 2025 ఆగస్టు 9 - 19 సింహస్వాసంగా నిలిచిన రెజాంగ్ లా యుద్ధం, భారత సైనిక సాహసాన్ని అక్షరాలా అంకితంగా వర్ణిస్తుంది. 1962 నవంబర్ 18న లడఖ్‌లోని రెజాంగ్ లా వద్ద, 13 కుమావన్ రెజిమెంట్‌లోని చార్లీ కంపెనీకి చెందిన 120 మంది ఆహిర్ జవాన్లు వేలాది మంది చైనా జవాన్లను ధీరంగా ఎదుర్కొన్నారు. హర్యానా రాష్ట్రంలోని అహీర్వాల్



ప్రాంతానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటం యాదవులకు గర్వకారణం. చివరి గుళ్ళు, చివరి శ్వాస వరకు సాగిన పోరాటంలో 114 మంది అహీర్ జవాన్లు అమరులయ్యారు. వారికి అనుగుణంగా మేజర్ శైతాన్ సింగ్ పరమ్ వీర్ చక్రను పొందగా, ఇతర ఆహిర్ జవాన్లు వీర్ చక్రలు, సేనా మెడల్స్ లభించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలు యాదవ్ ప్రధాన కార్యదర్శి బైకని శ్రీనివాసులు యాదవ్ సీనియర్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ వెంకటయ్యయాదవ్ శ్రీనివాస్ యాదవ్ లక్ష్మయ్య యాదవ్ రుక్మియా యాదవ్ పర్వతాలు యాదవ్ లక్ష్మీ నరసయ్య యాదవ్ గోవర్ధన్ యాదవ్ ఏడుకొండలు యాదవ్ పాపన్న యాదవ్ తిరుపతయ్య యాదవ్ రాములు యాదవ్ సత్యం యాదవ్ మరియు యాదవ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నులిపురుగుల వల్ల పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభావం

-తహసిల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో. షరీఫ్
-మెడికల్ ఆఫీసర్ నిఖిల

రాయికోడ్ ప్రతినిధి, ఆగస్ట్, 11(తెలంగాణ పత్రిక):

నులి పురుగుల వల్ల పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ప్రభావం విద్యార్థులపై పడుతుందని రాయికోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ నిఖిల రాయికోడ్ తహసీల్దార్ ఆశాజ్యోతి , ఎంపీడీవో షరీఫ్ అన్నారు. మోడల్ స్కూల్ కస్తూర్బా హాస్టల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నులి పురుగుల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం 1నుండి19 సంవత్సరాల లోపు గల పిల్లలు, విద్యార్థుల పేగులలో ఉన్న నులి పురుగులను నివారించడానికి మన తెలంగాణ ప్రభుత్వము ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రలను వారు విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థినీ, విద్యార్థులందరూ ఆల్బెండజోలు మాత్రలు వేసుకోవడం వలన వారి పేగులలో ఉన్న నులి



పురుగులను నివారించవచ్చన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం వలన విద్యార్థులలో రక్తహీనతను తగ్గిస్తుందని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. విద్యార్థుల కడుపులో నులి పురుగులు ఉండడం వలన వాళ్ళు తీసుకున్న ఆహారము నులి పురుగులు తినడం వలన విద్యార్థులు మానసికంగా, శారీరకంగా, ఎదుగుదల తగ్గిపోతుందన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు వేసుకున్న తర్వాత నులి పురుగుల నివారణ జరిగిన తర్వాత విద్యార్థులు ఆరోగ్యంగా, దృఢంగా, మానసిక అభివృద్ధి చెంది వాళ్ళ ఉపాధ్యాయులు చెప్పే పాటలను



శ్రద్ధగా విని మంచిగా చదువుకోగలుగుతారన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాలలోని విద్యార్థులందరికీ ఆల్బెండజోలు మాత్రలు తప్పనిసరిగా మింగించవలసిన బాధ్యత వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ ఎస్ ఓ దీపిక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండారి కొమురయ్య కుటుంబానికి అండగా లైన్మెన్ రఘు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 11 (తెలంగాణ పత్రిక):



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి కొమురయ్య ఇటీవల మృతి చెందగా..ఆయన కుటుంబానికి లైన్మెన్ రఘు అండగా నిలిచాడు. ఉద్యోగరీత్యా లైన్మెన్ రఘు మొగుళ్ళపల్లి మండలంలో పనిచేశాడు. ప్రస్తుతం ఆయన ఉద్యోగరీత్యా టేకుమట్ల మండలానికి బదిలీ అయ్యాడు. ఉద్యోగం చేసేటప్పుడు తన విధులను చక్కగా నిర్వహిస్తూ..ప్రజలతో మంచి సంబంధాలను ఏర్పరచుకున్నాడు. ఈ క్రమంలో బండారి కొమురయ్య మరణ వార్త తెలియగానే లైన్మెన్ రఘు సోమవారం రోజున మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని కీర్తిశేషులు బండారి కొమురయ్య కుటుంబానికి విచ్చేసి..వారికి ఆర్థిక సహాయం చేసి..భరోసాను ఇచ్చి..బండారి కొమురయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. మృతిచెందిన బండారి కొమురయ్య ఆత్మకు స్వర్గ ప్రాప్తిరస్తు కలగాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు తెలిపారు.

## దోమల వల్లనే అనేక వ్యాదులు

- రాయపోల్ వైద్యాధికారి డా. మహారాజ్.

దుబ్బాక, ఆగస్టు11(తెలంగాణ పత్రిక):



జాతీయ నులిపురుగు, పైలేరియా నివారణలో భాగంగా విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని రాయపోల్ వైద్యాధికారి డా. మహారాజ్, మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం కేజీబీవీ, రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నూలి పురుగు, పైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ , డీఈసీ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని నులి పురుగు పైలేరియా, వ్యాధులు రాకుండా ప్రజలందరూ ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నివారణ తగ్గించాలని, వాటి ద్వారానే వ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. లింఫాటిక్ ఫైలేరియాసిస్ అనే పరాన్నజీవి వలన ఫైలేరియా వ్యాధి వస్తుందని, తొలిదశలో సాధారణంంగా ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించవని సంక్రమిత శరీరభాగాలలో మంట, ఎర్రబడటం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.10 సంవత్సరాల తర్వాతనే పూర్తి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయన్నారు. దోమల ద్వారానే ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. నులి పురుగు నివారణ కోసం డీఈసీ 1 నుంచి 19 సంవత్సరాల వరకు వయసు గల వారికి మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగులు నివారణ నిమిత్తం ఆల్బుండాజోలు మాత్రలు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు మాత్రలు పిల్లలకు మింగించడం జరుగుతుందన్నారు. 2948 మంది 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు వెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. పాఠశాలకు హాజరు కాని పిల్లలకు ఈ నెల 18 న వేసి 100 శాతం లక్ష్యన్ని అదిగ మించాలని ముందుకెళ్లుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్.ఓ సుగంధ లత, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

-మండల విద్యాధికారి బుచ్చా నాయక్

శివంపేట/తెలంగాణ పత్రిక 11



కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు అని మండల విద్యాధికారి బుచ్చనాయక్ అన్నారు. సోమవారం రోజు పెద్ద గొట్టి ముక్కల ఉన్నత పాఠశాలలో అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు గారి ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కె. శ్రీవల్లి 545 మార్కులు 2000 నగదు బహుమతి, జి. పరమేశ్వరి 524 మార్కులు 1500 నగదు బహుమతి, ఎ అక్షయ 516 మార్కులు 1000 నగదు బహుమతి, జి.భానుశ్రీ 508 మార్కులు, 1000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు శాలువాలతో సన్మానం చేశారు. అలాగే తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులకు కూడా ప్రత్యేక సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సుంకరి కృష్ణ గారు విద్యార్థులు సన్మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశ స్థాయిలో గ్రామం పేరు నిలబెట్టాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ గారు, పాఠశాల ఉపాధ్యాయ బృందం,జీఎంఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్ గారు, ఫౌండేషన్ ప్రతినిధులు రవికుమార్ , వంశీ, హరిబాబు , రాజు , దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టుపై నిరసనలు



ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 11:

మండల పరిధిలో సోమవారం మెయిన్ రోడ్డుపై పలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధర్నా చేశారు ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు రాహుల్ ,ప్రియాంక , సంజయ్ రౌత్ పలు సీనియర్ నాయకులు అరెస్టుకు నిరసనగా ఏనుకూరు మండలం కాంగ్రెస్ నాయకులు మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి రెడ్డి, మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, షేక్ గాలిబ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య లాలు, భూక్య చందులాల్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక


## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్,11 (తెలంగాణ పత్రిక):

జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందించి, స్వామి ఆశీర్వచనములు తెలిపారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన న్యాయవాది ఉబ్బన రామకృష్ణ

కల్లూరు ఆగష్టు11(తెలంగాణ పత్రిక):



ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ సధస్సుకు మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కి చెందిన ప్రముఖ న్యాయవాది ఉబ్బన రామకృష్ణ ఎంపికైన్నారు. ఆగష్టు 16 న వియత్నం రాజధాని హనోయ్ లో జరగనున్న సదస్సులో పాల్గొనున్నారు. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో అయన చేసిన సేవలను గుర్తించి అధికారులు అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కల్లూరు పట్టణవాసి అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక కావడంతో పలువురు అభినందించారు.అనంతరం ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు టీఎస్ -3 ఏరియా డి ఆర్ ఎమ్ కె శ్రీనివాసరావు, ఖమ్మం డివిజనల్ మేనేజర్ ఏ సంతోష్ రెడ్డి, టీ ఎమ్ కె నర్సింహారావు రామకృష్ణ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 11:



బాధిత కుటుంబాలకు పరామర్శ, కార్యకర్తలకు భరోసా నేనున్నా అని భరోసా నింపుతూ, కార్యకర్తలకు ఉత్సాహం కలిగిస్తూ, బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రోత్సహిస్తూ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్, దివంగత నేత బానోత్ మదన్ లాల్ సతీమణి బానోత్ మంజులమ్మ సోమవారం ఏన్కూరు మండల పరిధిలో పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా పైనంపల్లి తండాకు చెందిన ధారావత్ రాజి అనారోగ్యంతో మృతి చెందగా, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఏన్కూరు గ్రామానికి చెందిన పూర్ణకంట మోష గుండెపోటుతో మృతి చెందగా, వారి పార్థివ దేహానికి పూలమాల అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తిమ్మారావుపేట గ్రామానికి వెళ్లి, అనారోగ్యంతో మృతి చెందిన సురభి నాగలక్ష్మి దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంజులమ్మ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, మదన్ లాల్ చూపించిన ప్రజాసేవా మార్గంలోనే తాను నడుస్తానని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి ప్రజలతో మమేకం కావాలని, పార్టీ బలోపేతానికి అందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మల్లెంపాటి మాధవరావు, బాదావత్ బాలాజీ, మండల నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, భూక్య బాలాజీ, కూరాకుల వెంకటేశ్వర్లు, కిలారు కిరణ్ మేదరమెట్ల రాము పూర్ణకంటి నాగరాజు, దుగ్గిరాల రమేష్, అజ్మీర రైలు,ముదిగొండ నాగేశ్వరావు,చీటి ముత్తయ్య ,ఎస్కే ఖసిం, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, కొనకంచి కొండలరావు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ' డిగ్రీ కళాశాలలో మానసిక వైద్య శిబిరం'

ఎల్లారెడ్డి, ఆగస్టు11(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో సోమవారం మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మానసిక వైద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడి జయించాలని,ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు గురి కావద్దని అన్నారు.లైఫ్ స్కిల్స్ పై ప్రేరణ పొందాలని,పరీక్షల కాలంలో ప్రణాళిక బద్దంగా ప్రిపేర్ అవ్వాలని అవగాహన కల్పించారు.ఆర్బిఎస్కె మెడికల్ ఆఫీసర్ మారుతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరాజు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన భక్తులు..

-వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త రాజనర్సు
-గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురి ఆకట్టుకున్నాయి
-సెల్ఫీలతో పలువురు భక్తులు పోటీపడ్డారు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 11 తెలంగాణ పత్రిక







కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవస్థానం సెంట్రల్ పార్క్ ఏరియా బంగ్లాదేశ్ ఏరియా లక్ష్మీదేవి పల్లి మండలం లో వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త పల్ల రాజనర్సు ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల జాతర ఊరేగింపు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ముందుగా లేపాక్షి హొటల్ వద్ద నుండి పూజా అనంతరం రథంపై కూర్చున్న అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా రైతు బజార్ రైల్వే స్టేషన్ మీదుగా గణేష్ టెంపుల్ లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వరకు బోనాలు సమర్పించడం కొరకు డీజే లకు నాట్యాలు చేస్తూ బయలుదేరిన భక్తులు. దారి పొడుగుతా వేషధారణలు పోతురాజుల నృత్యాలతో ఊరేగింపుగా శ్రీ పోచమ్మ అమ్మవారికి ఆలయ వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ తదితరులు ఈ ఊరేగింపులో పాల్గొని బోనం ఎత్తుకున్నారు. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు వారు చేసే నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వచ్చి నాట్యం చేసిన విధంగా కన్నులకు కట్టినట్టుగా వేషధారణలు పలువురి భక్తులను ఆకట్టుకున్నాయి. కిరణ్ మెగా ఈవెంట్ వారు ఈ బోనాల ఈవెంట్ ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త రాజనర్సు మాట్లాడుతూ గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వానకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయని అంగరంగ వైభవంగా శ్రావణమాస బోనాల జాతరలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినారని మైసమ్మ పెద్దమ్మ ఎల్లమ్మ వంటి పేర్లతో పిలిచే పోచమ్మ తల్లిని మహంకాళి అవతారంగా భావిస్తారని శ్రావణ మాసంలో పోచమ్మ తల్లికి మహిళా పక్షులు ఒక్కపొద్దు నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో పలువురు భక్తులు బోనాలు సమర్పించారని ఆలయ ధర్మకర్త రాజనర్సు అన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ఎందుకీ గలభా?

-వేముల మహేందర్ గౌడ్
-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్,11 (తెలంగాణ పత్రిక):

ఆగస్టు 7 భారత సమాజంలో తరతరాలుగా విద్యకు, భూమికి దూరంచేసి వెనుక వేయబడ్డ వర్గానికి స్వతంత్ర భారతదేశంలో సుమారు 50 సంవత్సరాల తర్వాత రిజర్వేషన్లు కల్పించబడ్డ రోజు..సామాజిక న్యాయం కోసం 40 సంవత్సరాలు వెనకబడ్డ వర్గాల పోరాటానికి గుర్తింపు లభించిన రోజు..లోక్‌సభలో మాజీ ప్రధాని విపి సింగ్ ఇతర వెనకబడ్డవర్గాల కోసం ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ప్రకటన జారీ చేసిన రోజు..నేడు దేశవ్యాప్త బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి నాంది పలికిన రోజు..బీసీల 42 శాతం రిజర్వేషన్ల అంశం..ప్రస్తుతం హైదరాబాద్ ఇంద్రపార్క్ నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్‌కు చేరింది. తెలంగాణనే కాదు యావత్ భారతదేశం బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయా, కావా? అనే ప్రశ్నతో వెయ్యి కండ్లతో ఎదురు చూస్తుంది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు లేని పరిమితి బీసీ రిజర్వేషన్లకు ఎందుకు? 2019 జనవరి నెలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం, రెండు సభలలో ఆమోదించడం, (%ఝుంయిఖ్స్త్రవ ఎశ్రీష్త్ర ష్ట్రశీబంవం%) రాష్ట్రపతి సంతకం చేయడం, గెజిట్‌లో ప్రచురించడం, అమలు కావడం చకచకా జరిగిపోయాయి. కానీ బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ..తెలంగాణ రాష్ట్రం రెండు బిల్లులు పంపి ఆరు నెలలు గడుస్తున్నా..నిర్ణయం తీసుకోవడంలో జాప్యం ఎందుకు? స్థానిక సంస్థలలో బీసీల 42% రిజర్వేషన్లు అమలు చేయాలని 2018 చట్టంలో సెక్షన్ 285ఎ కి సవరణ చేసి గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపిస్తే..మళ్లీ ఆర్డినెన్స్ ఢిల్లీకి (రాష్ట్రపతి సలహా కోసం) చేరింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు లేని అగ్నిపరీక్ష బీసీల 42 శాతం రిజర్వేషన్లకు ఎందుకు? అసలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు లేని 50 శాతం పరిమితి నిబంధన బీసీ రిజర్వేషన్లకు ఎందుకు? ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సుప్రీం కోర్టు సమర్థించింది, బీసీ 42 శాతం రిజర్వేషన్లను సమర్థించదా? ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు. జనహిత్ అభియాన్ వర్సెస్ ఇండియా కేసులో 2022 నవంబర్ 7న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సుప్రీం కోర్టు 3:2 మెజార్టీ ద్వారా సమర్థించింది. ముఖ్యంగా ఈ కేసులో సుప్రీం కోర్టు స్పష్టపరిచిన అంశాల్లో ఆర్టికల్ 15(4), 16(4) కింద రిజర్వేషన్లు అసాధారణ పరిస్థితులలో తప్ప 50 శాతం మించకూడదు అనే తీర్పు సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడిన తరగతులకు (ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీలు వంటివి) వర్తిస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు కాదు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను విడిగా పరిగణిస్తారు. ఈడబ్ల్యూఎస్ (10 శాతం) ఇప్పటికే ఎస్‌సీ, ఎస్‌టీ లేదా ఓబీసీ రిజర్వేషన్ల పరిధిలోకి రాని వారికి, ఎందుకంటే ఇది అదనంగా కల్పిస్తున్న రిజర్వేషన్లు. 103వ రాజ్యాంగ సవరణ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోసం ఆర్టికల్స్ 15(6), 16(6)లను రాజ్యాంగానికి చేర్చింది. కాబట్టి ఆమోదిస్తున్నాం. ఇది రాజ్యాంగంలో భాగం కాబట్టి, సుప్రీంకోర్టు గతంలో న్యాయపరంగా రూపొందించిన 50 శాతం నియమాన్ని అధిగమిస్తుందని తీర్పు ఇచ్చింది. తమిళనాడు వెనుకబడిన తరగతులు, ఎస్‌సీ, ఎస్‌టీల చట్టం, 1993ను ఆమోదించింది. ఇది 69 శాతం రిజర్వేషన్లను కల్పిస్తుంది. న్యాయ సమీక్ష నుండి రక్షించడానికి రాజ్యాంగంలోని 9షెడ్యూల్‌లో ఈ చట్టం చేర్చబడింది. 2018లో మహారాష్ట్ర ఎస్ఇబీసీ (సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు) వర్గం కింద మరాఠాలకు 16 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక చట్టాన్ని ఆమోదించింది. ఇది మొత్తం రిజర్వేషన్లను 70 శాతంకి పెంచింది. మే 2021లో సుప్రీంకోర్టు 50 శాతం పరిమితిని ఉల్లంఘించడానికి ఎటువంటి అసాధారణ పరిస్థితులు లేవని దానిని కొట్టివేసింది. రాజస్థాన్ గుజ్జర్లకు 5 శాతం రిజర్వేషన్లు, ఇతర ఓబీసీలకు 21 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రయత్నించింది, దీనితో మొత్తం రిజర్వేషన్లు 70 శాతం కంటే ఎక్కువయ్యాయి. రాజస్థాన్ హైకోరు, సుప్రీం కోర్టు 50 శాతం పరిమితిని ఉల్లంఘించాయి. అసాధారణ పరిస్థితులను సమర్థించడానికి తగినంత డేటా లేదని ఈ చట్టాన్ని కొట్టివేసాయి. బీహార్ ప్రభుత్వం నవంబర్ 2023లో బీహార్ కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను 75 శాతంకి పెంచుతూ చట్టాన్ని ఆమోదించింది. పాట్నా హైకోర్టు అసాధారణ పరిస్థితులు ఉంటే తప్ప రిజర్వేషన్ 50 శాతం మించకూడదని, కుల సర్వే డేటాలో అసాధారణ పరిస్థితులు నిరూపించబడలేవని, అదనపు రిజర్వేషన్లను సమర్థించడానికి తగినంత బలమైన సామాజిక, -ఆర్థిక సూచికలు దీనికి లేవని కొట్టివేసింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, కృష్ణమూర్తి కేసులో ఇచ్చిన ట్రిబుల్ టెస్ట్ తీర్పును, వివిధ రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు, సుప్రీం కోర్టు తీర్పులను ఇతర రాష్ట్రాల అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు ( బీసీలు) 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి నవంబర్-, డిసెంబర్ 2024లో తెలంగాణ సామాజిక,- ఆర్థిక, కుల సర్వే (ఎస్ఇఇఇపిసి)ని



నిర్వహించింది, ఇది 96.9% గృహాలను కవర్ చేసింది. జనాభాలో బీసీలు 56.33 శాతం ఉన్నారని తేల్చింది. సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా డేటాను విశ్లేషించడానికి, రిజర్వేషన్ సంస్కరణలను సిఫార్సు చేయడానికి బీసీ కమిషన్ ను ఏర్పరచింది. మార్చి 2025లో, తెలంగాణ శాసనసభ విద్యా, ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతంకి పెంచడం (29 శాతం నుండి), పంచాయతీలు, మున్సిపాలిటీల వంటి స్థానిక సంస్థలకు 42 శాతం కోటాను పెంచడం కోసం (18 శాతం ఎస్‌సీ, 10 శాతం ఎస్‌టీ కోటాలతో పాటు మొత్తం 70 శాతంకి తీసుకురావడం) రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. పార్లమెంట్ అనుమతి కోసం ఢిల్లీకి పంపింది. జూలై 2025లో తెలంగాణ మంత్రివర్గం తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285ఎని సవరించడానికి ఆర్డినెన్స్ జారీ చేయడానికి ఆమోదం తెలిపింది. గవర్నర్ ఈ ఆర్డినెన్స్‌ను 1 ఆగస్టు 2025న రాష్ట్రపతికి పంపారు. ప్రస్తుతం ఏం చేయాలి. బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే తప్పనిసరిగా రాజ్యాంగా సవరణ అవసరం. 50 శాతం పరిమితిని అధిగమించాలంటే అసాధారణ పరిస్థితుల్లో అధిగమించవచ్చు. 50 శాతం పరిమితి అనేది న్యాయపరమైన మినహాయింపే కానీ రాజ్యాంగపరమైన మినహాయింపు కాదు. కాబట్టి 56.36 శాతం ఉన్న బీసీలకు తగినంత ప్రాతినిధ్యం లేదని డెడికేట్ కమిషన్ ద్వారా రిపోర్టును సమర్పిస్తూ సమగ్ర సర్వే, శాస్త్రీయ డేటాను ముందు ఉంచే ప్రయత్నం చేయాలి. తమిళనాడు మాదిరిగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి కోర్టుల నుంచి మినహాయింపు పొందవచ్చు. (తొమ్మిదవ షెడ్యూల్లోని చట్టాలను న్యాయ సమీక్ష చేయవచ్చు). రాజ్యాంగ సవరణ కోసమే తెలంగాణ సమాజం ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేస్తుంది. ఇంత జరుగుతున్నా బీసీ రిజర్వేషన్లకు మోక్షం లభించడం లేదంటే యావత్ భారతదేశం, తెలంగాణ సమాజం దానికి కారకులు ఎవరో నిర్ణయించుకోవాలి.

## ప్రజా సమస్యలను గుర్తించి అధికారులు దృష్టికి తీసుకెళ్లండి

-ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్సిపి ఎన్డీఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మద్దిశెట్టి సామేలు

సత్తుపల్లి ఆగష్టు11(తెలంగాణ పత్రిక):



రానున్న ఎన్నికల దృష్ట్యా తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశంలో ఎన్ సి పి ఎన్ డి ఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మద్దిశెట్టి సామేలు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని కార్యకర్తలకి పిలుపునిచ్చారు.ఎన్సీపీ పార్టీలో కీలక భాద్యతలకు 32 మంది అధిష్టానం సూచన మేరకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు మద్దిశెట్టి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు మద్దిశెట్టితో పనిచేస్తున్న కార్యకర్తలకి ఇవ్వడం లేదని కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. చంద్రుగొండ, ములకలపల్లి, ఇల్లెందు, టేకులపల్లి, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి, పినపాక మండలాల్లో ఈ పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ విషయం పై సీఎం రేవంత్ రెడ్డి కి, చీఫ్ సెక్రటరీకి, జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందిస్తామని కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పొనక రాందాస్, పుట్టబంతి హరిబాబు, ఊకే వెంకన్న, పలగాని శ్రీనివాసరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.